నవశక్తి

Vol. 2, no. 29

(Jul. 5, 1939)

బెజవాడ, 1939

Navaśakti

Vol. 2, no. 29

(Jul. 5, 1939)

Bejavāḍa, 1939

Record no. 682

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 | బుధవారం 5–7–39 బెజవాడ | సంచిక 29

అతివాదులు - అ. భా. కాం. కమిటీ తీర్మానాలు

9 వ తేదీని దేశమంతటా అసమ్మతి సభలు, ఊరేగింపులు జరపాలి.

కాంగ్రెస్ సోషలిష్టుపార్టీ యొక్క, ఫార్వర్డు బ్లాక్ యొక్క, రాడికల్ కాంగ్రెస్ వాదులసమితి యొక్క, కమ్యూనిష్టులయొక్క, రైతుసంఘం యొక్క, ప్రతినిధులతో కూడిన "లెఫ్టు కన్సాలిడేషన్ కమిటీ" తరఫున యీదిగువ ప్రకటన గావించబడింది:

"....రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అనుమతిలేనిదే వ్యక్తిగత కాంగ్రెసు వాదులెవరూ ఎట్టి సత్యాగ్రహము చేయడంగాని, నడిపించడంగాని, జరుగరాదని నిషేధిస్తూ తీర్మానం చేయబడినందువల్ల కాంగ్రెసు సంస్థలో నేడు అతిప్రమాదకరమైన పరిస్థితి ఒకటి యేర్పడింది. అతివాదులందరూ యీ తీర్మానాన్ని ఎంత వ్యతిరేకించినప్పటికీ, అ. భా. కాం. కమిటీ ఆమోదించింది. ఈతీర్మానం కాంగ్రెసుయొక్క సిద్ధాంతాలకు, సాంప్రదాయాలకు పూర్తిగా వ్యతిరేకం అని మేము భావించుతున్నాము. కాంగ్రెసు ధైర్యంగా పేదప్రజల తరఫున నిలబడి తిండి కోసం, స్వేచ్ఛకోసం, వారు జరిపే పోరాటాలకి నాయకత్వం వహించడంవల్లనే, కొద్దిమంది భాగ్యవంతుల ముఠాగా పనిచేసే ఆసంస్థ నేడు బ్రహ్మాండమైన ఒక ప్రజాసంస్థగా వృద్ధిపొందింది. నేడు అ. భా. కాం. కమిటీలో ప్యాసైన తీర్మానం ప్రజాపోరాటాలలో కాంగ్రెసువాదులు పాల్గొనే ప్రధానహక్కును ఒకవైపు లాగివేస్తోంది. మరొకవైపు, అట్టిపోరాటాలను వృద్ధిచేస్తూ వాటికి నాయకత్వం వహించడం విషయములో రాష్ట్రకాంగ్రెసు కమిటీలు తమ బాధ్యతను నిర్లక్ష్యం చేయడానికి అవకాశం ఏర్పడుతోంది.

కాంగ్రెస్, డిసిప్లిన్ గల ఒక చక్కని సంస్థగా పనిచేయాలంటే ఆ సంస్థలో ఉన్న సభ్యులందరూ దాని పెత్తనం క్రింద ఉండి పనిచేయాలనీ; యీమాత్రంలో ఆక్షేపించవలసిన విషయం ఏమీ లేదనీ; పై తీర్మానంలో యీ మాత్రమే చెప్పబడినదనీ-కొందరు వాదిస్తున్నారు. ఈ సూత్రాన్ని వ్యతిరేకించే ఉద్దేశం మాకు లేదు.

మన ఒక్కొక్క రాజకీయ సమస్యకు ఈ సూత్రాన్ని వర్తింపజేయడంలో నేటి నాయకులు చూపుతూన్న వైఖరి ఎక్కువ ఆందోళనకు కారణమవుతోంది. ఈ వైఖరి వెంటనే మారకపోతే, వినాశకరమైన పరిస్థితులేర్పడతాయి.

"కాంగ్రెసువారు మంత్రిపదవులు స్వీకరించినప్పటినుంచీ ముఖ్యంగా గత సంవత్సరం నుంచీ మన మంత్రులూ—వర్కింగ్ కమిటీలో కొందరు సభ్యులు, దేశం అంతటా వ్యాపిస్తూన్న ప్రజల అసంతృప్తిని అణచే మార్గంలో ప్రయాణంచేస్తున్నారు. ఇదే సమయంలో మరొకవైపున, వారు సంఘంలో ఉన్న అభివృద్ధి నిరోధక శక్తులతో రాజీపడుటకు అనేక ఉదాహరణ లెన్నో ఉన్నాయి. ప్రత్యేకించి వాటిని పేర్కొనడం అనవసరం. శాసన సభా కార్యక్రమం జయమొందాలంటే ప్రజా చైతన్యాన్ని అణచాలి. ఇది నెరవేరడానికి వర్కింగ్ కమిటీవారు తీర్మానం యెడల అ॥ భా॥ కాం॥ కమిటీయొక్క అంగీకారాన్ని కూడా పొందారు. కాని, కాంగ్రెసు తీర్మానాల ప్రకారం ప్రజాపోరాటాలను వృద్ధిచేయడానికి శాసనసభా కార్యక్రమం ఉపయోగపడాలి. అప్పుడే శాసనసభా కార్యక్రమం నెరవేరుతుంది.

ఈ తీర్మానాన్ని ఆచరణలో పెడితే, కాంగ్రెసువాదులలో శక్తిసామర్థ్యాలు నశించి, కాంగ్రెసు నిర్వీర్యమైన సంస్థగా తయారవుతుందని వర్కింగ్ కమిటీకి మేము సవినయంగాను, ఆలోచనా పూర్వకంగాను హెచ్చరించవలసియుంది. త్వరలో రాబోయే పోరాటానికి ప్రజలు తయారుకావాలని త్రిపురీ కాంగ్రెసు తీర్మానించింది. త్వరితగతిని మనం ముందుకు పోజాలక పోతే, విషమావస్థ తప్పదని అ. భా. కాం. కమిటీ సమావేశానికి ముందు చదువబడిన వర్కింగ్ కమిటీవారి స్టేటుమెంటులోనే స్పష్టంగా ఉంది.

ఈ ఆశయాన్ని వర్కింగ్ కమిటీ సర్వత్రా వ్యాపిస్తూన్న ప్రజాపోరాటాలను నిషేధించడం వల్ల సాధించగలం అని నమ్ముతున్నారా? ఈ తీర్మానాన్ని ఒక మూలకు తోసి, రాబోయే జాతీయపోరాటానికి సన్నాహాలు గావించవలసిందని మేము వర్కింగ్ కమిటీని కోరుతున్నాం. కాంగ్రెస్ మంత్రులకు యిబ్బందులు కలిగించే అభిప్రాయం మా కెన్నడూ లేదని స్పష్టం చేస్తున్నాము. కాని దేశం అంతటా వ్యాపించియున్న ప్రజాపోరాటాలను, క్రొత్తగా రాబోయేవాటిని విడిచిపెట్టడం మాకు సాధ్యంకాదు.

"ఈ సందర్భంలోనే మరొక విషయం కూడా చెప్పవలసియుంది. కాంగ్రెసువాదులు ప్రజాపోరాటాలలో పాల్గొనకూడదని వర్కింగ్ కమిటీ నిషేధించడంవల్ల కాంగ్రెసేతరుల చేతుల్లో వాటిని పెట్టిన వారవుతున్నారు. ఇంతవరకూ కాంగ్రెసువాదులు రైతు సంఘాలలోను కార్మిక సంఘాలలోను ప్రధానపాత్ర వహించి ఆ ఉద్యమాలను నడిపినందుకు వారిని ప్రశంసించవలసి యుంది. ఈ ప్రజాపోరాటాలు ఎక్కువగా అభివృద్ధి చెందడంవల్లనే మన జాతీయోద్యమానికి, కాంగ్రెసు సంస్థకు, నేటి బలం చేకూరినదని ప్రతి కాంగ్రెసువాదికీ తెలియునని మా దృఢనమ్మకం. ఇప్పుడు యీ తీర్మానాన్ని ఆచరణలో పెడితే, ప్రజాఉద్యమాలకు అవసరమైన నాయకత్వాన్ని కాంగ్రెసు వాదులు యివ్వకుండా అరికట్టబడతారు, కాబట్టి యీ తీర్మానాన్ని అమలు పరచడానికి ప్రయత్నిస్తే, ప్రజలు మనకు తెలియకుండా జాతీయ ప్రతికూలుర చేతుల్లో పడిపోతారు.

మంత్రులు, కాంగ్రెసు కమిటీలు

"ఇక రెండవ తీర్మానం విషయము. కాంగ్రెసు మంత్రుల పనిని అజమాయిషీ చేసే సర్వహక్కు యీ తీర్మానం ప్రకారం రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలనుండి తొలగించింది. మంత్రులపై రాష్ట్రకాంగ్రెసు కమిటీల పెత్తనం ఉండనేకూడదు. పార్లమెంటరీ సబ్‌కమిటీయొక్క పెత్తనంలో (వర్కింగ్ కమిటీ జోక్యంకూడా లేదు.) ఉండాలి.

"తీర్మానంలో అన్నింటికంటె ఆక్షేపణీయమైన భాగం ఏమంటే కాంగ్రెస్ మంత్రుల పనిని గురించి బహిరంగంగా యెవరూ చర్చించకూడదు. మంత్రులను కాంగ్రెసు వాదులు విమర్శించేహక్కు, ఆ విమర్శనల ఉపయోగం ఏమీ యింతవరకు కాదనలేదు. కాంగ్రెసు సంస్థ శ్రేయస్సుకొరకు ఇకపైని కూడా ఆహక్కు ఉండితీరాలి. బహిరంగ విమర్శనలన్నీ మిత్రభావంతోను, ఆధారసహితంగాను, ఉంటూఉండాలి. అట్టి విమర్శనలవల్ల ప్రభుత్వానికీ, ప్రజలకూ మధ్య అన్యోన్యత వృద్ధి చెందుతుంది. ఏ ప్రజాప్రభుత్వానికైనా యిట్టి విమర్శనలు బలాన్ని చేకూర్చుతాయి. ఇప్పుడు ప్యాసైన తీర్మానంవల్ల మంత్రులు కాంగ్రెసు నుండీ, ప్రజలలో పనిచేసే అగ్రగాములనుండీ దూరమవుతారు. దీనిఫలితం: శాసనబద్ధ కార్యక్రమంవైపు ఇప్పుడు మనం చూచే దిగజారుడు విధానం ఇంకా తీవ్రమగుట.

"ఈ తీర్మానాల యెడ అసమ్మతిని ప్రకటించడానికి దేశంలోని ప్రజలందరూ జూలై 9 వ తేదీని సభలు, ఊరేగింపులు జరపాలని "లెఫ్టు కన్సాలిడేషన్ కమిటీ హెచ్చరించుతూంది. వీటిద్వారా ప్రజాభిప్రాయాన్ని మన కనుకూలముగా తిప్పుకొనగలిగితే, పై నిర్ణయాలవల్ల జరుగబోయే హానిని అరికట్టగలుగుతాం."

కాంగ్రెసు వార్తలు

మందస, జలంత్రా, చీకటి ఎస్టేటు రైతులకు రెమిషన్ యివ్వాలి

19-6-39 వ తేదీని తెప్పల అప్పలస్వామి గారి అధ్యక్షతను బారువలో సమావేశమైన సోంపేట తాలూకా కాంగ్రెసు సంఘం యీ క్రింది తీర్మానములు చేసెను:

నూతన సంవత్సరమునకు బెందాళం గవరయ్యగారు అధ్యక్షులుగాను, ఉదిమూడి శ్రీరామచంద్రరాజుగారు కార్యదర్శిగాను, మారుపు పద్మనాభంగారు సహాయ కార్యదర్శిగాను, ఎన్నుకోబడిరి.

1. జలంత్రా ఎస్టేటువారిచ్చిన సగం రెమిషను ఆచరణయందు పెట్టుటలో గ్రామాధికారుల తప్పుడు రిపోర్టుల నాధారం చేసుకొని 17 గ్రామాలకు మాత్రమే రెమిషన్ యిచ్చి, బురగాంవంటి మిగతా గ్రామాలకు రెమిషన్ యివ్వకపోవుట అన్యాయం అనీ; రెమిషన్ యివ్వబడిన రైతులు తాము చెల్లించిన డబ్బుకు యిచ్చే రసీదులలో యీఫసలీ శిస్తు పూర్తిగా చెల్లుబడి అయినట్లు స్పష్టపరచబడుట లేదనీ: కాబట్టి ఎస్టేటులోని అన్ని గ్రామాలకు రెమిషన్ యిస్తూ, కర్రెంట్ ఫసలీ శిస్తు పూర్తిగా చెల్లించినట్లు రసీదు లివ్వవలసిందని ఎస్టేటు వారిని కోరుతూ తీర్మానించబడెను.

2. 1318 వ ఫసలీకి రు. 12,000 డిమేండు గల చీకటి ఎస్టేటు తలతంపర ముఠాకో 1327 వ ఫసలీకి మరి రు. 12,900 లకు పెంచుటవల్ల రైతులు బకాయిపడి యున్నారని 1341 వ ఫసలీ మొదలు నేటివరకు వేయబడిన వందల కొలది రెంటు దావాలు అటు ఒరిస్సా రాష్ట్రి మందలి బరంపురం సబ్-కలెక్టరు కోర్టులోను, యిటు శ్రీకాకుళం కోర్టులోను, విచారణలు సాగుచున్నందున, ప్రస్తుతం ఈ యెస్టేటు ఒరిస్సా ప్రభుత్వ పరిశీలనలో ఉండుటచే ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని, కోర్టుల వల్ల రైతులు పడే వ్యయప్రయాసల నరికట్టి, అనావృష్టి వల్ల సంభవించిన పంటల నష్టానికి గురియైన రైతులకు రక్షణ కలిగించవలసినదిగా కోరుచూ తీర్మానించబడెను.

3. మందసా ఎస్టేటు జలాధారములు కోర్టు అఫ్ వార్డ్సు పరిపాలనలో ఉన్నప్పుడే మరమ్మతులు జరుగకపోవడం శోచనీయం అనీ, ఈ యేడాదిలో అయినా ప్రస్తుతపు జమీందారుగారు మరమ్మతులు చేయించేటట్లు చూడవలసిందనీ; కోర్టు అఫ్ వార్డ్సువారు ప్రతియేటా 0-5-4 చొప్పున రెమిషన్ యిస్తూ ఉండగా ఈ యేడాది జమీందారుగారు 0-3-0 మాత్రమే యిస్తామనుట న్యాయం కాదనీ; యీ ఫసలీలో పూర్తి పంట నష్టం కలిగిన భూములకు పూర్తి రెమిషన్, మిగతావాటికి కనీసము 0-8-0 చొప్పున రెమిషన్ యిప్పించవలసినదిగా ప్రభుత్వమును, జమీందారుగారినీ కోరుచూ తీర్మానించబడెను.

4 మెట్టూరు, సరియాపల్లి, బేతలూరు, బొడ్డపాడు మొదలైన మందసా ఎస్టేటు గ్రామాలలో ప్రజలు ఘోరమైన నీటి కరువుచే బాధపడుతూన్నందున వెంటనేవారికి నీటిసౌకర్యం కలిగించవలసినదిగా జిల్లాబోర్డువారిని, ప్రభుత్వమును, కోరుచు తీర్మానించబడెను.

5. మునగాల ఎస్టేటు రైతులు తమ కష్టాలను తొలగించుకొనుటకై గావిస్తూన్న సత్యాగ్రహ పోరాటానికి వారిని అభినందిస్తూ: పోలీసు-జమీందారీ జులుములను ఖండిస్తూ: కాంగ్రెస్ మంత్రివర్గం దీనిని గూర్చి విచారించి యదార్థ ప్రకటన నేటివరకు చేయకపోవడం విచారకరమని అభిప్రాయపడుచు: వెంటనే ప్రభుత్వం జోక్యం కలిగించుకొని రైతుల కోర్కెలను మన్నించవలసినదిగాను, బ్రహ్మయ్యగారి రాజీనమలు జరిపించుటకు రాష్ట్రి కాంగ్రెసు కమిటీ తక్షణమే పూనుకొనవలసినదిగాను, కోరుచూ తీర్మానించబడెను.

మునగాల సత్యాగ్రహమునకు ఆమోదం

20-6-39 వ తేదీని దూసిగ్రామంలో సమావేశమైన శ్రీకాకుళం తాలూకా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గం మునగాల రైతుల సత్యాగ్రహమును ఆమోదిస్తూ; పోలీసుల అత్యాచారాలను ఖండిస్తూ; ఆం. రా. కాం. కమిటీ కార్యదర్శిగారి తీర్పు నమలుపెట్టని జమీందారు చర్యను నిరసిస్తూ; ప్రభుత్వం వెంటనే జోక్యం కలిగించుకొని రైతుల హక్కులను కాపాడవలసినదిగా కోరుచూ తీర్మానించిరి.

త్రిపురీ కాంగ్రెసు జాతీయవాంఛా తీర్మానం, యుద్ధప్రతికూల తీర్మానం, ప్రజలలో విరివిగా ప్రచారంచేసి, స్వాతంత్ర్య పోరాటమునకు ప్రజలను సంసిద్ధులుగాచేయుటకు తీర్మానించబడెను.

ప్రభుత్వం తాలూకా ఎష్యుకేషన్ కమిటీని తాలూకా కాంగ్రెసు సంఘముతో సంప్రదించకుండా నియమించుటను ఖండించుచు; కమిటీలో గ్రామ ప్రాంతములకు సగం ప్రాతినిధ్యం అయినా ఉండేలాగు నియమించవలసినదిగా కోరుచు తీర్మానించబడెను.

పశ్చిమ గోదావరి కాంగ్రెసు ప్రచారకులపై డిసిప్లినరీ చర్య.

25-6-39 వ తేదీని సమావేశమైన బారువ కాంగ్రెస్ కమిటీ యీ క్రింది తీర్మానమును ఆమోదించెను.

"పశ్చిమ గోదావరిజిల్లా సుప్రసిద్ధ కాంగ్రెసు ప్రచారకులైన 15 మంది కాశీపట్టణ రైతు సత్యాగ్రహ పోరాటంలో పాల్గొన్నారంనీ, ప్రోత్సహించారని, నేరారోపణపెట్టి క్రమచర్య ఏల తీసుకొనకూడదో సంజాయిషీకోరుచు, రాష్ట్రి కాంగ్రెసు సంఘంవారు తాఖీదులు జారీచేయుట భావ్యముకాదనియు, యిట్టి చర్యవల్ల రైతాంగములో కాంగ్రెసుపట్ల అపోహలుకలిగి, కాంగ్రెసు మహాసంస్థ యొక్క బలమును క్షీణింపజేయుననియు, యీ సంఘమువా రభిప్రాయపడుచు, జారీ చేయబడిన తాఖీదులను ఉపసంహరించుకో వలసినదిగా ఆంధ్రరాష్ట్రి కాంగ్రెసు సంఘమువారిని యీకమిటీవారుకోరుచున్నారు."

నూతన సంవత్సరమునకు బెంవాళం లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగాను, పుక్కెళ్ళ పార్వతీశంగారు కార్యదర్శిగాను, ఎన్నుకొనబడిరి.

వెంకటగిరి ఎస్టేటువారి రెమిషన్ ప్రకటనను పూర్తిగా త్రోసివేయాలి

25-6-39 వ తేదీని చీళ్ళ గురునాధంగారి అధ్యక్షతను వెంకటగిరిలో సమావేశమైన పట్టణ కాంగ్రెసు కమిటీవారు రెమిషన్‌ను గురించి యిటీవల వెంకటగిరి ఎస్టేటువారు చేసిన ప్రకటన రైతులకు యీ క్రింది కారణాల వల్ల హానికరం కాబట్టి దానిని త్రోసివేయవలసినదిగా తీర్మానించారు.

1. సుక్తిపోయిన పొలముల తనిఖీల్లు సంస్థానం వారి అఫీసర్లు మాగాణి పొలములుగల ప్రతిగ్రామమునకు తయారుచేసి యున్నారని ప్రకటనలో గలదు. కాని ప్రతి గ్రామములోను తహసీల్దార్లు లెండేనిపార్టీలు పెట్టియుండడంవల్లను, గ్రామాధికార్లు స్వలాభమునకై జమీందారుకే మద్దత్తుగా ఉండడంవల్లను, యిట్టివారి రిపోర్టుల ప్రకారం రెమిషన్ యిస్తే రైతులకు అన్యాయం జరుగక మానదు. పైగా, రైతులే ప్రతిగ్రామంనుండీ సుక్తి రిపోర్టులు ఆయా తాలూకా అధికారులకు, జమీందారుగారికి, పంపుకొన్నప్పటికీ అవి చేరలేదని రెమిషన్ నిరాకరింపబడుచున్నది. కాబట్టి ప్రభుత్వం వారొక అనధికార కమిటీని నియమించి సుక్తిబంజరు భూముల రికార్డు తయారు చేయించనిదే లాభం లేదు.

2. రెమిషన్ యిచ్చుబాధ్యత సంస్థానము వారికి లాప్రకారం లేనప్పటికీ రైతులమీద కరుణకు యిచ్చుచుంటిమని ప్రకటనలో గలదు, కాని, ఎస్టేటు ల్యాండ్ అక్టులో ఆయా ఎస్టేటు అచారమునుబట్టి ప్రవర్తించ వలసినదని యున్నది ఇంతకు పూర్వం చాలా సంవత్సరములుగా మాగాణి పైరులు ఎండిపోయినప్పుడు పూర్తి రెమిషన్లు యిచ్చే అచారం కలదని దాఖలాలు ఉన్నవి. నేటి ఘోరక్షామ కాలంలో రైతులు తినుటకు ఒక్కపూటయైనా గంజిలేక, పశువులకు గ్రాసంలేక, అన్నమో రామచంద్రా అని విలపిస్తూంటే, నిర్దాక్షిణ్యంగా మెట్టభూములకు పూర్తిశిస్తులు వసూలు చేసియు, వర్షలేమిచే ఎండిపోయిన మాగాణి భూములకు పూర్తి రెమిషన్ నిలాకరించుటయు, అన్యాయముగాక మరేమిః పండిన మెట్టభూములకు శిస్తులు చెల్లిస్తే ఎండిన మాగాణికి రెమిషన్ యిచ్చెదమని నమ్మించి, తీరా చెల్లించిన తరువాత నిరంకుశంగా, పోలీసుల సహాయంతో, డిమాండ్ నోటీసులు యివ్వకనే, రైతుల ఆస్తులకు జప్తుచేయుట ఘోరం. రెమిషన్ విషయములో చట్టమును ఆధారము చేసుకొన్నప్పుడు జలాశయముల రిపేర్ల విషయంలో చట్టమునతిక్రమించుట కేవలం అక్రమం

3. 3 రూపాయల రేటుకన్న జాస్తిరేటు గల మాగాణి పొలములకే రెమిషన్ యివ్వబడునట్లు ప్రకటించ బడింది. వర్షం బొత్తుగా లేనందున మాగాణి పొలములన్నియు ఎండిపోయి ఉండగా, కొంత మాగాణికే రెమిషన్ యివ్వడం హాస్యాస్పదం.

4. రూపాయ 1 కి 0-8-0 రెమిషన్ యిచ్చునట్లు ప్రకటనలో ఉంది. పూర్తిగా పంటలు నష్టమయినపుడు మాగాణి పొలాలకు పూర్తి రెమిషన్ యిచ్చే అచారం ఈఎస్టేటులో అనాదిగా కలదు. పండిన మెట్టభూములకు పూర్తిశిస్తులే కాకుండా, 1348 వ ఫసలీకి పూర్తిగా సెన్నులు, కంచ పుల్లరి వగైరాలు వసూలుచేసి యున్నారు. రైతులవద్ద చిరకాలం నుండి అదనముగా వసూలుచేసిన పైకము న్యాయముగా రైతులకే తిరిగి రావలసియున్నది గాన 1348 వ ఫసలీలో ఎండిపోయిన మాగాణి బంజరు భూముల శిస్తులను ఆ మొత్తములో మినహాయించి తతిమ మొత్తమును రైతులకు సక్రమంగా పంచి యివ్వవలసియున్నది ఈ ఘోరక్షామములో రూపాయ 1 కి 0-15-11 రెమిషన్ యిచ్చినప్పటికీ మిగతా దమ్మిడీ కట్టుటకు కూడ రైతులు ఆశక్తులుగా ఉన్నారు.

5 రెమిషన్ వెంకటగిరి, నాయుడుపేట, పోలూరు, మల్లాం, మనుబోలు తాలూకాలకు మాత్రమే యిచ్చి, పైర్లు ఎండిపోయిన మిగతా తాలూకాలకు యివ్వకుండుట అన్యాయం.

6. రెమిషన్ పొందదలచినవారు 31-7-39 తేదీలోగా కన్సెషన్‌పోను మిగతా మాగాణి-మెట్ట-ములుం శిస్తులు పూర్తిగా చెల్లించాలని ప్రకటనలో ఉన్నది. రైతు ఋణపరిష్కార చట్టము ప్రకారం 1346, 47 ఫసలీల బాపతు శిస్తు నిర్ణీతకాలంలో చెల్లించనియెడల బకాయీలు రద్దుకావని అందరికీ తెలిసిన విషయమే. రైతులు 1347 వ ఫసలీ శిస్తులు నిర్ణీతకాలంలో యిదివరకే చెల్లించియున్నారు. 1346 వ ఫసలీ శిస్తులుకూడా 30-9-39 లోగా చెల్లించనియెడల ప్రయోజనంలేదు. కాని ఈ యేడు పూర్తిగా క్షామం సంభవించినందున 1346 ఫసలీ శిస్తులను సకాలంలో చెల్లించుటకు అశక్తులుగా ఉన్నారు. ఇట్లుండగా 1348 ఫసలీ శిస్తులుకూడా 31-7-39 లోగా చెల్లించివేయాలనడం ఎంత దారుణం!

మొత్తంమీద యీ ప్రకటనవల్ల రైతులకెంతమాత్రము లాభములేదు. వెంటనే మద్రాసు ప్రభుత్వం జోక్యం కలిగించుకొని, రైతులను రక్షించవలసినదిగా కోరుచున్నాము.

నరసరావుపేట తాలూకా కాంగ్రెసు సంఘ సాధారణ సమావేశము.

చిలకలూరిపేటలో శ్రీ గొందయ్యగారి సత్రములో జూన్ 26 వ తేదీన నరసరావుపేట తాలూకా కాంగ్రెసు సభ్యుల సాధారణ సమావేశము మధ్యాహ్నము 3 గంటలకు జరిగెను.

కొత్త సంవత్సరమునకు శ్రీ అల్లా నార్వ రెడ్డిగారు అధ్యక్షులుగాను, బత్తినేని కోటి శంకరనారాయణగారు కార్యదర్శిగాను, యింకా కొంతమంది కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకొనబడిరి. వెంటనే కార్యనిర్వాహకవర్గము సమావేశమై యీక్రింది తీర్మానములు చేసెను.

1. నరసరావుపేట రివిన్యూ డివిజను మద్రాసు ఎసెంబ్లీ అభ్యర్థి శ్రీ కాసు వెంకటరెడ్డిగారి మరణమునకు యీసభవారు హృదయపూర్వకమైన సానుభూతిని తెలుపుచున్నారు.

2. శ్రీ కాసు వెంకటరెడ్డిగారిస్థానే శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారిని అభ్యర్థిగా పెట్టమని ఆంధ్రరాష్ట్రి కాంగ్రెసు సంఘంవారిని కోరుచూ తీర్మానించుచున్నారు.

3. శ్రీ శ్రీ గిరిరాజు సత్యనారాయణగారిని తాలూకా కాంగ్రెసు ఆర్గనైజరుగా నియమించుచూ తీర్మానము చేసినారు.

4. నరసరావుపేట తాలూకా కాంగ్రెసు సంఘ కార్యాలయమును చిలకలూరిపేటకు మార్చుటకు తీర్మానింపబడమైనది.

సంపుటం 2 సంచిక 29

నవశక్తి

బుధవారం 5—7—39

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు), కంభంపాటి సత్యనారాయణ, పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మల వెంకట రామయ్య.

ఆంధ్రప్రభ కార్యాలయములో సమ్మె

అతివాదులకు అన్ని పరిస్థితులలో గాకపోయినా, ఎక్కువపర్యాయాలు బలపరుస్తూ వచ్చిన ఆంధ్రప్రభ మూడు రోజులు ఆగిపోవడము, అపిమ్మట నాలుగు పుటలతోనే ప్రకటించబడడము అందరికీ విషాదము కలిగించకమానదు. కాని యీ విషాదము నిజాన్ని మరచిపోవునట్లు చేయజాలదు. కార్మికులపైన, కార్మికనాయకులపైన అసత్య ప్రచారం ఆరంభించడాన్ని సమర్థింపజాలదు. సమకాలిక పత్రిక చిక్కు పరిస్థితులలో ఉన్నప్పటికి, ఆంధ్రమహాజనులకు నిజాన్ని వెల్లడించడానికి మేము ముందుకు రావలసి వచ్చింది.

ఆంధ్రప్రభ పనివారు, "వారి ఆఫీసుతో ఎట్టి సంబంధం లేని విషయాలకోసం సమ్మె చేస్తున్నా"రని వ్రాయుచున్నారు. వేరొకచో ముద్రించబడిన మద్రాసు అచ్చు పనివారల సంఘ కార్యదర్శి ప్రకటనలో సమ్మె రావడానికి ముఖ్య కారణం; దినమణి కార్యాలయములోని పనివారలను 6 గురిని సస్పెండు చేయడమేగాక, మద్రాసు ప్రెస్ లేబరు యూనియన్‌లో తమ ఆఫీసులోని వారెవరూ చేరకూడదని, ప్రత్యేకముగా వేరొక యూనియను ఏర్పాటు చేయడానికి శ్రీరామనాధగోయింకా ప్రయత్నించడం. శ్రీరామనాధగోయింకా, ఆంధ్రప్రభ,దినమణి,ఇండియన్ ఎక్స్‌ప్రెస్సులకు యజమాని.

ఈ మూడు పత్రికలలో పనిచేసేవారు మద్రాసు ప్రెస్ లేబరు యూనియనులో చేరగూడదని వారు ప్రకటించినపుడు యూనియనులో చేరడానికి తమకున్న హక్కును కాపాడడానికి మూడుపత్రికలలోనివారు సమ్మెకు పూనుకోవడము ఏరకముగాను తప్పుకాదని పాఠకులే ఊహించుకోగలరు. ఒకపెట్టుబడిదారుని అక్రమచర్యను ఎదుర్కోడానికి అతని ఆఫీసులో పనిచేస్తూ ఉన్న పనివారంతా సమ్మెకట్టడము సర్వత్ర జరిగేది. అంతేకాదు, అవసరమయితే శ్రీ రామనాధగోయింకాకు సంబంధమున్నా లేకపోయినా,మద్రాసులోని మిగిలిన ప్రెస్సులన్నింటిలోను, కార్మికులు తమ ఐకమత్యమును చాటడానికి, తాము యూనియనును గుర్తించునట్లు ప్రజలు,ప్రభుత్వం జోక్యం కలిగించుకొనేటట్లు చేయడానికి, సమ్మెచేసినా ఆశ్చర్యముండదు. అలా చేయవలసి వచ్చినపుడు ప్రెస్సు యజమానులు ఆచర్యను ఖండింప జూచుట హాస్యాస్పదము. ఆపరిస్థితులలో శ్రీరామనాధగోయింకా, వారి ఆంధ్రప్రభ తన పనివారు సమ్మె చేయుటను ఖండించడము హాస్యాస్పదమని వేరే వ్రాయనవసరము లేదు.

ఆంధ్రప్రభ ఆగిపోయింది. కాని దినమణి ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లు మామూలుగానే వస్తున్నాయి. దినమణిలో ఆరంభమయిన గొడవ దినమణి కుత్తుకమీదికి గాక, ఆంధ్రప్రభ మీదికి రావడము ఏమిటి? అరవపత్రిక వస్తూనే ఉంది. అరవపనివారు వెళ్ళి పని చేస్తూనే ఉన్నారు. తెలుగుపనివారు మాత్రం పనికి పోకుండ ఆంధ్రప్రభను ఆపుచేయించారు: అని ఆంధ్ర అరవ భేదాలు కార్మికులలో కలిగించడము, ఆంధ్రులను త్తేజింపచేయడము కూడ శోచనీయము.

మద్రాసులో 7000 మంది అచ్చుపనివారలున్నారు. వీరిలో దాదాపు అందరు అరవ భాష తెలిసినవారు. మద్రాసులోని అచ్చు పనివారలలో నిరుద్యోగులు (ఎక్కువమంది) దాదాపు వేయిమంది తమిళులు అన్న సంగతి పాఠకులు జ్ఞప్తియుంచుకుంటే దినమణి నడువడానికి కారణము అర్థమవుతుంది. కడుపుకు కక్కుర్తిపడిన ఏ కొలది మంది నిరుద్యోగులనో శ్రీ రామనాధ గోయింకా ఏజంట్లు సంపాదించ గలిగారు. అలా పని సాగినంత మాత్రాన ఆ పత్రికా కార్యాలయాలలో సమ్మె జరగడము లేదనుకోకూడదు.

ఆ రకంగా ఆంధ్రప్రభకు కూడ కొంతమంది తెలుగు కంపోజిటరులు దొరికారు. వీరిని నెల్లూరు "జమీనురైతు" పత్రికా కార్యాలయమునుండి, మద్రాసుకు వెళ్ళి పనిచేయకుంటే పనిలోనుండి తీసివేస్తామని బెదరించి జమీను రైతు పత్రికా సంపాదకులు శ్రీ నెల్లూరి వెంకట్రామనాయుడుగారు పంపారు. వారు 3 గురు. కార్మిక కర్షకుల రాజ్యం కావాలని నిరంతరము ఒకవైపు ఘోషిస్తూ మరియొకవైపు కార్మికుల పోరాటాన్ని భగ్నము చేయడానికి ఈ రకంగా పనిచేసిన శ్రీ రామానాయుడుగారి చర్య ఎవరూ హర్షించజాలరు. నెల్లూరు ప్రెస్సు కార్మికులు "జమీను రైతు"లో సమ్మెచేయడానికి నోటీసు యిచ్చారు. మద్రాసులో దినమణిలో ఆరంభమయిన గొడవ నెల్లూరులో జమీను రైతు ప్రెస్సులో సమ్మెను తెస్తే, "జమీను రైతు ప్రెస్సుకు సంబంధించక పోయినా సమ్మె చేశార"ని బహుశా శ్రీ రామానాయుడుగారు సమర్థిస్తారేమో చూడాలి!

ఆంధ్రప్రభ "నిష్కల్మష సామ్యవాదము"ను ప్రచారము చేయుటయే పరమావధిగాగల పత్రికయట! కార్మికులు స్వతంత్రంగా, యజమానులతో సంబంధములేక, యూనియను పెట్టుకోడానికి హక్కులేదనడము, ఆ హక్కు కోసం సమ్మె చేస్తూ ఉన్నప్పుడు, ఆ సమ్మెను భగ్నముచేయడానికి, "బ్లాక్ లెగ్సును" (సమ్మె చెడగొట్టడానికి తాత్కాలికంగా కక్కుర్తిపడ్డ కార్మిక ద్రోహులను) పనిలో పెట్టుకోవడము, పికెటింగు చేస్తూ ఉన్న కార్మిక వీరులను, కార్మిక నాయకులను పోలీసులచే అరెస్టు చేయించడము, కార్మికులపైన, కార్మిక నాయకులపైన దుష్ప్రచారము చేయడము ఇది అంతా "నిష్కల్మష సామ్యవాదము"నకు ఉదాహరణలు కాబోలు! "సామ్యవాదము" (సోషలిజము) ఇదియని ఏ సోషలిస్టుకూడ ఇంతవరకు చెప్పలేదు. "ఇటువంటి సామ్యవాదాని"కి ఒక సలాం!

సోషలిస్టు పత్రికే అయినచో, తన ఆఫీసులో ఎవరైనా పనిచేసే వ్యక్తి సరిగా ప్రవర్తించక పోయినచో అతని విషయమై యూనియనుకు రిపోర్టుచేసి ఉండేది. యూనియను తగిన చర్య తీసుకొన్ననూ, ఆ వ్యక్తి తిరుగ అట్టి తప్పునే చేస్తూ ఉంటే యూనియను సలహా మీదనే పనినుండి తొలగించుటకు పూనుకోవచ్చు. అంతేగాని, ఒక కార్మికుని హక్కును రక్షించడానికి యూనియను పూనుకొని తన విద్యుక్త ధర్మము నెరవేరుస్తూవున్నపుడు యూనియనును తృణీకరించి దానిని విచ్ఛిన్నము గావించడానికి వేరొక యూనియనును స్థాపింప జూచుట సోషలిజముకాదు.

నేడు రాజీవిషయమై కార్మికనాయకులు, మధ్యవర్తి పరిష్కారానికి వదలివేయడానికి అంగీకరించడము లేదని పత్రికా మేనేజ్‌మెంటువారు మరొకనింద మోపుతున్నారు. 6 గురిని పనినుండి తీసివేసినందులకు యూనియను జోక్యము కలిగించుకోవలసి వచ్చింది. కడకు సమ్మె చేయవలసి వచ్చింది. సమ్మె జేసినప్పుడు కొంతమంది కార్మిక ద్రోహులను పనిలో పెట్టుకొని వారిని నేడు తీసివేయము, వారికి బదులు, సమ్మెలో చేరిన మరి 28 మందిని తీసివేస్తామని అన్నప్పుడు ఏ యూనియను కూడ, ఏ కార్మిక నాయకుడు కూడ అంగీకరించజాలడు. 28 మందిని సమ్మె జేసినవారిని తీసివేయుటా, లేదా అను విషయము మధ్యవర్తి పరిష్కారానికి కూడ విడువజాలడు. అలా వదలడానికి అంగీకరించిన యూనియను, కార్మిక నాయకుడు కార్మిక ద్రోహము చేసినవారుగా పరిగణింపబడక తప్పదు. అట్టిచో ఎట్టి రాజీఅయినా రావాలంటే, సమ్మె రాకపూర్వమున్న పరిస్థితులను తిరిగి తీసుకురావాలి. సమ్మె రావడానికి ఏ విషయమై తగాదా వచ్చిందో అదే మధ్యవర్తికి వదలాలి. సమ్మె జేస్తూ ఉన్నప్పుడు పనికి వెళ్ళినవారిని కావలసివస్తే పనిలోనుండి తీసిపారవేయాలి, కాని సమ్మెను జేసినవారిని తొలగించరాదు. కాని అలా తొలగించడము 'నిష్కళంక సామ్యవాదము' యొక్క కొత్త సిద్ధాంతము కాబోలు!

ప్రభుత్వానికి, రాష్ట్రి కాంగ్రెసు సంఘాలకు ఒక హెచ్చరిక, వెంటనే జోక్యము కలిగించుకొని కార్మికుల న్యాయమైన హక్కును కాపాడకపోతే విషమ పరిస్థితులు కలుగుతాయి; అప్పుడే కామ్రేడ్ బి. శ్రీనివాసరావు ఎ. ఐ. సి. సి. సభ్యుడుకూడ అరెస్టు అయినట్లు వార్త. వెంటనే కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసు మంత్రులు జోక్యము కలిగించుకుంటారా?

మన రాజకీయాలు

ఒరిస్సాలో జలాశయములు

ఒరిస్సారాష్ట్రములో, రైతుల నమసాంయమునకై కాంగ్రెసు ప్రభుత్వము పాత ఇరిగేషన్ ప్రాజెక్టులను బాగుచేయుటకు, కొత్తవాటిని నిర్మించుటకు, మొదలయిన పనులు చేయడానికి గట్టిగా పూనుకొన్నట్లు, జమీందారీ ప్రాంతాలలో జలాశయములపై అధికారము ప్రభుత్వమే తీసుకొనడానికి తలపెట్టినట్లు తెలుస్తూవుంది. మన రాష్ట్రంలో కూడా జమీందారీ ప్రాంతాలలో జలాశయములపై పెత్తనం ఉండడంవల్ల ఎన్నో సంవత్సరాలనుండి వాటికి రిపేర్లు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వమే వాటిపై పెత్తనం వహించవలసిందని ఆం. రా. రైతుసంఘం కోరుతూవచ్చింది. ఒరిస్సా మంత్రివర్గం ఈ సూచనను ఆచరణలో పెట్టదలచినందుకు వారిని అభినందిస్తున్నాము.

సి. పి. ప్రభుత్వం—రాజకీయ ఖైదీలు

మధ్యపరగణాల జైళ్ళ సంస్కరణ చట్టము ఆ రాష్ట్రపు గవర్నరు యొక్క అనుమతిని పొంది వచ్చింది. దాని ప్రకారం, రాజకీయ ఖైదీలకు ప్రత్యేక తరగతి యివ్వబడింది. రాజకీయ ఖైదీ అంటే అర్థము "ఒక రాజకీయ ఉద్దేశంతో చేయబడిన నేరానికి శిక్షించబడిన వ్యక్తి" అని చట్టంలో నిర్వచించబడి ఉంది. ఇట్టి శిక్షితుడు "ఎవరి ప్రాణానికి గాని, ఆస్తికి గాని దౌర్జన్యము కలిగించనివాడై" యుండాలి. రాజద్రోహ ఉపన్యాసాలు, సెక్యూరిటీ కేసులు, ముద్రణా శాసనము యిత్యాది నేరాలకు శిక్షించబడితే రాజకీయ ఖైదీలుగా పరిగణించబడతారన్నమాట. "బి" క్లాసు ఖైదీల కిచ్చే ఆహారం, సౌకర్యాలు వీరికి యిస్తారు.

నూతన రాజ్యాంగ విధానంలో కాంగ్రెసు మంత్రులకున్న స్వల్పసదుపాయాలనైనా మద్రాసువంటి కాంగ్రెస్ మంత్రివర్గాలు ఉపయోగించుకొనకపోవడము విచారకరము.

బెంగాల్ ఋణదాతల చట్టం

కాని, బెంగాల్‌వంటి కాంగ్రెసేతర రాష్ట్రాలలో కూడా ప్రజోపయోగ చట్టాలు కొన్ని ప్యాసవుతున్నాయి. బెంగాల్ శాసనసభలో ప్యాసయిన "ఋణదాతల చట్టం" ప్రకారం లైసెన్సు లేనిదే వ్యాపారము చేయకూడదు: కాంపౌండు వడ్డీ నిర్మూలించబడుతుంట; తాకట్టు అప్పులమీద 100 కి 8, ప్రోనోట్లమీద 100 కి 10, చొప్పున వడ్డీ రేట్లు తీసుకోవాలి; ఇప్పుడున్న అప్పులు "దండుపట్టు" సూత్రం ప్రకారం పరిష్కరించబడాలి.

ఈ చట్టంలో కాంగ్రెసు సూత్రాలు యిమిడి ఉండడమువల్ల బెంగాల్ కాంగ్రెసు శాసన సభ్యులు అనుకూలముగానే వోటుచేశారని శరత్‌బోసుగారు తెలియజేశారు. బెంగాలు మంత్రివర్గము కాంగ్రెసు ప్రతికూలుర చేతుల్లో ఉన్నప్పటికీ, ప్రజా చైతన్యము యొక్క ఒత్తిడివల్ల యిట్టి శాసనాలు చేయక తప్పడము లేదు.

సింధు ప్రభుత్వం—స్థానిక సంస్థలు

కాంగ్రెసేతరరాష్ట్రం అయిన సింధులో కూడా అభివృద్ధికరమైన శాసనాలు కొన్ని ఆమోదించబడుతున్నాయి. జిల్లాబోర్డులవగైరా స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యేక నియోజక వర్గాల పద్ధతిని తొలగించి సమిష్టి నియోజక వర్గాల పద్ధతిని ప్రవేశపెట్టడానికి, నామినేషన్లు లేకుండా చేయడానికి, యుక్తవయస్సు వచ్చిన ప్రతి స్త్రీ—పురుషునికీ వోటింగుహక్కు యివ్వడానికీ; స్థానిక సంస్థలక్రింద పనిచేసే ఉద్యోగుల్ని నియమించడానికిగాని, తీసివేయడానికిగాని, శిక్షించడానికిగాని, హక్కు ఆయా స్థానిక సంస్థ యొక్క ప్రెసిడెంట్‌కి గాక, రాష్ట్రం మొత్తంమీద పని చేసే ఒక బోర్డుకి యివ్వడానికీ—సింధు మంత్రివర్గం వారు తీర్మానించుకున్నారు. వచ్చే సంవత్సరం నుండీ యీ సంస్కరణలు ఆచరణలోకి వస్తాయని కూడా తెలియ చేయబడింది. పై సంస్కరణలవల్ల స్థానిక సంస్థలు చాలావరకు బాగుపడగలవు కాంగ్రెసు మంత్రి వర్గాలు కూడా యిట్టి సంస్కరణలను, ముఖ్యంగా వయోజన వోటు హక్కును, ప్రవేశ పెట్టడం అవసరం.

నిర్బంధ విధానం

నిర్బంధ విధానం విషయములో కాంగ్రెసు రాష్ట్రాలకూ, కాంగ్రెసేతర రాష్ట్రాలకూ, మధ్యగల అంతరం క్రమ క్రమంగా మాయమవుతోంది. బెంగాల్ జైళ్ళలో 125 గురు రాజకీయ ఖైదీలు విడుదల కాకుండా అలాగే ఉన్నారు. వారి విడుదలకై రాష్ట్ర కాంగ్రెసు కమిటీ తిరిగి ఆందోళన ప్రారంభించింది. అయితే, కాంగ్రెస్ ప్రధాని అధికారంలో ఉన్న అస్సాం రాష్ట్రంలో కూడా "గ్యూడాలో రాణి" (రాజకీయ ఖైదీ) విడుదల అయే సూచనలు కనపడ్డంలేదు. ఆమె విడుదలకై హరిపుర కాంగ్రెసులో తీర్మానం ప్యాసైనప్పటికీ, అస్సాం గవర్నరు యిటీవల ఒక ప్రకటన చేశాడు, జట్లండ్ ప్రభువు (ఇండియా కార్యదర్శి) కూడా యిట్టి సమాధానమే యిచ్చాడు, ఒక పార్లమెంటు సభ్యురాలికి. మంత్రి వర్గం ఇంతవరకు యెట్టి ప్రకటన చేయలేదు. బీహార్ రాష్ట్రంలో రాహుల్ సంకీర్త్యాయన్, కార్యానందశర్మ మొదలైన రైతు నాయకులు, రైతు సత్యాగ్రహులు, జైళ్ళలోనే మగ్గుతున్నారు. రాజకీయ ఖైదీలుగా కూడా వారిని చూడడం లేదు. సరిహద్దు, మధ్యపరగణాల విషయంకూడా యింతే. మునగాల రైతు సత్యాగ్రహుల్ని త్వరలో విడిచిపెట్టుతామని మద్రాసు మంత్రులు వాగ్దానం చేసినప్పటికీ, నేటివరకు వారు విడుదలకాలేదు. సాధారణ ఖైదీలుగానే చూడబడుతున్నారు. పంజాబువంటి కాంగ్రెసేతర రాష్ట్రాలలోనూ రైతు సత్యాగ్రహుల ఎరస్టులే. మోగాలో 265 ఎరస్టులు బీహార్, సరిహద్దు, ఆంధ్రవంటి కాంగ్రెసు రాష్ట్రాలలోనూ రైతు సత్యాగ్రహుల ఎరస్టులే. ఇక 144 క్రింద శిక్షలకు, సెక్యూరిటీ కేసులకు, హద్దేలేకుండా పోతూంది. యు. పి. సోషలిస్టు నాయకుడైన నరేంద్రదేవ్ పంజాబ్ ప్రభుత్వ నిషేధపు ఉత్తరువును ధిక్కరించి పంజాబు ప్రవేశిస్తే, పోలీసులు ఎరస్టుచేసి రైళ్లలో ఎక్కించిపెట్టారు.

సిలోన్ ప్రభుత్వపు రాజీ మార్గం

సింహళంలో నివసించే భారతీయుల్ని పనులలో నుండి తొలగించి వేయాలని తీర్మానించుకున్న సిలోన్ ప్రభుత్వం రాజీ మార్గాన్ని అవలంబించదలచుకొంది. ఇండియాలో యిండ్లు లేనట్టి, సిలోన్ స్త్రీలను పెండ్లాడినట్టి, భారతీయులకు యీ శాసనం వర్తింపజేయబడదట. కాంగ్రెసు సంస్థ యీసమస్యను పరిష్కరించ బూనుకొని జవహర్లాల్‌ను సింహళానికి పంప నిశ్చయించింది. కొద్ది రోజుల్లో అతడు వెళ్ళబోతున్నాడు. ఈలోగానే ఒక రాజీకివస్తే, ఆ పేరు తమకే దక్కుతుందని సింహళ ప్రభుత్వం యీ మార్పులు తీసుకొచ్చింది. కాని, సింహళ దేశపు సంపదాభివృద్ధికి తోడ్పడిన భారతీయుల్ని సింహళం విడిచి పెట్టి వెళ్ళిపోవాలనడం అక్రమం కాబట్టి అసలు యీ శాసనాన్నే ఉపసంహరించుకొనేటట్లు కాంగ్రెసు ఒత్తిడి చేవాలి.

హైదరాబాద్ జైళ్ళసమస్య

జూన్ నెల 29 వ తేదీని ఫకీర్‌చంద్ అనే ఆర్య సత్యాగ్రహ ఖైదీకి ఔరంగాబాద్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడమువల్ల అతడు మరణించాడని ఒక వార్త ప్రకటించబడింది. హైదరాబాద్ జైళ్ళలో మరణించిన సత్యాగ్రహుల సంఖ్య ఈయనతో 12. బ్రిటిషు ప్రభుత్వము జైళ్ళ సంస్కరణ విషయంలో జోక్యము కలిగించుకోజాలనని మూర్‌హెడ్ పార్లమెంటులో జవాబిచ్చాడు. సంస్థానాలలో జరిగే అమానుష చర్యలకు కిమ్మనకుండా బ్రిటిషు ప్రభుత్వము; ప్రిన్సెస్ ప్రొటెక్షన్ ఆక్టును అమలు జరుపుతూన్న పంజాబువంటి కాంగ్రెస్ ప్రతికూల ప్రభుత్వము; హైదరాబాద్ సభలను నిషేధిస్తూ 144 జారీ చేస్తూన్న మన రాజాజీ ప్రభుత్వము సహాయపడుతున్నారు.

భుల్లాభాయి యూరపు ప్రయాణం

భులాభాయిదేశాయి యూరప్ ప్రయాణానికి కరాచీలో ఓడ ఎక్కాడు. రాజకీయోద్దేశంతో వెళ్ళడం లేదని అతడు చెప్పాడు. గాని పత్రికా విలేఖరులతో అతడనిన ఈక్రింది వాక్యాలు చదివితే, ఫెడరేషను విషయమై రాజీ సంభాషణలు జరపడానికే వెళ్లుతున్నాడని ఊహింపవచ్చు. "స్వపరిపాలనగల రాష్ట్రాలకూ, నేడు మనం చూచే కేంద్రప్రభుత్వంవంటి ప్రభుత్వానికీ పొత్తు కుదరడంలేదు....నిజమైన స్వపరిపాలన మనకు కావాలి—దాన్ని యేపేరుతో పిలిచినా సరే."

సత్యమూర్తి—అతివాదులు

సత్యమూర్తి మద్రాసులో ఉపన్యాసమిస్తూ, అతివాదులతో పోరాడాలని విశ్వసించే వారిలో తానొకడననీ, ఆపోరాటంయొక్క ఫలితం ఏవిధంగా ఉన్నా తనకు లెక్కలేదనీ పలికాడు. ఔను. నిజమే. బ్రిటిష్ ప్రభుత్వముతో పోరాడడం చేతకానివారికి తమతోటి కాంగ్రెసు వాదులతో పోరాడడం అంటే సరదా ఎక్కువౌతోంది. ఇక దేశం, ప్రజలు, ఏమవుతారో వీరికేమి పట్టింది?

★ రష్యన్ కథ

దిగంబర విగ్రహాలు

కథకుడు: అలెగ్జాండర్ యకోలేవ్.

ఆర్లోవ్ జమీందారుగారి ఎస్టేటులో అంతా పోగుచేస్తే రెండు గ్రామాలు, ఏడు శివార్లు వుంటాయి. కాని, ఆయకట్టుమాత్రం చాలా పెద్దది. లక్ష ఇరవైవేల యకరాలభూమి. ప్రొద్దుటినుంచి సాయంకాలం వరకు ప్రయాణం చేస్తే తొవపొడుగునా, కనుచూపుమేరలో ఫలానాభాగం ఎవరిదని అడిగినా సరే అంతా "జమీందారుగారిదే"నని సమాధానం వస్తుంది. అంతపెద్ద జమిందారు.

విప్లవం జరిగిన కొత్తరోజుల్లో, జమిందారీ ఆస్తినంతనీ పంచుకోవలని వచ్చినప్పుడు ఆ ఎస్టేటు గ్రామాల్లో ఏమూలమూల చూచినా, ఆగ్రహావేశాలు ప్రత్యక్షమయాయి. ఆరెండు గ్రామాల, ఏడుశివార్ల ప్రజలు కొట్టుకునేటంత వరకు వచ్చింది.

"జమిందారు మావాడు. అందుచేత ఈ జమిందారీని వాటాలువంచేపని మేముచెయ్యాలి" అన్నారు షిహోనా గ్రామప్రజలు.

"అల్లాకాదు, ఈ జమిందారు క్రింద మేము ఎంతకాలం నుంచో పడివున్నాం. అందుచేత ఇదంతా పంచేపని మేమేచెయ్యాలి" అన్నారు క్లచ్ గ్రామవాసులంతాను.

"అయితే మా సంగతేమిట"ని లేచారు శివార్లవారు, అంతా ఎవరిహక్కుల కోసం వారు నిలబడతామన్నారు.

వ్యవహారం శృతిమించేలాగుంది. ఇంతలో క్లచ్ వాళ్ళల్లోంచి తెలివిగలవాడొకడు ముందుకు వచ్చాడు. "దీనికోసం మనమంతా కొట్టుకు చావడమెందుకు? ఒక్కపనిచేస్తే సరిపోతుంది. దీనినంతని సమిష్టిగా పంచుకుందాం" అన్నాడు.

"సమిష్టిగా అంటే ఎల్లాగ?" అని ప్రశ్నించారు వారు.

"ఎల్లాగేమిటి? ఈ విప్లవంలో మనలో ప్రతివాడూ పాటుపడ్డ వాడేకదా? ఆదేవిధంగా పంచుకుందాం." అని వాళ్ళందరికీ, ఆ జమీందారీ ఆస్తిని సోదరభావంతో పంచుకునేందుకు ఒప్పించాడు. మొత్తము జనాదానంతనీ లెక్కబెట్టి ఇరవైరెండు పంక్తులుగా నిలబెట్టారు. వస్తుసామాగ్రినంతనీ ఇరవైరెండు భాగాలుచొప్పున విడదీయడం ప్రారంభించారు. కుర్చీలు, పరుపులు—ఇరవైరెండు భాగాలు; కుండా, మండా ఇరవైరెండు భాగాలు; దూడదుడికి అంతా ఇరవైరెండు భాగాలు; కిటికీలకుండే అద్దాలన్నీ వూడబెరికారు. అవికూడా సరిగ్గా ఇరవైరెండు భాగాలుగా విడదీశారు. సైమన్, క్లచ్ గ్రామములో గాజుపని చేసేవాడు, తన వజ్రపుపొడితో అద్దాలనన్నిటిని కోసి ఒక్కముక్క చెదిరిపోకుండా అతిన్యాయంగా ఇరవైరెండు భాగాలుగా చేశాడు. ఇంటిపైకప్పు, కిటికీలు కూడా వూడదీయబడ్డాయి. ఇనపముక్కలూ దూలాలూ అన్నీ ఇరవైరెండు భాగాలుగా చేయబడ్డాయి, జమిందారుగారి భవనమంతా, రోడ్డు ప్రక్కన పడివున్న గుర్రపు పుర్రెలాగ బొత్తలుపడ్డ కళ్ళతో మనకేసి దీనంగా చూస్తున్నట్లుగాఉంది.

ఆడవాళ్ళు, రైతులు, ఆ పాడుపడిన గోడల చుట్టూ తిరుగుతూ ఇరవైరెండు భాగాలుగా చేయడానికి ఇంకా ఏమైనా దొరుకుతాయేమోనని వెదుకుతున్నారు. ఎక్కడా ఏమీ కనబడలేదు. లోపలగా ఉండే ఒక గదిలో మాత్రం గోడలమీద కొన్ని బొమ్మలున్నాయి. ఆ గదిలో మధ్యగా ఒక కర్ర "స్టాండ్" మీద అందమైన చైనాపాత్ర (vase) ఒకటి చక్కగా అమర్చబడి వుంది. ఇదిగాక రెండుమూలల్లో రెండు తెల్లని శిలా విగ్రహాలు—ఒకటి పురుష విగ్రహం, రెండోది స్త్రీ విగ్రహం—కూడా ఉన్నాయి. ప్రతి అవయవం మరుగు లేకుండా చెక్కబడి వున్న ఆ దిగంబర విగ్రహాలకు ఇంత గుడ్డపీలిక చుట్టాలనే జ్ఞానమే లేకపోయింది, వాటిని తెచ్చిపెట్టుకున్న వారలకి. మొదట్లో, జన సమూహం ఈ గదిచుట్టూ వింతగా మూగేటప్పుడు, లోపలికి వెళ్ళడానికంతా సిగ్గుపడేవారు. ముఖ్యంగా స్త్రీలు మరీని.

భాగాలు పంచుకొనేటప్పుడు న్యాయం చెప్పిన, స్టీఫెన్ మైకేలిచ్, అక్కడికి వచ్చే స్త్రీలని, పిల్లలని, "ఆ గదిలో దిగంబర విగ్రహాలున్నాయి, ఎవరూ వెళ్ళకండి" అని హెచ్చరించాడు.

కాని కొందరు కొంటెవాళ్ళమాత్రం వచ్చిన వాళ్ళందరితోను "వెళ్లి చూడండి, దీనంతటిలోకి మజా అంతా ఇక్కడే వుంది" అని మెల్లిమెల్లిగా కూస్తూ వుండేవారు.

కొత్త రోజుల్లో ఎవరూ అగది వైపుకు వెళ్లేవారుకారు. కొందరు రైతులు, కుర్రాళ్లు మాత్రం తొంగి చూచివచ్చి పెద్ద నవ్వుతో 'అరె! అరె. చూడు! చూడు! వట్టి దిగంబర విగ్రహాలురా!' అని అరుస్తూ వుండేవారు. తరువాత ఆడవాళ్ళుకూడా మెల్లిమెల్లిగా వెళ్లి తొంగి చూచి, సిగ్గుపడేవారు, అసహ్యంతో కళ్లు మూసుకొనేవారు చీత్కారాలు చేసేవారు కాని కొంతకాలమయ్యేసరికి ఈ వికారాలన్నీ పోయాయి, క్రమక్రమంగా అలవాటు పడిపోయారు. పంచుకోడానికి ఇంకా యేమైనా మిగిలాయేమోనని వెళ్లి పరీక్షచేస్తూండేవారు. ఈ విగ్రహాలు, చైనా పాత్ర, గోడలమీద వేళ్ళాడే కాన్వాసుగుడ్డలమీది బొమ్మలు, తప్ప వారికేమీ కనబడేవి కావు.

వాటాలు పంచడం పూర్తి అయిపోయేవరకు మన స్టీఫెన్ ఆ భవనం దగ్గరే వుండేవాడు. తిండికూడా ఇక్కడికే తెప్పించుకుని తినేవాడు. తలుపులులేని కిటికీల్లోంచి ఈదరగాలి రివ్వురివ్వుమని కొడుతూ వుండేది. ఐనా కదిలేవాడు కాదు. అంతా సోదరన్యాయంతో జరిపించేవాడు. ఈ నాలుగురోజులూ షిహోనా గ్రామాని కతడే పెత్తనదారై పోయాడు.

★

స్టీఫెన్ తండ్రి గ్రాండాడ్ హయాకు నూట అయిదు సంవత్సరాల వయస్సు. స్టీఫెన్ జమీందారీ భవనం వద్ద వున్నన్నాళ్ళు హయాకి ఏమీ తోచేదికాదు. కొడుక్కి భోజనం తీసుకు వెళ్లేవాళ్ళందరిచేత ప్రతిరోజూ కబురు పంపుతూ వుండేవాడు ఒకమాటు రమ్మని. స్టీఫెన్ ఈ ముసలాడు పంపే కబుర్లకు లెక్క చేసేవాడుకాదు. "నాకిప్పుడు తీరికలేదు. తర్వాత వస్తానులే" అని సమాధానంచెప్పేస్తూండేవాడు. చివరకి ఒకవారం రోజులు గడిచాక స్టీఫెన్ యింటికి బయలుదేరాడు. గుర్రం దిగీ దిగగానే భార్య దౌనా ఎదురువచ్చి, "దాదాను ముందు చూచి రండి నిద్రాహారాలు మానివేసి మీకోసం పలవరించి పోతున్నారు" అంది. స్టీఫెన్ గబా తండ్రి వుండే గదిలోకి వెళ్లాడు. తెల్లటి దుస్తులు ధరించి వున్న ఆ పండు వృద్ధు, కొడుకును చూడగానే చేటంత మొగంచేసుకుని వచ్చి కౌగలించుకున్నాడు. కాంతి లేని అతని గాజుకళ్ళల్లో ఏదో ఆశాలత మెరిసింది. కొడుకుతో మెల్లిగా అన్నాడు. "ఆ ...చైనా పాత్ర ....దానిని చూడాలని వుంది నాకు"

"ఏ పాత్ర?" అన్నాడు స్టీఫెన్ ఆశ్చర్యంతో.

"అది? జమీందారు భవనంలో వుంది, ఆ అందమైన పాత్ర, దానిని నేను చూడాలి, నన్నక్కడికి తీసుకెళ్ళు" అన్నాడు ముసలాడు.

"పాత్రాలేదు, గీత్రాలేదు. ఇప్పుడంతదూరం ఎల్లావెడతావు?" అని కసురుకున్నాడు, స్టీఫెన్. ముసలాడు విసుగుతో చేతులు అటూ ఇటూ విసురుకున్నాడు, తల బాదుకున్నాడు. "దానిని జార్ ప్రభువు మన జమీందారుకి బహుమతిగా పంపాడు. పీటర్సుబర్గునుంచి, దాన్ని ట్రొయికా (రష్యన్లు ఉపయోగించే మూడు గుర్రాలబండి) మీద తెచ్చారు. ఎంతో అందమైన మొహమల్ గుడ్డలతో కప్పివుంచారు దానిని. నాకు బాగా జ్ఞాపకం వుంది. అప్పుడు మూడు రోజులు రైతులందరూ పండగ చేసుకొన్నారు కూడాను. నే నిప్పుడు దాన్ని చూడాలి." అంటూ గొణుక్కున్నాడు. ముసలాడి అవస్థంతా చూస్తే స్టీఫెన్‌కు నవ్వు వచ్చింది. "సరేలే! అయితే రేపు వెళ్లి చూద్దువుగాని లే" అన్నాడు.

మర్నాడు, తాత బండి కట్టించుకొని ఆభవనంలోవున్న చైనా పాత్రను చూడడానికి వెళుతున్నాడంటే నవ్వని గ్రామస్థుడులేడు. ఆరెండు గ్రామాలు ఏడు శివార్లు అంతావచ్చి భవనము దగ్గర తాతకు ఘనమైన స్వాగతమిచ్చారు. తాతని బండిలోంచి దింపి, ఇద్దరు మనుష్యులు పట్టుకుని నడిపించి ఆగదిలోకి తీసుకెళ్ళారు. చైనా పాత్రముందు నిలబెట్టారు. హయా, నూట అయిదేళ్ల బ్రతికాడన్నమాటేగాని ఆభవనంలో ఎప్పుడూ అడుగుపెట్టి ఎరగడు. నేడతనికా అదృష్టం పట్టింది. చేతికర్ర నాధారము చేసుకు నిలబడి, తెల్లరంగు నోగకళ్ళతో తదేకదృష్టితో చూస్తున్నాడా పాత్రని. దగ్గరున్న వాళ్ళల్లో కొందరడిగారు తాతని, "ఇదేనా ఆచైనా పాత్ర?" అని. కొందరు తాతవైఖరి చూచి చప్పట్లుకొట్టి ఈలలువేశారు. మరి కొందరు తాతకున్న పట్టుదలకి, ఒక్కవిషయం కూడా వదలకుండా తెలుసుకోవాలనే కుతూహలానికి మెచ్చుకున్నారు. తాతమాత్రము దృష్టిని మరల్చకుండా అలాగే చూస్తూ నిలబడ్డాడు చూచిచూచి చివరకి సన్నగా "ఇదే, ఇదే, అచ్చంగా ఇదే" అన్నాడు. వుండి వుండి తాత ఇల్లాఅనగానే అక్కడి వాళ్ళంతా పక్కుమని నవ్వేశారు.

"జార్ మన జమిందారుకి దీనిని బహుమతి ఇచ్చినప్పుడు, మూడు రోజులు పండగ చేసుకున్నారు, హురాయి తెగతాగారు—సా-రా-యి" అన్నాడు తాత తనలోతాను చప్పరిస్తూను.

"అయితే, తాతా! జార్ మన జమిందారుకి దీనిని ఎందుకిచ్చాడు?" అని తాత చెవులో ప్రశ్నించాడొక రైతు.

"మన జమిందారు అప్పుడు, చైనావాళ్ళతోనో, అరబ్బీవాళ్ళతోనో—నాకు సరిగ్గా జ్ఞాపకంలేదు—సంధి కుదుర్చుకు వచ్చాట్ట! అందుకని దీన్ని ఇచ్చారు. పీటర్సుబర్గు నుంచి ట్రొయికా మీద, ఒక అందమైన ఆడదాన్ని తెచ్చినట్లు తెచ్చారు దీన్ని" అన్నాడు తాత.

"అప్పుడు వాళ్లు తాగింది సారాయికాదు? మన నెత్తురు, కాదా తాతా!" అన్నాడింకొకడు.

"ఈ పాత్రకేంగాని, అవతల ఇంకా చిత్రమైన బొమ్మలున్నాయి చూశావా తాతా!" అన్నాడొకడు కొంటెగా.

"ఒరే! ఒరే! తాతకి అవిగ్రహాలు చూపెట్టండిరా!" అని అందిచ్చాడింకొకడు. తాతని స్త్రీ విగ్రహం దగ్గరకి తీసుకెళ్లారు. తాత రెప్పవాల్చకుండా తదేకదృష్టితో ఆ విగ్రహాన్ని ఆపాదమస్తకం అతినిశ్శబ్దముగా పరీక్షించి చూశాడు. తాత అవిగ్రహంకేసి చూసేటప్పుడు చుట్టూవున్న వాళ్ళలో బయలుదేరిన గుసగుసలకి అంతులేదు. అవిగ్రహాన్ని చూసి తాత ఆశ్చర్యపడిపోయాడు. ఒక మాటు అటు ఇటు చూసి మళ్లీ దానికేసే చూడడం సాగించాడు. అసహ్యంతో వుమ్మి వేశాడు. అక్కడ మూగినవాళ్ళంతా చేసినగోల ఇంతా అంతాకాదు. ఈవిగ్రహాల్ని చైనాపాత్రని, మన తాతకి బహుమతిగా ఇచ్చేద్దామంటే ఇచ్చేద్దామనుకున్నారు వాళ్లంతాను. కావలిస్తే తాత ఇంటికి వీటిని మనమే జేరవేసిపెడదామన్నారు. తాత బండి వెనకాల ఇవన్నీ వేసుకుని ఈ పరివారమంతా కోలాహలంగా బయలుదేరింది. స్టీఫెన్ వారి నీప్రయత్నం నుంచి మాన్పించడానికి ఎంతో ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది.

స్టీఫెన్ భార్య దౌనా కీవార్త తెలిసింది. చైనా పాత్రని తెస్తే తెచ్చారు. విగ్రహాల్ని తీసుకురావడం ఆమె కెంతమాత్రం ఇష్టంలేదు. కోపంతో గేటుకు తాళంపెట్టి, ఒక చేత్తో కర్ర పుచ్చుకుని ఈ సమూహానికి ఎదురు వచ్చింది.

"ఏమిటి మీరు చేసే పని? మా ఇంటికి అపఖ్యాతి తెచ్చి పెడతారా? నా యింటిలో చిన్న పిల్లలు, పెళ్లి కావలసిన ఆడపిల్లలు చాలా మంది వున్నారు. ఈ దిగంబర విగ్రహాలు మా యింటిలో పెట్టడానికి వీల్లేదు" అని గోల చేయడం ప్రారంభించింది.

"నీవు ఎంత గోల చేసినా ఏమీ లాభంలేదు! కమ్యూన్ అల్లా నిర్ణయించింద"ని కేకలువేశారు జనం.

దౌనా అంతటితో వూరుకోలేదు. చేతిలో వున్న కర్రని పైకెత్తి, రొమకుంటూ ఆ విగ్రహాలున్న బండిదగ్గరకు వెళ్లింది. వాటిని చితగొట్టేస్తానంది. ఇదంతా చూస్తూన్న స్టీఫెన్‌కు ఏమీ తోచింది కాదు. ఆమె చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు. ఆమె కళ్లల్లోకి తన కళ్లుపెట్టి తీక్షణంగా చూసాడు. "ఏదైనా చెయ్యదలచుకుంటే తరువాత చూద్దాంలే. ఇప్పుడుమాత్రం ఏమీ మాట్లాడకు" అని వారించబోయాడు.

"నా కిదేమీ అర్థం కావడంలేదు. వూళ్లో వాళ్లందరికంటె మనం తీసిపోయామా? ఈ అవమానం మనకే ఎందుకుచెయ్యాలి వీళ్లంతాను" గట్టిగా అరవడం ప్రారంభించింది దౌనా. స్టీఫెన్‌కు చాలా కోపం వచ్చింది. "నోరుముయ్యి" అని గద్దించాడు. మెల్లిగా గేటు తెరువబడింది.

(మిగతా 16 వ పేజీలో)

మన రాజకీయాలు

ఒరిస్సాప్రభుత్వము-జలాశయములు

ఒరిస్సారాష్ట్రములో, రైతుల సదుపాయముకొరకు కాంగ్రెసు ప్రభుత్వము పాత ఇరిగేషన్ ప్రాజెక్టులను బాగుచేయించుట, కొత్తవాటిని నిర్మించుట, మొదలయిన పనులు చేయడానికి గట్టిగా పూనుకొన్నట్లు, జమీందారీ ప్రాంతాలలో జలాశయములపై అధికారము ప్రభుత్వమే తీసుకొనడానికి తలపెట్టినట్లు తెలుస్తూఉంది. మన రాష్ట్రంలో కూడా జమీందారీ ప్రాంతాలలో జలాశయములపై పెత్తనం ఉండడంవల్ల ఎన్నో సంవత్సరాలనుండి వాటికి రిపేర్లు లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వమే వాటిపై పెత్తనం వహించవలసిందని ఆం. రా. రైతుసంఘం కోరుతూవచ్చింది. ఒరిస్సా మంత్రివర్గం ఈ సూచనను ఆచరణలో పెట్టదలచినందుకు వారిని అభినందిస్తున్నాము.

సి. పి. ప్రభుత్వం—రాజకీయఖైదీలు

మధ్యపరగణాల జైళ్ళ సంస్కరణ చట్టము ఆ రాష్ట్రపు గవర్నరు యొక్క అనుమతిని పొంది వచ్చింది. దాని ప్రకారం, రాజకీయఖైదీలకు ప్రత్యేక తరగతి యివ్వబడింది. రాజకీయ ఖైదీ అంటే అర్థము "ఒక రాజకీయ ఉద్దేశంతో చేయబడిన నేరానికి శిక్షించబడిన వ్యక్తి" అని చట్టంలో నిర్వచించబడి ఉంది. ఇట్టి శిక్షితుడు "ఎవరి ప్రాణానికీ గాని, ఆస్తికి గాని దౌర్జన్యము కలిగించనివాడై" యుండాలి. రాజద్రోహ ఉపన్యాసాలు, సెక్యూరిటీ కేసుల, ముద్రణా శాసనము యిత్యాది నేరాలకు శిక్షించబడితే రాజకీయ ఖైదీలుగా పరిగణించబడతారన్నమాట. "బి" క్లాసు ఖైదీల కిచ్చే ఆహారం, సౌకర్యాలు వీరికి యిస్తారు.

నూతన రాజ్యాంగ విధానంలో కాంగ్రెసు మంత్రుల కున్న స్వల్పసదుపాయాలనైనా మద్రాసువంటి కాంగ్రెస్ మంత్రివర్గాలు ఉపయోగించుకొనకపోవడము విచారకరము.

బెంగాల్ ఋణదాతల చట్టం

కాని, బెంగాల్‌వంటి కాంగ్రెసేతర రాష్ట్రాలలో కూడా ప్రజోపయోగ చట్టాలు కొన్ని ప్యాసవుతున్నాయి. బెంగాల్‌శాసనసభలో ప్యాసయిన "ఋణదాతల చట్టం" ప్రకారం లైసెన్సు లేనిదే వ్యాపారము చేయకూడదు: కాంపౌండు వడ్డీ నిర్మూలించబడుతుంది; తాకట్టు అప్పులమీద 100 కి 8, ప్రోనోట్లమీద 100 కి 10, చొప్పున వడ్డీ రేట్లు తీసుకోవాలి; ఇప్పుడున్న అప్పులు "దండుపట్టు" సూత్రం ప్రకారం పరిష్కరించబడాలి.

ఈ చట్టంలో కాంగ్రెసు సూత్రాలు యిమిడి ఉండడమువల్ల బెంగాల్ కాంగ్రెసు శాసన సభ్యులు అనుకూలముగానే వోటుచేశారని శరత్‌బోసుగారు తెలియజేశారు. బెంగాలు మంత్రివర్గము కాంగ్రెసు ప్రతికూలుర చేతుల్లో ఉన్నప్పటికీ, ప్రజా చైతన్యము యొక్క ఒత్తిడివల్ల యిట్టి శాసనాలు చేయక తప్పడము లేదు.

సింధు ప్రభుత్వం.స్థానిక సంస్థలు

కాంగ్రెసేతరరాష్ట్రం అయిన సింధులో కూడా అభివృద్ధికరమైన శాసనాలు కొన్ని ఆమోదించ బడుతున్నాయి. జిల్లాబోర్డులు వగైరా స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రత్యేక నియోజక వర్గాల పద్ధతిని తొలగించి సమిష్టి నియోజక వర్గాల పద్ధతిని ప్రవేశపెట్టడానికీ, నామినేషన్లు లేకుండా చేయడానికీ, యుక్తవయస్సు వచ్చిన ప్రతి స్త్రీ—పురుషునికీ వోటింగుహక్కు యివ్వడానికీ; స్థానిక సంస్థలక్రింద పనిచేసే ఉద్యోగుల్ని నియమించడానికిగాని, తీసివేయడానికిగాని, శిక్షించడానికిగాని, హక్కు ఆయా స్థానిక సంస్థ యొక్క ఛైర్‌మన్‌కి గాక, రాష్ట్రం మొత్తంమీద పనిచేసే ఒక బోర్డుకి యివ్వడానికీ—సింధు మంత్రివర్గం వారు తీర్మానించు కున్నారు. వచ్చే సంవత్సరం నుండీ యీ సంస్కరణలు ఆచరణలోకి వస్తాయని కూడా తెలియ చేయబడింది. పై సంస్కరణలవల్ల స్థానిక సంస్థలు చాలావరకు బాగుపడగలవు కాంగ్రెసు మంత్రి వర్గాలు కూడా యిట్టి సంస్కరణలను, ముఖ్యంగా వయోజన వోటు హక్కును, ప్రవేశపెట్టడం అవసరం.

నిర్బంధ విధానం

నిర్బంధ విధానం విషయములో కాంగ్రెసు రాష్ట్రాలకూ, కాంగ్రెసేతర రాష్ట్రాలకూ, మధ్య గల అంతరం క్రమ క్రమంగా మాయమవుతోంది. బెంగాల్ జైళ్ళలో 125 గురు రాజకీయ ఖైదీలు విడుదల కాకుండా అలాగే ఉన్నారు. వారి విడుదలకై రాష్ట్ర కాంగ్రెసు కమిటీ తిరిగి ఆందోళన ప్రారంభించింది. అయితే, కాంగ్రెస్ ప్రధాని అధికారంలో ఉన్న అస్సాం రాష్ట్రంలో కూడా "గ్యూడాలో రాణి" (రాజకీయ ఖైదీ) విడుదల అయే సూచనలు కనపడ్డంలేదు. ఆమె విడుదలకై హరిపుర కాంగ్రెసులో తీర్మానం ప్యాసైనప్పటికీ, అస్సాం గవర్నరు యిటీవల ఒక ప్రకటన చేశాడు. జట్లండ్ ప్రభువు (ఇండియా కార్యదర్శి) కూడా యిట్టి సమాధానమే యిచ్చాడు. ఒక పార్లమెంటు సభ్యురాలికి. మంత్రి వర్గం ఇంతవరకు యెట్టి ప్రకటన చేయలేదు. బీహార్ రాష్ట్రంలో రాహుల్ సంకీర్త్యాయన్, కార్యానందశర్మ మొదలైన రైతు నాయకులు. రైతు సత్యాగ్రహులు, జైళ్ళలోనే మ్రగ్గుతున్నారు. రాజకీయ ఖైదీలుగా కూడా వారిని చూడడం లేదు. సరిహద్దు. మధ్యపరగణాల విషయంకూడా యింతే. మునగాల రైతు సత్యాగ్రహుల్ని త్వరలో విడిచిపెట్టు తామని మద్రాసు మంత్రులు వాగ్దానం చేసినప్పటికీ, నేటివరకు వారు విడుదలకాలేదు. సాధారణ ఖైదీలుగానే చూడబడుతున్నారు. పంజాబువంటి కాంగ్రెసేతర రాష్ట్రాలలోనూ రైతు సత్యాగ్రహుల ఎరస్టులే. మోగాలో 265 ఎరస్టులు బీహార్, సరిహద్దు, ఆంధ్రవంటి కాంగ్రెసు రాష్ట్రాలలోనూ రైతు సత్యాగ్రహుల ఎరస్టులే. ఇక 144 వ సెక్షన్లకు, సెక్యూరిటీ కేసులకు, హద్దేలేకుండా పోతూంది. యు. పి. సోషలిస్టు నాయకుడైన నరేంద్రదేవు పంజాబ్ ప్రభుత్వ నిషేధపు టుత్తరువును ధిక్కరించి పంజాబు ప్రవేశిస్తే, పోలీసులు ఎరస్టుచేసి ఢిల్లీలో విడిచిపెట్టారు.

సిలోన్ ప్రభుత్వపు రాజీ మార్గం

సింహళంలో నివసించే భారతీయుల్ని పనులలో నుండి తొలగించి వేయాలని తీర్మానించుకున్న సిలోన్ ప్రభుత్వం రాజీ మార్గాన్ని అవలంబించదలచుకొంది. ఇండియాలో యిండ్లు లేనట్టి, సిలోన్ స్త్రీలను పెండ్లాడినట్టి, భారతీయులకు యీ శాసనం వర్తింపజేయబడదట. కాంగ్రెసు సంస్థ యీసమస్యను పరిష్కరించ బూనుకొని జవహర్లాల్‌ను సింహళానికి పంప నిశ్చయించింది. కొద్ది రోజుల్లో అతడు వెళ్ళబోతున్నాడు. ఈలోగానే ఒక రాజీకివస్తే, ఆ పేరు తమకే దక్కుతుందని సింహళ ప్రభుత్వం యీ మార్పులు తీసుకొచ్చింది. కాని, సింహళ దేశపు సంపదాభివృద్ధికి తోడ్పడిన భారతీయుల్ని సింహళం విడిచిపెట్టి వెళ్ళిపోవాలనడం అక్రమం కాబట్టి అసలు యీ శాసనాన్నే ఉపసంహరించుకొనేటట్లు కాంగ్రెసు ఒత్తిడి దేవాలి.

హైదరాబాద్ జైళ్ళసమస్య

జూన్ నెల 29 వ తేదీని ఫకీర్‌చంద్ అనే ఆర్య సత్యాగ్రహ ఖైదీకి ఔరంగాబాద్ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయడమువల్ల అతడు మరణించాడని ఒక వార్త ప్రకటించబడింది. హైదరాబాద్ జైళ్ళలో మరణించిన సత్యాగ్రహుల సంఖ్య ఈయనతో 12. బ్రిటిషు ప్రభుత్వము జైళ్ళ సంస్కరణ విషయంలో జోక్యము కలిగించుకోజాలనని మూర్‌హెడ్ పార్లమెంటులో జవాబిచ్చాడు. సంస్థానాలలో జరిగే అమానుష చర్యలకు కిమ్మనకుండా బ్రిటిషు ప్రభుత్వము; ప్రిన్సెస్ ప్రొటెక్షన్ ఆక్టును అమలు జరుపుతూన్న పంజాబువంటి కాంగ్రెస్ ప్రతికూల ప్రభుత్వము; హైదరాబాద్ సభలను నిషేధిస్తూ 144 జారీ చేస్తూన్న మన రాజాజీ ప్రభుత్వము సహాయపడుతున్నారు.

భుల్లాభాయి యూరపు ప్రయాణం

భులాభాయిదేశాయి యూరప్ ప్రయాణానికి కరాచీలో ఓడ ఎక్కాడు. రాజకీయోద్దేశంతో వెళ్ళడం లేదని అతడు చెప్పాడు. గాని పత్రికా విలేఖరులతో అతడనిన ఈక్రింది వాక్యాలు చదివితే, ఫెడరేషను విషయమై రాజీ సంభాషణలు జరపడానికే వెళ్లుతున్నాడని ఊహింపవచ్చు. "స్వపరిపాలనగల రాష్ట్రాలకూ, నేడు మనం చూచే కేంద్రప్రభుత్వంవంటి ప్రభుత్వానికీ పొత్తు కుదరడంలేదు....నిజమైన స్వపరిపాలన మనకు కావాలి—దాన్ని యేపేరుతో పిలిచినా సరే."

సత్యమూర్తి —అతివాదులు

సత్యమూర్తి మద్రాసులో ఉపన్యాసమిస్తూ, అతివాదులతో పోరాడాలని విశ్వసించేవారిలో తానొకడననీ, ఆపోరాటంయొక్కఫలితం ఏవిధంగాఉన్నా తనకు లెక్కలేదనీ పలికాడు. ఔను. నిజమే. బ్రిటిష్ ప్రభుత్వముతో పోరాడడం చేతకానివారికి తమతోటి కాంగ్రెసువాదులతో పోరాడడం అంటే సరదా ఎక్కువౌతోంది. ఇక దేశం, ప్రజలు, ఏమవుతారో వీరికేమి పట్టింది?

★ రష్యన్ కథ

దిగంబర విగ్రహాలు

కథకుడు: అలెగ్జాండర్ యకోలీవ్.

ఆర్లోవ్ జమీందారుగారి ఎస్టేటులో అంతా పోగుచేస్తే రెండు గ్రామాలు, ఏడు శివార్లు వుంటాయి. కాని, ఆయకట్టుమాత్రం చాలా పెద్దది. లక్ష ఇరవైవేల యకరాలభూమి. ప్రొద్దుటినుంచి సాయంకాలం వరకు ప్రయాణం చేస్తే తోవపొడుగునా, కనుచూపుమేరలో ఫలానాభాగం ఎవరిదని అడిగినా సరే అంతా "జమీందారుగారిదే"నని సమాధానం వస్తుంది. అంతపెద్ద జమిందారు.

విప్లవం జరిగిన కొత్తరోజుల్లో, జమిందారీ ఆస్తినంతనీ పంచుకోవలని వచ్చినప్పుడు ఆ ఎస్టేటు గ్రామాల్లో ఏమారుమూల చూచినా, ఆగ్రహావేశాలు ప్రత్యక్షమయాయి. ఆరెండు గ్రామాల, ఏడుశివార్ల ప్రజలు కొట్టుకునేటంత వరకు వచ్చింది.

"జమిందారు మావాడు. అందుచేత ఈ జమిందారీని వాటాలుపంచేపని మేముచెయ్యాలి" అన్నారు షిహానా గ్రామప్రజలు.

"అల్లాకాదు, ఈ జమిందారు క్రింద మేము ఎంతకాలం నుంచో పడివున్నాం. అందుచేత ఇదంతా పంచేపని మేమేచెయ్యాలి" అన్నారు క్లచ్ గ్రామవాసులంతాను.

"అయితే మా సంగతేమిట"ని లేచారు శివార్లవారు, అంతా ఎవరిహక్కుల కోసం వారు నిలబడతామన్నారు.

వ్యవహారం శృతిమించేలాగుంది. ఇంతలో క్లచ్ వాళ్ళల్లోంచి తెలివిగలవాడొకడు ముందుకు వచ్చాడు. "దీనికోసం మనమంతా కొట్టుకు చావడమెందుకు? ఒక్కపనిచేస్తే సరిపోతుంది. దీనినంతని సమిష్టిగా పంచుకుందాం"అన్నాడు.

"సమిష్టిగా అంటే ఎల్లాగ?" అని ప్రశ్నించారు వారు.

"ఎల్లాగేమిటి? ఈ విప్లవంలో మనలో ప్రతివాడూ పాటుపడ్డ వాడేకదా? ఆదేవిధంగా పంచుకుందాం." అని వాళ్ళందరికీ, ఆ జమీందారీ ఆస్తిని సోదరభావంతో పంచుకునేందుకు ఒప్పించాడు. మొత్తము జనాదానంతనీ లెక్కబెట్టి ఇరవైరెండు పంక్తులుగా నిలబెట్టారు. వస్తు సామాగ్రినంతనీ ఇరవైరెండు భాగాలుచొప్పున విడదీయడం ప్రారంభించారు. కుర్చీలు. పరుపులు—ఇరవైరెండు భాగాలు; కుండా, మండా ఇరవైరెండు భాగాలు; దూడదుడికి అంతా ఇరవైరెండు భాగాలు; కిటికీలకుండే అద్దాలన్నీ వూడబెరికారు. అవికూడా సరిగ్గా ఇరవైరెండు భాగాలుగా విడదీశారు. సైమన్, క్లచ్ గ్రామములో గాజుపని చేసేవాడు, తన వజ్రపుపొడితో అద్దాలనన్నిటిని కోసి ఒక్కముక్క చెదిరిపోకుండా అతిన్యాయంగా ఇరవైరెండు భాగాలుగా చేశాడు. ఇంటిపైకప్పు, కిటికీలు కూడా వూడదీయబడ్డాయి, ఇనపముక్కలూ దూలాలూ అన్నీ ఇరవైరెండు భాగాలుగా చేయబడ్డాయి, జమిందారుగారి భవనమంతా, రోడ్డు ప్రక్కన పడివున్న గుర్రపు పుర్రెలాగ బొత్తలుపడ్డ కళ్ళతో మనకేసి దీనంగా చూస్తున్నట్లుగాఉంది.

ఆడవాళ్ళు, రైతులు, ఆ పాడుపడిన గోడల చుట్టూ తిరుగుతూ ఇరవైరెండు భాగాలుగా చేయడానికి ఇంకా ఏమైనా దొరుకుతాయేమోనని వెదుకుతున్నారు, ఎక్కడా ఏమీ కనబడలేదు. లోపలగా ఉండే ఒక గదిలో మాత్రం గోడలమీద కొన్ని బొమ్మ లున్నాయి. ఆ గదిలో మధ్యగా ఒక కర్ర 'స్టాండ్' మీద అందమైన చైనాపాత్ర (VASE) ఒకటి చక్కగా అమర్చబడి వుంది. ఇదిగాక రెండుమూలల్లో రెండు తెల్లని శిలా విగ్రహాలు—ఒకటి పురుష విగ్రహం, రెండోది స్త్రీ విగ్రహం—కూడా ఉన్నాయి. ప్రతి అవయవం మరుగు లేకుండా చెక్కబడి వున్న ఆ దిగంబర విగ్రహాలకు ఇంత గుడ్డపీలిక చుట్టాలనే జ్ఞానమే లేకపోయింది. వాటిని తెచ్చిపెట్టుకున్న వారలకి, మొదట్లో, జన సమూహం ఈ గదిచుట్టూ వింతగా మూగేటప్పుడు, లోపలికి వెళ్ళడానికంతా సిగ్గుపడేవారు. ముఖ్యంగా స్త్రీలు మరీని.

భాగాలు పంచుకొనేటప్పుడు న్యాయం చెప్పిన, స్టీఫెన్ మైకేలిచ్, అక్కడికి వచ్చే స్త్రీలని, పిల్లలని, "ఆ గదిలో దిగంబర విగ్రహాలున్నాయి. ఎవరూ వెళ్ళకండి" అని హెచ్చరించాడు.

కాని కొందరు కొంటెవాళ్ళుమాత్రం వచ్చిన వాళ్ళందరితోను "వెళ్లి చూడండి, దీనంతటిలోకి మజా అంతా ఇక్కడే వుంది" అని మెల్లి మెల్లిగా కూస్తూ వుండేవారు.

కొత్త రోజుల్లో ఎవరూ ఆగది వైపుకు వెళ్లేవారుకాదు. కొందరు రైతులు, కుర్రాళ్లు మాత్రం తొంగి చూచివచ్చి పెద్దా నవ్వుతో 'అరె! అరె. చూడు! చూడు! వట్టి దిగంబర విగ్రహాలురా!' అని అరుస్తూ వుండేవారు. తరువాత ఆడవాళ్ళుకూడా మెల్లి మెల్లిగా వెళ్లి తొంగి చూచి, సిగ్గుపడేవారు, అసహ్యంతో కళ్ల మూసుకొనేవారు. చీత్కారాలు చేసేవారు కాని కొంతకాలమయ్యేసరికి ఈ వికారాలన్నీ పోయాయి. క్రమక్రమంగా అలవాటు పడిపోయారు. పంచుకోడానికి ఇంకా యేమైనా మిగిలాయేమోనని వెళ్లి పరీక్షచేస్తూండేవారు. ఈ విగ్రహాలు, చైనా పాత్ర, గోడలమీద వేళ్ళాడే కాన్వాసుగుడ్డలమీది బొమ్మలు, తప్ప వారికేమీ కనబడేవి కావు.

వాటాలు పంచడం పూర్తి అయిపోయేవరకు మన స్టీఫెన్ ఆ భవనం దగ్గరే వుండేవాడు. తిండికూడా ఇక్కడికే తెప్పించుకుని తినేవాడు. తలుపులులేని కిటికీల్లోంచి ఈదరగాలి రివ్వురివ్వుమని కొడుతూ వుండేది. ఐనా కదిలేవాడు కాదు. అంతా సోదరన్యాయంతో జరిపించేవాడు. ఈ నాలుగురోజులూ షిహానా గ్రామాని కతడే పెత్తనదారై పోయాడు.

★

స్టీఫెన్ తండ్రి గ్రాండాడ్ హయాకు నూట అయిదు సంవత్సరాల వయస్సు. స్టీఫెన్ జమీందారీ భవనం వద్ద వున్నన్నాళ్ళు హయాకి ఏమీ తోచేదికాదు. కొడుక్కి భోజనం తీసుకు వెళ్లేవారందరిచేత ప్రతిరోజూ కబురు పంపుతూ వుండేవాడు. ఒకమాటు రమ్మని. స్టీఫెన్ ఈ ముసలాడు పంపే కబుర్లకు లెక్క చేసేవాడుకాదు. "నాకిప్పుడు తీరికలేదు. తర్వాత వస్తానులే" అని సమాధానంచెప్పేస్తూండేవాడు. చివరకి ఒకవారం రోజులు గడిచాక స్టీఫెన్ యింటికి బయలుదేరాడు. గుర్రం దిగీ దిగగానే భార్య దౌనా ఎదురువచ్చి, "దాదాను ముందు చూచి రండి నిద్రాహారాలు మానివేసి మీకోసం పలవరించి పోతున్నారు" అంది. స్టీఫెన్ గబగబా తండ్రి వుండే గదిలోకి వెళ్లాడు. తెల్లటి దుస్తులు ధరించి వున్న ఆ పండు వృద్ధు, కొడుకును చూడగానే చేటంత మొగంచేసుకుని వచ్చి కౌగలించుకున్నాడు. కాంతి లేని అతని గాజుకళ్ళల్లో ఏదో ఆశాలత మెరిసింది. కొడుకుతో మెల్లిగా అన్నాడు. "ఆ ...చైనా పాత్ర ....దానిని చూడాలని వుంది నాకు"

"ఏ పాత్ర?"అన్నాడు స్టీఫెన్ ఆశ్చర్యంతో.

"అది! జమీందారు భవనంలో వుంది, ఆ అందమైన పాత్ర. దానిని నేను చూడాలి. నన్నక్కడికి తీసుకెళ్ళు" అన్నాడు ముసలాడు.

"పాత్రాలేదు, గీత్రాలేదు. ఇప్పుడంతదూరం ఎల్లావెడతావు?" అని కసురుకున్నాడు. స్టీఫెన్ ముసలాడు విసుగుతో చేతులు అటూ ఇటూ విసురుకున్నాడు, తల బాదుకున్నాడు. "దానిని జార్ ప్రభువు మన జమీందారుకి బహుమతిగా పంపాడు. పీటర్సుబర్గునుంచి, దాన్ని ట్రొయికా (రష్యన్లు ఉపయోగించే మూడు గుర్రాలబండి) మీద తెచ్చారు. ఎంతో అందమైన మొహమల్ గుడ్డలతో కప్పివుంచారు దానిని. నాకు బాగా జ్ఞాపకం వుంది. అప్పుడు మూడు రోజులు రైతులందరూ పండగ చేసుకొన్నారు కూడాను నే నిప్పుడు దాన్ని చూడాలి." అంటూ గొణుక్కున్నాడు. ముసలాడి అవస్థంతా చూస్తే స్టీఫెన్‌కు నవ్వు వచ్చింది. "సరేలే! అయితే రేపు వెళ్లి చూద్దువుగాని లే" అన్నాడు.

మర్నాడు, తాత బండి కట్టించుకొని ఆభవనంలోవున్న చైనా పాత్రను చూడడానికి వెడుతున్నాడంటే నవ్వని గ్రామస్థుడులేడు. ఆరెండు గ్రామాలు ఏడు శివార్లు అంతావచ్చి భవనము దగ్గర తాతకు ఘనమైన స్వాగతమిచ్చారు. తాతని బండిలోంచి దింపి, ఇద్దరు మనుష్యులు పట్టుకుని నడిపించి ఆగదిలోకి తీసుకెళ్ళారు. చైనా పాత్రముందు నిలబెట్టారు. హయా, నూట అయిదేళ్ల బ్రతికాడన్నమాటేగాని ఆభవనంలో ఎప్పుడూ అడుగుపెట్టి ఎరగడు. నేడతనికా అదృష్టం వచ్చింది. చేతికర్ర నాధారము చేసుకు నిలబడి, తేనెరంగు సోగకళ్ళతో తదేక దృష్టితో చూస్తున్నాడా పాత్రని. దగ్గరున్న వాళ్ళల్లో కొందరడిగారు తాతని, "ఇదేనా ఆచైనా పాత్ర?" అని. కొందరు తాతవైఖరి చూచి చప్పట్లుకొట్టి ఈలలువేశారు. మరి కొందరు తాతకున్న పట్టుదలకి, ఒక్కవిషయం కూడా వదలకుండా తెలుసుకోవాలనే కుతూహలానికి మెచ్చుకున్నారు. తాతమాత్రము దృష్టిని మరల్చకుండా అలాగే చూస్తూ నిలబడ్డాడు చూసిచూసి చివరకి నన్నగా "ఇదే, ఇదే, అచ్చంగా ఇదే" అన్నాడు. వుండి వుండి తాత ఇల్లాఅనగానే అక్కడి వాళ్ళంతా పక్కుమని నవ్వేశారు.

"జార్ మన జమిందారుకి దీనిని బహుమతి ఇచ్చినప్పుడు, మూడు రోజులు పండగ చేసుకున్నారు, సారాయి తెగతాగారు—సారాయి" అన్నాడు తాత బోసినోరు చప్పరిస్తూను.

"అయితే, తాతా! జార్ మన జమిందారుకి దీనిని ఎందుకిచ్చాడు?" అని తాత చెవులో ప్రశ్నించాడొక రైతు.

"మన జమిందారు అప్పుడు, చైనావాళ్ళతోనో, ఆఫ్రికావాళ్ళతోనో—నాకు సరిగ్గా జ్ఞాపకంలేదు—సంధి కుదుర్చుకు వచ్చాట్ట! అందుకని దీన్ని ఇచ్చారు. పీటర్సుబర్గు నుంచి ట్రొయికా మీద, ఒక అందమైన ఆడదాన్ని తెచ్చినట్లు తెచ్చారు దీన్ని" అన్నాడు తాత.

"అప్పుడు వాళ్లు తాగింది సారాయికాదు. మన నెత్తురు, కాదా తాతా!" అన్నాడింకొకడు.

"ఈ పాత్రకేంగాని, అవతల ఇంకా చిత్రమైన బొమ్మలున్నాయి చూశావా తాతా!" అన్నాడొకడు కొంటెగా.

"ఒరే! ఒరే! తాతకి అవిగ్రహాలు చూపెట్టండిరా!" అని అందిచ్చాడింకొకడు. తాతని స్త్రీ విగ్రహం దగ్గరకి తీసుకెళ్లారు. తాత రెప్ప వాల్చకుండా తదేకదృష్టితో ఆ విగ్రహాన్ని ఆపాదమస్తకం అతినిశ్శబ్దముగా పరీక్షించి చూశాడు. తాత అవిగ్రహంకేసి చూసేటప్పుడు చుట్టూవున్న వాళ్ళలో బయలుదేరిన గుసగుసలకి అంతులేదు. అవిగ్రహాన్ని చూసి తాత ఆశ్చర్యపడిపోయాడు. ఒక మాటు అటు ఇటు చూసి మళ్లీ దానికేసే చూడడం సాగించాడు. అసహ్యంతో వుమ్మివేశాడు. అక్కడ మూగినవాళ్ళంతా చేసినగోల ఇంతా అంతాకాదు. ఈవిగ్రహాల్ని చైనాపాత్రని, మన తాతకి బహుమతిగా ఇచ్చేద్దామంటే ఇచ్చేద్దామనుకున్నారు వాళ్లంతాను. కావలిస్తే తాత ఇంటికి వీటిని మనమే జేరవేసిపెడదామన్నారు. తాత బండి వెనకాల ఇవన్నీ వేసుకుని ఈ పరివారమంతా కోలాహలంగా బయలుదేరింది. స్టీఫెన్ వారి నీప్రయత్నం నుంచి మాన్పించడానికి ఎంతో ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది.

స్టీఫెన్ భార్య దౌనా కీవార్త తెలిసింది. చైనా పాత్రని తెస్తే తెచ్చారు. విగ్రహాల్ని తీసుకురావడం ఆమె కెంతమాత్రం ఇష్టంలేదు. కోపంతో గేటుకు తాళంపెట్టి, ఒక చేత్తో కర్ర పుచ్చుకుని ఈ సమూహానికి ఎదురు వచ్చింది.

"ఏమిటి మీరు చేసే పని? మా ఇంటికి అపఖ్యాతి తెచ్చి పెడతారా? నా యింటిలో చిన్న పిల్లలు, పెళ్లి కావలసిన ఆడపిల్లలు చాలామంది వున్నారు. ఈ దిగంబర విగ్రహాలు మా యింటిలో పెట్టడానికి వీల్లేదు" అని గోల చేయడం ప్రారంభించింది.

"నీవు ఎంత గోల చేసినా ఏమీ లాభంలేదు! కమ్యూన్ అల్లా నిర్ణయించింద"ని కేకలువేశారు జనం.

దౌనా అంతటితో వూరుకోలేదు. చేతిలో వున్న కర్రని పైకెత్తి, రొప్పుకుంటూ ఆ విగ్రహాలున్న బండిదగ్గరకు వెళ్లింది. వాటిని చితగగొట్టేస్తానంది. ఇదంతా చూస్తూన్న స్టీఫెన్‌కు ఏమీ తోచింది కాదు. ఆమె చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు. ఆమె కళ్లల్లోకి తన కళ్లుపెట్టి తీక్షణంగా చూసాడు. "ఏదైనా చెయ్యదలచుకుంటే తరువాత చూద్దాంలే. ఇప్పుడుమాత్రం ఏమీ మాట్లాడకు" అని వారించబోయాడు.

"నా కిదేమీ అర్థం కావడంలేదు. వూళ్లో వాళ్లందరికంటె మనం తీసిపోయామా? ఈ అవమానం మనకే ఎందుకుచెయ్యాలి వీళ్లంతాను?" గట్టిగా అరవడం ప్రారంభించింది దౌనా. స్టీఫెన్‌కు చాలా కోపం వచ్చింది. "నోరుముయ్యి" అని గద్దించాడు. మెల్లిగా గేటు తెరువబడింది.

(మిగతా 16 వ పేజీ చూ)

ముల్కరాజ్ ఆనంద్ — అతని రచనలు



ఇసడోర్ ష్నీడెర్

[ష్నీడెర్, అమెరికానుండి వెళ్ళగొట్టబడింది. ఇపుడు రష్యాలో ఉంటున్నది. వివిధ యూరప్ సాహిత్యాలలో నిర్మాణశక్తికి దోహద మిచ్చింది. ముల్కరాజ ఆనంద్‌పై ఈమె వ్రాసిన వ్యాసం, "ఇంటర్నేషనల్ లిటరేచర్" ప్రత్యేక సంచికనుండి గ్రహింపబడింది. ఈపత్రికకు ప్రపంచమందలి ప్రఖ్యాత ఫేసిస్టు వ్యతిరేక—రచయితలంతా వ్రాస్తారు. ఈమె ఈ పత్రికకు (ఇంగ్లీషు ఎడిషన్) సంపాదకురాలు.]

యాత్ర చేయడానికి వచ్చిన అనేకమంది, జార్ ప్రభువుల నాటి రష్యాను గురించి ఇలా వ్రాశారు. "రష్యా ప్రజలు విపరీతమైన మూఢ విశ్వాసాలు గలవారు. అజ్ఞానం, అవిద్య—ఇవే వారి యదృష్టం." ఈ యజ్ఞానమే, తామెంత దుస్థితిలోనున్నదీ, ఎంత సౌఖ్య విహీనంగా ఉన్నదీ గుర్తింపకుండా చేసిందని ఈ వ్రాయసగాండ్ర ఉద్దేశ్యం. అందుచేత, లక్షాధికారులకు, రాజాధిరాజులకు ఎంత ప్రయత్నించినా అలవికాని "సంతృప్తి" రష్యన్ ప్రజలకుండటం అదృష్టమట!

ఇండియా, చైనా మొదలగు రాజ్యాల గురించి, వలస దేశాల గురించి బూర్జువా రచయితలు ఇలాంటి వ్రాతలే వ్రాశారు. ఈ దేశాల గురించి ఇలాంటి అబద్ధాలనే ప్రచారం గావించారు. ఉదాహరణకు బెట్రాండ్ రస్సెల్, లిబరల్‌గా ఉన్న కాలంలో, చైనా ప్రజల గురించి చెబుతూ "సంతృప్తితో" బ్రదుకుతారని వ్రాశాడు. వాస్తవంగా చైనా మానవుని జీవిత పరిమాణము 30 ఏండ్లు—స్త్రీ జీవిత పరిమాణం 20 ఏండ్లు—అప్పటికే ముసలివాళ్లు. పిల్లలు 5 ఏండ్ల ప్రాయిము నుండీ ఫ్యాక్టరీలలో పని చేస్తారు. దక్షిణ అమెరికాలోని నీగ్రో బానిసత్వాన్ని గురించి కూడా, నీగ్రోలలో "సంతృప్తి" ఉందంటూ వ్రాశారు.

ఇండియాను కూడా అదేవిధముగా 'అర్థం' చేసికొన్నారు. కాని హిందూదేశాన్ని గురించి వ్రాసినవారు గాని, వ్రాస్తున్నవారు గాని "సంతృప్తి" అనరు. కాని "నమ్రత" (హ్యూమిలిటీ) అని వ్రాస్తారు. 'ఆనందం' అని వ్రాయరు గాని "ఉదాసీనత" (మిస్టిక్ సైలెన్సు)ను పొగడుతారు.

హిందూదేశ రచయితల రచనలు—ఇంగ్లీషులోకి అనువదింపబడినవి కూడా హిందూదేశ వాస్తవిక జీవితాన్ని చూపెట్టవు. పాశ్చాత్యులు పొగడుచున్న "వేదాంత" (స్పిరిట్యులిజం) ప్రతిభను తగ్గిపోకుండా నిలబెట్ట ప్రయత్నించుతారు.

వాళ్లు మతసంబంధమై పద్యాలను అనువదించారు. హిందూదేశ కళలోని వేదాంతాన్ని (స్పిరిట్యుయాలిటీ) గురించి వ్రాశారు. విదేశా వాసనలతో నింపారు. కాని యదార్థాన్ని చిత్రించలేదు.

ముల్కరాజ్ ప్రత్యేకత

కాబట్టి, ముల్కరాజ ఆనంద్ రాకలో ఇపుడు ఒక ప్రత్యేకత ఉంది. అతడు రియలిస్టు (వాస్తవికత్వవాది) చారిత్రకంగాను, సాహిత్యంలోను, అతని రాక ఒక మార్పు తెచ్చింది. గాంధిగారి సహాయ నిరాకరణంనుండి, విప్లవ జాతీయతకు రాజకీయాల్లో ఇండియాలో ఎలా మార్పు వచ్చిందో, అలాగే, ముల్కరాజ ఆనంద పుస్తకాలు, సాహిత్యంలో ప్రభుసేవనుండి మరో ప్రపంచానికి—వాస్తవికతకు, మార్పును కొనితెచ్చాయి. ఆనంద పుస్తకాలలో, హిందూదేశ ప్రజా జీవితాన్ని చిత్రించినంత తేటతెల్లంగా, చిత్రించిన పుస్తకం ఇంతవరకు ఇంగ్లీషులో రాలేదు.

ఈ పుస్తకాలలో స్వాములూ, మహాత్ములూ, ఎవరూ కన్పించరు. ఇక్కడ బాధలంటే అక్ష్య పెట్టని—తప్పని సరి గనుక—బీద రైతుల గురించి ఉంటుంది. దరిద్రమంటే ఆ అలక్ష్యభావం, యోగాభ్యాసం సహాయం చేయడం వల్ల కాదు. న్యూజిలెండు పూల పరిమళాన్ని బొంబాయి రోడ్ల ప్రక్కన కార్మికులు ఆనందించడము వల్లకాదు—నిజానికి బొంబాయి కార్మిక ప్రదేశాలలోనికుళ్ల వాసనతో గడ గడ లాడి చచ్చిపోతున్నారు కార్మికులు.

"రెండాకులు—ఒక మొగ్గ" అనే గ్రంథం రచయిత కళా వృద్ధిని తెలియజేస్తుంది, ఈ పుస్తకంలో, శైలి వృద్ధి అయింది. ఒక భాగాని కొక భాగం చక్కగా సంబంధము ఉంది. పాత్రలు బాగా పోషించబడ్డాయి.

'కూలీ' అనే గ్రంథము, ఇంకా చాలా బాగాను, తీక్షణంగాను, తేటతెల్లంగాను హిందూదేశ జీవితము యొక్క వివిధ దశలను విశదీకరించింది. ఎందుకనంటే దానిలోని పాత్రలన్నీ హిందూ దేశస్థులవి. "రెండాకులు—ఒక మొగ్గ"లో చాలా ఇంగ్లీసు వారివి.

"కూలీ"లో నాయకుడు మను. ఒక అనాథుడు అతని రక్షణ బాధ్యత వదలిపోతుంటే సంతోషంతో అతవి అత్తగారు, ఒక పర్వత ప్రాంత గ్రామాన్నుండి ఒక పట్టణానికి అతన్ని—తన జీవితం తాను సంపాదించుకోగలడని—పంపుతుంది ఇక్కడే వాళ్ళ మామ బ్యాంకులో పోర్టర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఉద్యోగము ఇప్పించాడు, మను గుమాస్తాగారింట్లో నౌకరీగా పని చేస్తాడు. వాళ్ళ మామ బాదేవాడు. తన జీతము కూడా లాగేసేవాడు. ఇక ఆఫీసులో నీచముగాచూస్తూ, బాదుతూ ఉండేవారు. అన్యాయంగా, క్రూరంగా శిక్షకు గురియై, ఒకనాడు మను పారిపోతాడు. బిడ్డలు లేని దంపతులు ఇతన్ని పెంచుకొంటారు. వాళ్ళతోపాటు, కలిసి పని చేస్తుండేవాడు. పెంచుకొన్నవాని పేరు ప్రభ. అదే గ్రామమునుండి కూలి చేసుకోడానకి వచ్చాడు. కాని 'అదృష్టం' లభించింది. ఒక వర్తకములో భాగస్థుడయాడు. కాని ఇతని భాగస్థుడు ఇతన్ని మోసగించి నాశనం చేశాడు. దానివల్ల ప్రభునికి, రోగం వచ్చింది. అతని స్థితి చాలా దీనంగా ఉంటుంది. మను చేసేదిలేక విడిపోయాడు. 'వాచ్‌మన్'గా మొదట పని చేశాడు మను. తర్వాత బొంబాయి వెళ్ళి, ఒక పేపరుమిల్లులో పనికి కుదురుతాడు. ఇక్కడ ఒక కార్మిక సంఘములో చేరి ఉద్యోగము పోగొట్టుకొంటాడు. ఒక ఇంగ్లీషు ఉద్యోగస్థుని భార్య అతన్ని ఉంచుకుంటుంది నౌకరిగా. చిట్టచివరకు అతను ఒక రిక్షావాలా అవుతాడు. ఇక్కడ మను యువక జీవితం పడ్డ కష్టాలు: దెబ్బలు, ఆకలి, రోగం, కఠిన పరిశ్రమ, నిద్రలేని రాత్రిళ్లు గడపటం—ఇవన్నీ ఈ పుస్తకంలో వివరించబడ్డాయి. బ్రదికే శక్తి తగ్గిపోయింది. మను ఉమ్మిలో రక్తం పడసాగింది. బ్రదుకంతా కష్టభారం అవడంవలన—క్షయ రోగానికి—బీదలకు సర్వసామాన్యంగా కలిగే క్షయ రోగానికి—బలి అయ్యాడు.

బ్రదుకు దెరువు - వర్ణవ్యవస్థ

బ్రిటిషువారి రాక, వర్ణవ్యవస్థను ఎంత తలక్రిందులు చేసిందీ దీనిలో చూసినట్లు నేను మరే పుస్తకాలలోనూ చూడలేదు. జీవితమే పాత కులాలను నాశనము చేస్తున్నది. బ్రాహ్మణులు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారు. వాళ్ళ ఆచారాలను నిలబెట్టుకోడం ఆ పరిస్థితులలో ఎట్లా? కాని సాహిబ్ (ప్రభువు)లు అవమానించి, దోపిడీచేసి, హింసించుతున్నప్పుడు మరొక కులము బయలుదేరుతుంది. భారతీయులు గురి కాబడుతున్న హింసను, "స్కిటిల్స్" ఆటతో పోల్చవచ్చు, ఒక్కొక, దెబ్బకు పడిపోతున్న ప్రతి పిన్నూ ప్రక్కనున్నవాటిని కూడా పడేస్తుంట. అలాగే, ఇంగ్లీషు ఆఫీసర్లు, ఇండియన్ ఆఫీసర్ల యెడ అనాగరికముగా ప్రవర్తిస్తారు. వాళ్ళు తమ క్రిందవారిని అవమానపరుస్తారు. ఈ విధముగా పగతీర్చుకోవలసిన కాంక్షను ఇంకొకరిపై తీర్చుకొంటారు. ఈవిధముగా అవమాన పరంపరలు ఒక గొలుసులాగా తయారైనాయి. ఈ గొలుసులోని ప్రతి లింకూ మరొక కొత్త కులాన్ని సృష్టించింది. అన్ని లింకులలో అధమాధమమైనది 'కూలి'.

ఇంత చెప్పినప్పటికీ పుస్తకం మనకు విచారాన్ని కలుగజేయదు. విషాదకరమైన ఘోరాలెన్నో వర్ణించినా, దీనిలో హిందూదేశ కార్మికుని, ఉత్సాహం, అనుభూతి, ఆకర్షణ ఉన్నాయి. జీవిత పోషణ కోసం తాపత్రయపడే మను జీవితంలోను; ధనం సంపాదించి కూడా వర్తకునిగా అభివృద్ధి పొందలేని కూలీ ప్రభుని అమాయకత్వంలోను; ఏమీ పోట్లాడకుండా దోపిడిని, నిరంకుశ బాధను సహించ గల్గిన రతన్ అనే కూలీ ధైర్యంలోను; ఇంకా ఇతర పాత్రలలోను,—ఈ ప్రపంచ ప్రస్తుత అస్థిత్వంలోనే—గర్వింపదగ్గ సౌఖ్యాన్ని చూడగల్గుతాం. ఎప్పుడో ఒకప్పుడు ఈ ప్రపంచానికి విప్లవం విముక్తి తెస్తుంది.

బ్రిటిషువారి దోపిడి

"రెండాకులు, ఒక మొగ్గ" అనే నవల, హిందూదేశములో బ్రిటిషువారి దోపిడినీ, నిరంకుశ పరిపాలనా విధానాన్ని తెలియజేస్తుంది. తేయాకుతోటల్లో పనిచేయడానికి మోసగించి కొనిపోబడ్డ ఒక కూలీ కథ యిది. భర్త, భార్య, పిల్లలు, కుటుంబం అంతా కూలి చేయవలసి వచ్చింది. ఇచ్చట కూలి చేయడము అమానుష పరిశ్రమకు గురి కావడమే. కొరడాలతో దెబ్బలు పడాలి శిక్షక్రింద. 'వాచ్‌మన్' దగ్గర్నుంచి ప్రతివాడూ లంచానికి చేయి జాచేవాడే. వడ్డీ వ్యాపారస్థులు గద్దలలాగా విరుచుక పడతారు. ఇంగ్లీషువాళ్ళందరూ, భారతీయస్త్రీలను, యువతుల్ని తమ ఇష్టము వచ్చినట్లు ఉపయోగించుకోవచ్చునని తలుస్తారు. దానికి నల్లవాళ్లు అసమ్మతి చూపితే, వీరికివందలయిన ఇంగ్లీవాళ్లు భయాక్రాంతులయి, బాంబుల విమానాల కోసము టెలిగ్రాములిస్తారు. ఫలితము కూలీల నగ్న శరీరాలు చిత్రవధ గావించబడటం.

ఈ పుస్తకం కూలి జీవితాన్ని తీవ్రంగా, తేటతెల్లంగా, చక్కగా తెలియజేస్తుంది. ఆనంద్ ఇంగ్లీషువారిని కూడా వర్ణిస్తాడు. మేనేజరు అతి కఠినుడు. అట్టే తెలివితేటలు కలవాడుకాదు. అతని కొక అసిస్టెంటు ఉన్నాడు, వట్టి వ్యభిచారి. మానేజరు పదవి కాజేయాలని కనిపెట్టుకు కూర్చున్నాడు. అందుకోసం తేయాకు తోటలలో పనిచేస్తున్న కూలీలను విపరీతంగా బాధించుతాడు. అతని అమానుష చర్యలు తిరుగుబాటుకు కారణం; అయినా ఒక గౌరవనీయుడయిన (ఒక రకంగా) ఇంగ్లీషు డాక్టర్‌మీద పడుతుంది ఈ నేరం. ఆ డాక్టరు కోరిందల్లా తోటలో పరిశుద్ధమైన మంచినీళ్ళను సప్లయి చేయమని.

అతని కోరిక, డబ్బు ఖర్చవుతుందని నిరాకరించారు. వెనుకటి భావిలో నీళ్లు తోడటమే, కొత్త భావి త్రివ్వించడముకన్న చౌక. దీనికి ఏమీ చెల్లించనక్కరలేదు, జబ్బులతో నశిస్తున్న అతని పరిశ్రమాశక్తి నశించడము తప్ప. హిందూదేశస్థుల యెడ కాస్త మంచి అభిప్రాయము కల్గియుండటమువల్ల డాక్టర్ ఉద్యోగం పోతుంది. ఉద్యోగమే కాదు. మేనేజరు కూతురిప్రేమ కూడా పోగొట్టుకొనవలసి వస్తుంది; అతని అపాయకరమైన భావనలు తమ నిద్దర్శి నశింపజేస్తాయని భయమువల్ల, కూతురు డాక్టర్ని వదలి, తండ్రివద్ద "పవిత్రము"గా బ్రదుకుతుంది.

వలస వచ్చిన ఇంగ్లీషువారి వైఖరిని బయటపెట్టుతూ, వ్రాసిన పుటలు ఈ పుస్తకంలో అద్భుతమైనవి అనేకమున్నాయి. దోపిడిచేసేవారి మనస్తత్వం బాగా తీసుకువచ్చాడు. పరిశీలనలో సూక్ష్మత మహా ఆశ్చర్యాన్ని కల్గించుతుంది. ఇందులోని పాత్రలు కొంతవరకు 'సూపర్ ఫిషియల్'గా ఉన్నా, హిందూదేశపు దోపిడిని చిత్రించడంలో తీక్షణంగాను, విశదంగాను, ఉండటంవల్ల, ఈ గ్రంథము చాల విలువయైనది.

"కూలి"; "రెండాకులు, ఒక మొగ్గ"—వీటికి ముందు వ్రాసిన "అస్పృశ్యుడు", హిందూ దేశపు జీవితాన్ని, ఇతర పుస్తకాలన్నిటికంటె విశదీకరించాయి. "మంగలి వాళ్ళ సంఘం" అనే కథలోవలె ('న్యూ రైటింగు' అనే కథల సంపుటిలో ఆనంద్ వ్రాశాడు.) ముందు వ్రాసే కథలు వర్గ కలహాన్ని చిత్రించుతాయని ఆశిస్తాను. [ఈ మధ్యనే ముల్కరాజ్ అనంద్‌గారి "విలేజ్" (గ్రామం), అనే నవల "యం. ఏ. మరణానికి విచారం" అనే పెద్ద కథా ప్రకటించబడినాయి.

పత్రికల అలవాట్లను గురించి వ్రాస్తూ

"గాంధీగారికే వ్యతిరేకముగా వ్రాయడం అలవాటు నవశక్తికి."

అని వ్రాసింది ఆనందవాణి (జూన్ 25).

ఈ జాడ్యము మా ఒక్కరికేమోనని గాభరాపడ్డాం. కాని గాంధీ భక్తులు 'గరిమెళ్ళవారి' సంయుక్త సంపాదకత్వముతో వెలువడే ఆనందవాణి అదే సంచికలో ఈ క్రింది వాక్యాలు కన్పించాయి.

★

"తేనెలోనుంచి ఈగను తీసి పారవేసినట్లు త్రిపురీ కాంగ్రెసువారు కాంగ్రెస్ ప్రెసిడెంటును ఏకేసి, తర్వాత కలకత్తాలో రాజీనామా యిచ్చేదాకా కచ్చలో కందులు వేగించినారు. అన్నీ ఉండి కూడ (సుభాసుకు) అల్లుముండమోయవలసి వచ్చిందంటే అది విధివ్రాత అయి యైనను ఉండవలెను లేదా గాంధి మహాత్ముని నామ మహాత్మ్యమైనను అయి ఉండవలెను.

★

"అధికార పిపాసులు యెన్ని బాధలు, యెట్టి అపకీర్తులైనా పడతారు కాని చేజిక్కిన అధికారమును జారవిడుచుకోరు.... ...ఇది సాధారణముగా అధికార పిపాసిత్వమును గురించి చెప్పినమాట కాని మన కాంగ్రెసు హైకమేండువారికి చెల్లదు. వారు కేవలం భారతీయుల మోక్షము కొరకే, సర్వము గాంధి మహాత్ముని ఆజ్ఞల ప్రకారమో, అతని సమ్మతిని తప్పక సంపాదించగల మను ధైర్యము ప్రకారమో చేయుచుందురు."

★

"నాన్‌కోపరేషన్, సాల్టు సత్యాగ్రహం సివిల్ డిసోబీడియన్సు, ఈ మొదలయినవన్నీ బ్రిటిషు ప్రభుత్వమును ఈ దేశంనుండి స్వస్తి చెప్పి పంపించుటకై ఇప్పటి హైకమేండు నాయకులు ప్రారంభించిన తీవ్ర విప్లవములా?

అదంతా ఒక తమాషాక్రింద కనుసైగ (Gesture) వలె చిన్న చెయ్యిలేని చెయ్యి ముట్టు సరసం చేశారు."

★

"వ్రక్క (భగ్నచేయడం) వర్క (ఆమలు పఱచడము) అయింది........

కనుక మన కాంగ్రెసు వెనుక నడకలను ప్రారంభించడంలో ఆశ్చర్యంలేదు. అయినా మహాత్ముని నాయకత్వమున ఏ నడకలయినా వానినే తీవ్ర గమనమంటారు తక్కిన హైకమాండువారు. సుభాసు కాస్త పరిగెత్తుదామంటే అతనికి విప్లవవాది, కాంగ్రెసు విరోధి మొదలగు నామకరణములు చేస్తారు."

[గీతలు, బొల్లెట్లు మావి—న. సం.]

తప్పటడుగులు - వెక్కిరింతలు

★

కాబట్టి ఆనందవాణికీ ఇది అంటుకొన్న దన్నమాట. అయితే ఈ జబ్బు ఆనందవాణికి 'క్రానిక్' గాదు. అయినా జర్నలిజంలో ఇలాంటి "దుష్టాంగాల్ని" ఖండించడానికి ఒక డాక్టర్ని (అనుభవజ్ఞులైన బందరు డాక్టరయితే మరీ మంచిది) సిఫార్సు చేయమని కృష్ణా పత్రికకు మా విజ్ఞప్తి.

★ ★ ★

క్రాంగ్రెసు నాయకత్వం అనే శీర్షికతో ఆంధ్ర పత్రిక ఇలా వ్రాసింది. (జూన్ 28)

"ఎంతవరకును, యంత్ర పరిశ్రమలను ప్రధానమైన వానిని ప్రభుత్వమే నడుపవలెనినిన జాలదు. గృహ పరిశ్రమ లభివృద్ధి కావలెను. అందులో ఖద్దరుకు ప్రాముఖ్య మీయవలెను. దానితో వచ్చెడి విప్లవము బ్రహ్మాండమైనదని రాడికల్ వాదులకు దెలియక పోవచ్చును.... ...నిర్మాణ కార్యక్రమము ననుసరించు నటుల జేసినప్పుడే ప్రతి భారతీయుని యందును విప్లవ మానస మేర్పడగలదు."

నిజమే! 'విప్లవ మానసం' ఏర్పడుతోందో లేదో నిరూపణకు గొల్లపూడి సీతారామశాస్త్రిగారి వినయాశ్రమానికి వెళ్ళండి. అక్కడ ప్రతి చెట్టుకూ చీటీకట్టి ఉంటుంది, ఆ చీటీలలోని భావమేమిటో ఒక మిత్రుడు చెప్పినది ఒకటి ఉదహరిస్తాను.

"ఓతాళ వృక్షమా! నీవు మట్టిదిని బ్రదుకుచున్నావు. వట్టి నీరమే గైకొనుచున్నావు. నీ నిష్కామ సేవ ఎంత మహత్తరమైనది! తినుటకు ఫలముల నిచ్చుచున్నావు, తలదాచుకొనుటకు ఆకుల నిచ్చుచున్నావు...." వగైరా వగైరా....

ఇలాంటి 'విప్లవ మానసం' ఏర్పడ్డాక విప్లవము మూడు రోజుల్లో రాదు మరి! అయినా మీకు దెలియక పోవచ్చును....

★ ★ ★

పునర్జన్మ మెత్తిన యువ మాస పత్రికలో ప్రార్థనా పద్యము ఒకటి ఉంది. (వ్రాసినాయన ఆశీస్సు రాయమంటే ప్రార్థన వ్రాశడట!)

"అన్నా! యువపత్రిక, నీ
*నిన్నానబె జన్మదినము, నే జూచుటకై
కన్నులంగజ తెరచుక యిటు
లున్నాడను నాకు మోక్షమున్నదో, లేదో!"

[* తొంబదితొమ్మిది.]

ఈ పద్యం చూశాక, ప్రార్థన, ఆశీస్సు, స్వాగత పద్యాలమీద మనస్సు పోయింది. పుస్తకాలు తిరగవేసాను. వేదాంతం సుబ్రహ్మణ్యంగారి కాంగ్రెసు శంఖారావములో, రాయ్‌కు ఇచ్చిన స్వాగత పద్యం ఇది.

"కష్టజీవిని జలగలయి పట్టినవారి
నేడిక నటికాల నేలరాయి
చిలుకపల్కుల చెంత పొలికేకలనువేసి
కూరులనువారి నోరుమూయి
మూడువెల్గుల ముందు మొత్తుకొనెడి కిర్స
నాక బుడ్లను నొల మూలద్రోయి
....
....నిర్వహింప
వోయి, మా స్వాగతము నంద వోయి రాయి"

★

దీనినే శాస్త్రిగారు ఈ క్రింది విధముగా యెందుకు 'ఎబ్రిడ్జ్' చేయకూడదా! అని అనిపించింది. ప్రతి చరణము చివర భాగాలను తీసికొని ఇలా వ్రాస్తే!

నేలరాయి
నోరుమూయి
మూలద్రోయి
వోయి,రాయి

★

ఈ శంఖారావములోనే సోషలిజము మీద మరొక పద్యం ఉంది. దానిలో ఒక చరణం ఇది.

"ధరణి కాపిలిస్టుల—తలను, దగుమ
గల్ల సోషలిస్టులె యీ జగద్ధితముగ,"

కత్తిరింపులు

ఈ తీర్మానం (ఆంధ్రరాష్ట్ర) మెదలకుండా ప్యాసయింది. వర్కింగు కమిటీ తటస్థత వహించింది. దీనిలో వర్కింగు కమిటీ (ఆంధ్రరాష్ట్ర సిద్ధికి) ఎలాంటి చర్యతీసుకోవాలో నిర్ధారణగాలేదు. కాని ఈ విషయంలో ఆంధ్ర సభ్యులకున్న ఆగ్రహంనుండి తప్పించుకోడానికి ఇది ఉపయోగపడింది.

(రాజకీయ విలేఖరి) టైమ్సు ఆఫ్ ఇండియా.

★ ★ ★

జడ్జి: ఏమయ్యా నీ జేబులో ఎవరో చెయ్యి పెడుతున్నట్లు నీకు తోచలా?

పరధ్యానపు పెద్ద మనిషి: తోచింట. కాని అది నా చెయ్యే అని అనుకున్నాను.

తిరువూరు తాలూకా రైతుల తిప్పలు

30-6-39 వ తేదీని శ్రీ కాట్రగడ్డ వెంకట నారాయణరావు, ఎం. ఎల్. ఎ. గారు, పేట బాపయ్యగారు, పొన్నలూరి రాధాకృష్ణమూర్తి గారు, తిరువూరు తాలూకా విస్సన్న పేటగ్రామం వెళ్ళి బహిరంగ సభ పెట్టినప్పుడు ఆగ్రామ రైతులు యీక్రింది యిబ్బందులను గూర్చి మొఱపెట్టుకున్నారు.

జమీందారీ బిల్లు వస్తున్నదనే భయంచేత జమీందార్లు అడవులు కొట్టించి రైతులకు పట్టాలిస్తున్నారు. రైతులచేఅనాదినుండి సాగు చేయబడుచున్న భూములనుఅక్రమంగాలాక్కొంటున్నారు. విస్సన్న పేట లోకల్‌ఫండ్ ఆసుపత్రి డాక్టరు గారైన ఆంజనేయులు నాయుడుగారు గ్రామ పార్టీలలో జోక్యం కలిగించుకొంటూ, ఎదురు పార్టీవారికి వైద్యసహాయం చేయక, డబ్బు తీసుకొని వైద్యంచేయుట, మొదలైన అక్రమాలు చేస్తున్నాడు. అద్దె నిమిత్తం బోర్డువద్ద డబ్బు తీసుకొని తానుహరించి, యింటి యజమానికి యిచ్చుటలేదు. ఈతడు అనేక సివిల్, క్రిమినల్ కేసులలో ముద్దాయికూడ. ఈ విషయాలను గురించి ప్రజలు జిల్లా మెడికల్ ఆఫీసరుకు, జిల్లాబోర్డు అధికారులకు, పిటీషన్లు పెట్టుకొని, డెప్యుటేషన్లు వెళ్ళినప్పటికి ప్రయోజనం కలుగలేదు.

సభ ముగిసిన తర్వాత, మాధవరం గ్రామ కాపురస్థుడైన వెలుగలేటి కోటయ్యగారిమీద గంపలగూడెం జమీందారుగారు ఏవిధముగా సంఘబహిష్కారం చేయించి యిబ్బంది పెట్టుచున్నదీ రైతులు తెలియజేశారు. జనార్దనపురం మొఖాసాదారు హరిజనుల భూముల నేవిధంగా లాక్కొనటకు ప్రయత్నిస్తున్నదీ వివరించి చెప్పారు. కొండపల్లి మొఖాసాదారుని కుమారుణ్ణి రైతులు కొట్టారని తప్పుడుకేసు పెట్టించి, రైతులచే 60 మైళ్ళ దూరంలోఉన్న బెజవాడ చుట్టూ తిప్పిస్తున్నారనికూడా తెలియజేశారు.

★ ★ ★

జూన్‌నెల 25 వ తేదీన కృష్ణాజిల్లా నూజవీడుతాలూకా బొమ్ములూరు ఖండ్రిక రైతులు అక్రమముగా జమీన్‌దారు భూమిలో ప్రవేశించారని 147, 447 సెక్షనుల క్రింద అరెస్టు చేయబడిన 11 గురికి 45 రూపాయలు జరిమానా గాని లేక 45 రోజుల శిక్షగాని అనుభవించవలసినదిగా నూజివీడు తాలూకా సబుమేజస్ట్రేటుగారు తీర్పుచెప్పిరి. తినుటకులేని రైతులు జరిమానాను చెల్లించలేక, శిక్షలు అనుభవించుచున్నారు.

రైతులు అనేక సంవత్సరములనుండి సాగు చేయుచున్న భూములయందుగల తమహక్కును ఈవిధముగా జమీన్‌దారు లాగుకొనుచున్నను కోర్టు న్యాయము కలిగించుటలేదు. కాంగ్రెసు మంత్రులు యీ పరిస్థితులను గుర్తించి రైతుల పొలాలు రైతులకిప్పించే యేర్పాట్లు శీఘ్రంగా చేయవలసి యున్నది.

★ ★ ★

కంది కుప్పం జమీందారీలో

పన్నుల భారాలు-పశువుల కడగండ్లు.

కామ్రేడ్ ఆర్. ఎం. రత్నంగారు యిలా వ్రాస్తున్నారు :—

ఈ ఎస్టేటులో సరాసరి 2 ఎకరములకన్న ఎక్కువ భూమి కలవారు అరుదు. మొత్తం ఎస్టేటులో పెద్ద రైతులు (50 ఎ భూమికలిగి, కొంతవ్యాపారము చేయు వారు) 100 మంది ఉంటారు. జమీందారుకు సుమారు 80 గ్రామాలు వరకుంటాయి. 100 కి 30 పాళ్ళు పల్లపు భూముల్లో వరిపైరు పెట్టారు. మెరకలో రాగి తప్ప మరి యేదీలేదు. పల్లపు భూమికి 30 మొదలు 35 రూపాయలు వరకు శిస్తువుంది. రాగి (మెరకపంట)కి రు 10-0-0 శిస్తు వుంది. జలాధారములు లేవు. చాలావరకు బావుల క్రింద పైరు అవుతూవుంటుంది. చెరువులు ఏమిన్ని లేనట్టే. శిస్తు వసూళ్ల నిర్బంధంగా జరుగుతూవున్నాయి. పండినా, ఎండినా శిస్తు తప్పదు. అసలు ఇచ్చటి రైతులకు 'రిమిషన్' అంటే కూడా తెలియదు.

ఇదివరకెల్ల అడివిలో పశువులువెళ్లి మేస్తుంటే అడిగేవారుకారు. కాని యీ సంవత్సరం నిర్బంధం ఎక్కువయింది. ఊరికి ఆను కొనే "రిజర్వు" అనే హద్దులు తీసుకొచ్చి పెట్టేసారు. నౌకర్ల నేర్పరచి, పశువులు హద్దుల దగ్గరకొస్తే చాలు 'బంది'కి తోలటానికి వెనుదీయరు. రైతులు యీ అవస్థలగురించి జమీందారుతో మొఱపెట్టుకొన్నారు. అయనగారు. 'అన్ రిజర్వు'లో మేపుకొమ్మంటారు. ఊరు చుట్టూ 'రిజర్వు' అయితే 'అన్ రిజర్వు' యేదీ? ఊరా? చివరకు పశువుల మేతకు కొంత వదలి రిజర్వుహద్దులు యేర్పరుచుకోమని రైతులు కోరుతున్నారు. జమీందారు అంగీకరించడం లేదు.

గ్రామల్లో రైతులకు కట్టబట్ట, సరియైన ఆహారము, కొంపపైన గడ్డికూడా లేక యున్నారు. ప్రకాశం బిల్లుకోసం చాతక పక్షుల్లాగ నోరు తెరుచుకొని ఎదురు చూస్తున్నారు ఎప్పుడు యీ జమీందార్ల బారి నుండి తప్పుకుందామా! అని.

★ ★ ★

ఉ॥ వి॥ జిల్లా రైతుసంఘ సాధారణ సమావేశము

పైసమావేశం కాళీబుగ్గ రహదారీ బంగళాలో 23-6-39 ని శ్రీ పుల్లెల శ్యామసుందరరావు గారి అధ్యక్షతను సమావేశమై యీ దిగువగల వారిని అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన, సహాయ కార్యదర్శులుగ యెన్నుకొనిరి.

శ్రీ పుల్లెల శ్యామసుందరరావుగారు, అధ్యక్షులు

శ్రీ బడే వెంకటరెడ్డినాయుడుగారు ఉపాధ్యక్షులు

శ్రీ మల్లిపెద్ది కృష్ణమూర్తిగారు ప్రధాన కార్యదర్శి

శ్రీ దుక్క సూర్యనారాయణరెడ్డి గారు,

శ్రీ శ్రీపాద వెంకట జగన్నాధరావుగారు. సహాయ కార్యదర్శులు.

వీరుగాక 14 గురు కార్యనిర్వాహక సభ్యులను యెన్నుకొనిరి.

తీర్మానాలు

1 ప్రకాశం రిపోర్టులో గల సిఫార్సుల ననుసరించి వెంటనే యీ ఆగష్టు శాసనసభా సమావేశంలో మద్రాసు ల్యాండు రివెన్యూచట్ట మునుప్రవేశపెట్టి జమీన్ రైతులకు తగిన రక్షణ యొసంగవలెనని యీ సంఘమువారు శ్రీ ప్రభుత్వంవారిని కోరుచున్నారు.

2. రైతాంగ ముద్రణాలయము "ప్రజావాణి" పత్రిక యింతవరకూ జిల్లారైతుసంఘ యాజమాన్యమున సాగుచుండెను. ఇదివరలో 14-7-38 తేదీని జరిగిన జిల్లారైతుసంఘ సభలో ముద్రణాలయము, పత్రికను వేరపరచుటకున్ను, లిమిటెడ్ కంపెనీగా రిజిష్టరు చేయుటకున్ను తీర్మానించి యుండిరి. కాని యింతవరకు డబ్బు లేక లిమిటెడ్ కంపెనీగా రిజిష్టరు చేయడము సాధ్యము కాలేదు. గనుక సొసైటీస్ రిజిష్టరేషన్ యాక్టుక్రిందగాని లేదా ఇండియన్ పార్టనర్ షిప్పు యాక్టు క్రిందగాని రిజిష్టరు చేయుటకు శ్యామసుందరరావుగారికి అధికారమివ్వడమైనది. రిజిష్ట్రేషన్ యెప్పుడు జరిగించినను యింతటినుండి ముద్రణాలయము, పత్రిక వేరు పర్చుటకు తీర్మానించడమైనది. గాన దాని యాస్తి అప్పులతో గాని, లాభనష్టములతోగాని జిల్లా రైతుసంఘమునకు ప్రసక్తి లేదు. ఈ కంపెనీలో యీ సంఘం తరపున యిద్దరు పెర్మనెంటు డైరెక్టరుల పేర్లు సూచించుటకు కార్యనిర్వాహకవర్గంవారికి అధికారమివ్వడమైనది.

3. 1348 వ ఫసలీలో జిల్లాలోగల జమీందారీ ప్రాంతములలో వర్ష లేమిచే పంట నష్టములు కలిగినవి. రైతులు శిస్తులు కట్టలేకుండా యున్నారు. గాన జమీందార్లు రిమిషను యిప్పించి రైతులను రక్షించవలసినదిగా యీ సంఘంవారు కోరుటకు తీర్మానించడమైనది.

4. పాత ఋణముల తీర్మానము, వ్యవసాయపు మదింపులు,ఇతర అవసరములకు రైతులకు టక్కావీ ఋణములు 20 సంవత్సరముల దీర్ఘవాయిదా విరివిగా యిప్పించవలెననియూ, ఒక్కొక్క తాలూకావారిగా 10 వేల రూపాయల చొప్పున చాలదనిన్నీ, అందుకు ఏర్పరచిన నిబంధనలను అమలు జరుపుటలో స్థానికాధికారులు అనేక అభ్యంతరములు కలిగించుచున్నారు. గాన రైతులకు అనుకూలముగా సుహృద్భావముతో అనుభవించేటట్టు ప్రభుత్వమువారు వెంటనే నిబంధనలు సవరన చేయవలసినదని యీ సంఘమువారు కోరుచున్నారు.

★ ★ ★

చిత్తూరు జిల్లాలో జాతీయవాంఛా తీర్మాన ప్రచారం

జూన్ 18 వ తేదీని కుప్పంలో డి. రామబ్రహ్మంగారి అధ్యక్షతక్రింద జరిగిన బహిరంగ సభలో చుండి జగన్నాధంగారు ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ, పరిస్థితులను గురించియు, త్రిపురీ కాంగ్రెసులో ప్యాసైన జాతీయవాంఛ తీర్మానాన్ని గురించియు, ఉపన్యసించారు. అరాత్రి 9 గంటలకు ఊరివెలుపల వరసఅనే వేడుక జరుగుచుండగా, బహిరంగ సభ యేర్పాటు చేయబడెను. సుమారు 2 వేల మంది తేదీని పుంగనూరులోను; 24 న ముత్తరైతులు అక్కడ ఉన్నారు. స్థానిక కాంగ్రెసు నాయకులు కూడా వచ్చిరి. చుండి జగన్నాధం ఆర్. యం. రత్నంగారలుపై విషయాలను గురించే ఉపన్యసించిరి.

19 వ తేదీని బెల్లిపల్లి అనే గ్రామంలో చుండి జగన్నాధం, ఆర్. యం. రత్నం, రామబ్రహ్మం, గారలు ఉపన్యసిస్తూ రైతులంతా కాంగ్రెసులోచేరి బలపరచవలసినదని హెచ్చరించిరి.

21 వ తేదీ సాయంత్రం తాలూకా కాంగ్రెస్ కమిటీవారి యాజమాన్యమున వలమనేరులోను, 22 వ తేదీని పెంగరకుంట గ్రామంలోను; 23 వ కూరు గ్రామాలలోను; 25 వ తేదీని వాయల్పాడులోను బహిరంగ సభలు జరిపిరి. వలమనేరు, పుంగనూరు, వాయల్పాడు తాలూకా కాంగ్రెస్ కమిటీ నాయకులు, ఆర్. యం. రత్నం వగైరా సోషలిస్టుపార్టీ సభ్యులు, కలిసి త్రిపురీ కాంగ్రెసులో ప్యాసయిన జాతీయవాంఛ, యుద్ధ ప్రతికూల తీర్మానాలను గురించి ప్రబోధము చేసిరి.

★ ★ ★

కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువశిస్తులు వసూలుచేయమని చెప్పినదా?

ఒక విలేఖరి యిలా వ్రాస్తున్నాడు :

మదనపల్లె తాలూకా మద్దినాయునిపల్లె గ్రామములో రైతులవద్ద శిస్తువసూళ్లు మిక్కిలి అక్రమముగా జరుగుచున్నవి. మూడు రూపాయల శిస్తుకు ఐదు రూపాయలు వసూలుచేసినారు. రశీదులు యిచ్చుటలేదు. రశీదులు ఇవ్వలేదేమని బీదరైతులు అడిగితే, రేపు యిస్తాము, యింటికి రా అని చెప్పుచున్నారు. నేటివరకు చాలమందికి రశీదులు యివ్వకుండా యున్నారు. జాస్తి వసూలు చేసినారే అని అడిగితే, కాంగ్రెస్ ప్రభుత్వం యిలా శిస్తు వేసింది, అని చెప్పుచున్నారు. ప్రభుత్వము రిమిషన్ ఇచ్చినా, గ్రామాధికార్లు మామూలు ప్రకారమె వసూలు చేయుచున్నారు బీద రైతులకు రీ పండుగా వంపిన పైకమంతా గ్రామాధికారులు తినివేసినారు. తమక్రింది గ్రామ ఉద్యోగులు యిలా చేయుచుండగా కాంగ్రెస్ ప్రభుత్వము తగిన శ్రద్ధ తీసుకోవాలి. తీసుకొన్న పైకమునకు రశీదులు సరిగా యిచ్చునట్లుగా చేయాలి. జాస్తి వసూలుచేసి మోసము చేయకుండా చూడాలి. లంచగొండి తనాన్ని పోగొట్టాలి. పైవిషయాలు జాస్తిగా యీ గ్రామాదులలో జరుగుచున్నవి. ఇట్టి అక్రమములు జరుగకుండా తగిన చర్య తీసుకొనవలెనని ప్రభుత్వమును కోరుచున్నాను.

> **జూలై 9**
>
> రైతు ఉద్యమంలో ఎరస్టుచేయబడి జైళ్ళలో మ్రగ్గుతున్న ఖైదీలను విడుదల చేయాలని, అధమం వారు రాజకీయ ఖైదీలుగా పరిగణించబడాలని కోరుచు జూలై 9 వ తేదీని దేశం అంతటా సభలు, ఊరేగింపులు జరపాలి.
>
> —అ॥ భా॥ రైతుసంఘ తీర్మానం.

వెంకటగిరి రైతుల భయంకర పరిస్థితులు

నీరులేక పైర్లు ఎండిపోయాయి-పశువులు చచ్చిపోతున్నాయి-రోజుకు ఒక పూట మాత్రమే తిండి!

కామ్రేడ్స్ జి. సి. కొండయ్య బి. శంకరయ్య

నెల్లూరుజిల్లా సోషలిస్టుపార్టీ వారు వెంకటగిరి జమీన్ గ్రామాల్లో ప్రచారం చేయుటకు ఒక దళాన్ని పంపిరి. యీదళంలో నేనూ, కామ్రేడ్ బి. శంకరయ్య (నెల్లూరు జిల్లా సోషలిస్టుపార్టీ సెక్రటరీ) బి. రామనాధం, చంగయ్యగార్లం 20 వ తేదీన బయలుదేరి, వెంకటగిరి టవున్‌లో ఒక బహిరంగసభ జరిపి, అచ్చటనుండి కాలినడకను వెంకటగిరి నాయుడుపేట తాలూకాలలో కొన్ని గ్రామాల్లో సభలు జరుపుతూ, యింకా యితర పల్లెలకు సాగిపోతున్నాము. మేము తిరిగిన పల్లెల్లో కండ్లారచూచిన దుర్భర బాధలను యిచ్చటవ్రాస్తా. 23 వ తేదీన వుదయం చిలమనూరు చూచి, మధ్యాన్నం 12 గంటలకు సంగవరం చేరేము. "ఎస్టేటు రైతుకిక యేముందిరాబాబు" అని పాడుకొంటూ, "జమీన్‌దారీ విధానం నశించాలి" అని రైతులు కేకలేస్తూ వూరులో ప్రవేశించాము. మాకేకలు ప్రొద్దస్తమానం కష్టించి చాలీచాలని పూరిగుడిసెల్లో నిద్రాణులైయున్న బీదరైతులచే పరుగులెత్తించాయి. పిచ్చి యెత్తినట్టు వెర్రి చూపులు చూస్తూ మావద్దకువచ్చారు. యెండిన పైరులకు రిమిషన్‌కావాలి, అని మేమన్నప్పుడు రైతుల సంతోషానికి మేరలేదు. రైతులూ మేమూ కలసి వూరులో నాలుగు మూలలా పుత్సవం జరిపి, రచ్చదగ్గర మీటింగు పెట్టేము. కామ్రేడ్ బి. శంకరయ్య జమీన్‌దారీ విధానాన్ని గురించి, యితరదేశాల్లో సిస్తువిధానాన్ని గురించి, వుపన్యసిస్తుంటే అట్టానా బాబూ! మమ్మన్యాయం చేస్తున్నాడుబాబూ! అని మధ్య మధ్య చెబుతోంటే, జమీన్‌దారీ విధానాన్ని నాశనంచేయాలి! యీ సంవత్సరం పండని పొలాలకు పూర్తి రెమిషన్ వచ్చేవరకూ పోట్లాడాలి! అని శంకరయ్యగారు హెచ్చరించారు. "మా ప్రాణాలుపోతే మాత్రం యేంబాబూ; మాహక్కును మేమొదుల్తామా? యిన్నాళ్ళనుంచీ మమ్మన్యాయము చేస్తానే వున్నాడుబాబూ! పోట్లాడాల్సిందేనండీ" అనివారు. తర్వాత కామ్రేడ్ బి. రామనాధంగారు వెంకటగిరి జమీన్‌దారుని గురించి రైతుల కష్టాలనుగురించి, కండ్లకు కట్టినట్లు చెప్తుంటే, మునగాల పోరాట సందర్భంలో పోలీసుల పోకిరి చేష్టలను వర్ణిస్తుంటే "అప్లనా, మధ్య యీ పోలీసుల కెందుకండీ" అని రైతులనేటప్పుడు వారి కోపోద్రేకాలు వర్ణనాతీతము. మీటింగుఅయాక మమ్మ నలుగురినీ నలుగురు రైతులు తోడుకొనిపోయారు. యిచ్చట యీ సంవత్సరం రైతులు క్షామబాధకు గురియై యేవిధంగా మాడుచున్నారో యీక్రింది సంగతులు ఋజువుచేస్తాయి.

నన్ను ఒకరైతు అన్నానికి తీసుకెళ్ళినాడు. పోయి పీటమీద కూర్చొన్నా. విస్తరివేసి అన్నం తీసుకొచ్చింది అరైతు భార్య. అన్నం కుండలో 6 ముద్దలు రాగిసంగటి వుంది. అందులో నాకు ఒకముద్దపెట్టి మేదోవచ్చుడివేసేరు. నేను అవచ్చుడితో తినలేక మజ్జిగవుంటే యివ్వమన్నాను ఆరైతుభార్య మజ్జిగలేవండి, బర్రె గడ్డిలేక మెత్తబడి చచ్చిపోయిందండి అని చెప్తావుండగానే, యింకొక ముసలవ్వ వచ్చి "యేంచేయను నాయనా, పశువులు మేపు లేక యెత్తుపడి చచ్చిపోతున్నయి! యిక మా సంగతిచూస్తే 7 యకరముల మాగాణివుండి కూడా, యీసంవత్సరం నీళ్ళులేక పైర్లు యేస్తూ వుండగనే యెండిపోయినవండీ! గడ్డిలేక పశువులు అల్లాడుచున్నవి! పైర్లయెండబట్టి చిట్టెడు గింజలు కాలేదండి! యిక తిండికి యెన్నాళ్ళని అప్పుతెచ్చుకోగలము బాబూ! ఒక రోజా రెండు రోజులా, రోజూ యెవ్వరిస్తారండి అప్పు? మొన్ననే ప్రక్కవూళ్లో తూమెడు రాగులు అప్పుచేస్తే, యీవేళతో అయిపోయినవండీ. యిక రేపు దేవుడున్నాడు, మేమున్నాము." అని కండ్లనీళ్లు పెట్టుకొంటూ చెప్పింది. అవిషాదగాధ చెప్తావుంటే, యిక అన్నం తినటం యెలాగా? యింతలో ఆయింటి రైతు వచ్చేడు. వస్తూనే "యేమి అన్నంబాబూ? యింతకన్నా మీకు పెట్టలేకపోయాము" అంటుండగానే నా ప్రక్కనేవున్న ఆవు లేవలేక తన్నుకొంటూ వుంది. రైతూ, రైతుభార్యా ఆ ఆవును లేపదీయను యెంతో ప్రయత్నం చేసారు. ఆవు లేవలేకపోయింది. తన్నుకొంటూంది. "యేమండీ, యీ ఆవుకు?" అని నేనడిగితే, "మేపులేక బాబూ, తొలీత పెయ్యండీ! దూడ మొన్ననే పాలులేకచచ్చింది. మూడురోజులుగా ఆవు లేవలేకుండా యెత్తుబడిపోయిందండీ! యిక రెండు సేద్యపు యెద్దులుంటే, యీమధ్య జామీన్‌దారు మనుష్యులొచ్చి జప్తుచేసారుబాబూ. యెట్లుందోచూడండి మాగతి!" అని ఆరైతు బోరున యేడుస్తుంటే, నేను వోదార్చలేకపోయా. ఆయింట్లో 7 గురు మనుష్యులున్నారు. 6 ముద్దల రాగిసంగటి వండుకొన్నారు. అందులో ఒకముద్ద నాకు వేసారు. యిక 7 గురు మనుష్యులు మిగిలిన 5 ముద్దలు రాగిసంగటితో యేవిధంగా ఆకలి చల్లార్చుకొంటారో చదువరులే వూహించండి. యిక రాత్రికి అన్నంలేదు. రేపో యెట్లుందో. యెక్కడయినా గింజలు అప్పు దొరికితేనే తిండి. యీవిధంగా వెంకటగిరి రైతులు, పశువులు, ఆకలిమంటలకు ఆహుతియైపోతూవున్నారు యేవూర్లోపట్టినా రైతులు ఒక్కపూట తిండితో కాలాన్ని నెట్టుకొనిపోతున్నారు. రాత్రి రాగిసంగటి చేసుకొని తింటే, యిక వచ్చేరాత్రికే మళ్లీతిండి. కొంతమందికి యిదికూడా లేదు. యిలాంటి ఘటనలుయెన్నో చూస్తూవున్నాము. పసిబిడ్డలు అన్నములేక అమ్మా బువ్వ! అని అరుస్తుంటే "లేదునాయనా రేపు వండిపెట్టుతా" అని వోదార్చుచున్నారు తల్లులు. యిట్లాంటి పరిస్థితులలో వెంకటగిరి జమీన్‌దారు రు 1-0-0 యకు 0-8-0 రిమిషన్ యిస్తాము మిగతా అర్ధరూపాయి యివ్వమని రైతులను నానాయిబ్బందులకు గురిచేస్తున్నాడు. యిక రైతులగతి యేమి? పంటలులేక, పశువులకు మేపులేక, అల్లాడుతుంటే, యెక్కడనుంచి వస్తుందివన్ను? చాలమంది రైతులు మాతో యీవిధముగా చెప్పేరు. 0-15-11 రువ్వలు త్రోసివేసి 0-0-1 రువ్వ యివ్వమన్నా యెక్కడ తెచ్చియివ్వగలమండి.

జూలైనెల 7 వ తేదీన నెల్లూరుజిల్లా జమీన్ రైతు కాన్ఫరెన్సు జరుగబోతుంది. యీ రైతుల అవస్థలు అవగాహన చేసుకొని నాయకులు కాన్ఫరెన్సులో యెదో తేల్చాలి. లేకుంటే రైతుల గతి అధోగతే.

22-6-39 వ తేదీన కామ్రేడ్స్ బి. శంకరయ్య, బి. రామనాధం, పి. చంగయ్య, నేను ప్రచారక దళంగా బయలుదేరి యీ క్రింది గ్రామాల్లో బహిరంగ సభలు జరుపుచూ యింకా గ్రామాలకు సాగిపోతున్నాము. పూర్తిగా పండని పొలముకు పూర్తి రిమీషన్ యివ్వవలెననియు, యితర జమీందారీ ప్రదేశాల్లో రైతు పోరాటములను గురించియు, రైతు సంఘములో చేరవలసిన అవసరమును గురించియు,కాంగ్రెసు బ్రిటిషు ప్రభుత్వముతో జరుపు పోరాటమును గురించియు ఉపన్యసించితిమి. గ్రామాలలోని రైతులంతా అమితోత్సాహంతో సభలలో పాల్గొనుచున్నారు.

22 వ తేదీ సాయంత్రం వెంకటగిరి.

23 వ తేదీ చిలమనూరు సంగారం పెరిమిడి అత్తివరం

24 వ తేదీ కారూరు కుందాం నెమళ్లపూడి

25 వ తేదీ పున్నేపల్లి నాయుడుపేట

యే గ్రామాలలో రైతుల గోలచూచినా పంటలు పోయి పశువులకు మేపు లేక, మనుష్యులకు అన్నంలేక, గోడు గోడుమని అల్లాడుచున్నారు. యిట్టి పరిస్థితులలోకూడా జమీన్‌దారు సిస్తులివ్వమని వత్తిడి చేయడం, రైతు లివ్వకపోవడం, జప్తులు, బెదరింపులు జరుగుచున్నవి. మార్చిలో ఎస్టేటువారు మెట్టములుం పొలాలకు సిస్తు యిస్తే పండని పొలాలకు రిమీషన్ ఇస్తామని చెప్పి మెట్టమలుం సిస్తులు వసూలు చేసుకొన్నారు. యిప్పుడు మళ్లీ పూర్తిగా చెల్లించవలెనని పల్లెలపై సిపాయిలతో దుమికి రైతులను భయపెట్టి కొన్ని గ్రామాల్లో పశువులను జప్తు చేసిరి. రైతులు ధైర్యంగా జప్తులు ఎదుర్కొంటున్నారు. యేమయినా కాని మేము పన్నివ్వలేమని చేప్పుచున్నారు. యిది గమనించి జమీందారు యీ నెల 22 తేదీనాడు 1-0-0 కి 0-8-0 రిమీషన్ యిస్తానని నోటీసులు అచ్చువేయించి పల్లెలకు పంపిస్తూ వున్నారు. యింతకుముందే మే నెలలో అత్తివరం గ్రామానికి వచ్చారు. యెండినపైర్లకు కూడా శిస్తు చిట్టా కట్టించి జమ వేయించి, కొంతమంది రైతుల చేత కూడా చిట్టాలో జమ కట్టించి, గ్రామాల్లోని రైతులందరికీ తిండికి మొదలైన అవసర ఖర్చులకు డబ్బు అప్పు యిప్పిస్తానని కో-ఆపరేటివ్ బ్యాంకిక్ అందరిచేత షేర్లు కట్టించి, మూడువేల రూపాయలు డబ్బు తెప్పించి, తానే కో-ఆపరేటివ్ ప్రెసిడెంటు కాబట్టి ఈ డబ్బులో రు 2000 లు పాత బాకీలతో సహా పూర్తిగా రాజాగారి శిస్తు చెల్లించిరి. యీ మోసమునకు రైతులు చాల విచారపడుచున్నారు. రైతులంతా రెమిషన్ కావాలని అందోళన చేస్తున్నారు. బొత్తిగా పండని పొలాలకు శిస్తు యేవిధంగా యివ్వమనెదరని అడుగుచున్నారు. మాగాణికి య 1కి కొన్ని గ్రామాల్లో 6, తూముల నాల్గు ముంతల గింజల శిస్తు, కొన్ని గ్రామాల్లో య 13 రు 10 లు, ముఱం రేట్లు య 18 రు 75 లు వరకూ పైర్లవారీ శిస్తు లున్నవి. కంచెలు ఇరువయి సంవత్సరముల కిందట 24 రెట్లు అధికం చేశారు. అత్తివరం గ్రామంలో కంచ రేటు పూర్వం రు 50 లు, యిప్పుడు రు 150 లు. యే గ్రామాల్లోచూచినా చెర్వుల రిపేర్లు 50 సంవత్సరములకు పైమాటే; పట్టాలు సరిగా లేవు. చాల గ్రామాల్లో స్కూళ్ళు లేవు. కరువు కారణంగా రైతులు ఆకలికి అల్లాడిపోతున్నారు.

వెంగన్న పాలెం

యీ గ్రామంలోకూడా పైర్లు యెండిపోయి. పశువులకు మేత, మనుష్యులకు తిండిలేక అల్లాడుచున్నారు. పన్ను లివ్వలేమని జమీన్‌దారుకు చెప్పిరి. యీ వూరులో రెండు పార్టీలున్నవి. యీ పార్టీలలో జమీన్‌దారు జోక్యం కల్పించుకొని పార్టీలనింకా వృద్ధిచేసి, యేమో మాయమాటలుచెప్పి ఒక వాయిదా పయికము కస్టేటట్లు రాయించుకొన్నారట,కాని పరిస్థితులు విషమించి అన్నమునకే కరువైంది కాబట్టి యిరు పార్టీలు ఒకటై, యిక మేమివ్వలేము బాబూ అని చెప్పివేశారు. యిక పన్నులు కావలసి వుంటే, భూములూ, పశువులూ తీసుకొమ్మని చెప్పుచున్నారు. యిప్పుడు పార్టీలు అంతమొంది అయికమత్యముతో కలసి కష్టాలను యెదుర్కొంటున్నారు.

లక్ష్మీపురం

యీ గ్రామంలోకూడా చెర్వుకు యేకరవులోనో రిపేరయిందట. అదిమొదలు యింతవరకు దానిపై మట్టయినా వేసిందిలేదట అందువల్ల యెన్ని వానలుకురిసినా పైర్లు పండకుండాపోయి కరువులు రావటం తప్పటం లేదంటున్నారు యీ సంవత్సరం బొత్తిగా పైర్లు యెండిపోయినవి. అందువల్ల అన్నానికి బహుకష్టంగా వుందని చెప్పిరి. రైతులు యిప్పటికి పన్నులు యివ్వలేదు. యింకా యిక్కడ జప్తులు ఆరంభం కాలేదు.

మనుబోలు

ఈగ్రామంలోకూడా చాలా జప్తులు జరిగినవి. రైతులు ఆకలిబాధకు అల్లాడి పోవుట మాకండ్లారా చూచాము. యిట్లాంటి పరిస్థితులలో పన్నులు కట్టలేక పశువులూ, భూములూ, చూపిస్తున్నారు. రైతులు రోజు రోజు అన్నానికీ, యింకా యితర కర్చులకూ, డబ్బులేక, గింజలులేక, శరీరముపై యేదయినా నగానట్రా వుంటే అమ్మేసి క్షుద్బాధ చల్లార్చుకొంటున్నారు. ఒక వర్తకు డింటో మేము కూర్చొని వుండగా, నలుగురు స్త్రీలువచ్చి బాబూ ఆకలికి యిక భరించ జాలము, యిదుగో యీ చెవులో కమ్మ తీసుకొని ఒక సేరు బియ్యమివ్వు అనివర్తకుడిని బ్రతిమిలాడుట చూచితిమి. చిన్నపిల్లలు, స్త్రీలు, పురుషులు, మాకు సభలలో కరువులు చూపిస్తూ "ఆకలితో అల్లాడిపోతున్నాము, మా పశువులకు మేపులేక యిప్పటికే మేశాము,యిట్లాంటప్పుడు శిస్తులివ్వమంటే యేమిస్తాంబాబూ, పండినప్పుడు మా చేతులో మెల్ల వుండినప్పుడు యిస్తుంటిమే, మాదిచచ్చే యీ సంవత్సరం రిమిషన్ యివ్వకూడదాబాబూ"అంటూ దుఃఖించుచున్నారు.

డాంజిగ్ సమస్యపై యుద్ధం రాకపోవచ్చు!

'రేపేయుద్ధం' అని ఒకరోజు పత్రికలో ప్రకటన. 'లేదు. హిట్లర్ యుద్ధాన్ని 20 వ తేదీకి వాయిదా వేసాడు. ఆనాడు యుద్ధం' ఇది ఇంకోవార్త. నిజంగా ఈసారి 'డాంజిగ్' కోసం యుద్ధం జరుగుతుందా? జరిగితే ఎవరెవరి పక్షాలనుంటారు? ఎవర్ని గెలవడానికి అవకాశం ఉంటుంది? అని ఒక ప్రక్క కుతూహలం, మరొక ప్రక్క యుద్ధమేవస్తే అంతా సర్వనాశనం కాబోలు అని భీతి ప్రజల్ని కలవర పెడుతోంది.

గత ప్రపంచ మహాయుద్ధంలాగా ఈసారి యుద్ధం తిథులూ, నక్షత్రాలు పెట్టి ప్రారంభం కాలేదు. సామ్రాజ్యవాద యుద్ధం నెమ్మదిగా, కన్నంవేసే దొంగవాడిలాగా, ప్రపంచంలో ప్రవేశించింది. ఈ సామ్రాజ్యవాద యుద్ధానికి నాంది 1935 లోని అబిసీనియాను ఇటలీ ఆక్రమించడం అనవచ్చు. తర్వాత 1936 వేసవిలో, ఇటలీ జర్మనీలు స్పెయిన్‌లో అంతర్యుద్ధాన్ని లేవదీశాయి. ఉత్తర స్పెయిన్ — స్పానిష్ మొరాకోలలో జర్మనీ సైన్యాలు, దక్షిణ స్పెయిన్—బాలియరిక్ దీవులలో ఇటలీ సైన్యాలు, ప్రవేశించినయి. ఈ సంవత్సరం స్పెయిన్ ఫేసిస్టు దేశమయిపోయింది. మంచూరియాను కాజేసిన జపాను 1937 లో ఉత్తర, మధ్య చైనాలపై దాడి సల్పి పీకింగ్, టీంట్‌సిన్, షాంగేలను ఆక్రమించింది. విదేశస్థులను తరమ ప్రయత్నించింది. 1938 సంవత్సర ప్రారంభంలో జర్మనీ ఆస్ట్రియాను ఆక్రమించింది. 1938 సెప్టెంబరులో జకోస్లోవేకియాలోని సుడెటన్ ప్రాంతాన్ని కాజేసి, తర్వాత బొహిమియా, మొరేవియాలను దిగమింగింది. 1938 సంవత్సరాంతంలో జపాను కాంటన్‌ను వశపరచుకొంది. 1939 ప్రారంభంలో హైనాన్‌ను ఆక్రమించుకొంది. మరొకప్రక్క ఇటలీ ఆల్బేనియా ఆక్రమించుకొంది. ఇపుడు జపాను టీన్ట్సిన్‌లో బ్రిటిషువారిని బ్లాకేడ్ చేయడం, స్వాటో, ఫూచౌలను ఆక్రమించుకోడం చూడనే చూచాం. మళ్లా తెరమీదకు డాంజిగ్ వచ్చింది.

ఇదంతా యుద్ధంగాదా? పోతే రేపు డాంజిగ్ సమస్యపై ఎచ్చే — ఒకవేళవస్తే — యుద్ధం పైదాని కొనసాగింపుకాదా? అవును. అయితే ఇది రూపంలో భేదం. అంతే. కలవరపెడుతున్న డాంజిగ్ సమస్యను చర్చించేముందు ప్రాచ్యదేశాలలో జపాను-బ్రిటన్ ఘర్షణను గురించి చర్చిద్దాం.

బ్రిటన్ - జపాను

ఇదివరదాకా బ్రిటిషువారికి చేస్తున్న మర్యాద (గుడ్డ లూడదీయటం) జపాను మానివేసింది. టీన్ట్సిన్‌లోని మిలటరీ అధికారి, ఇకనుంచి ఇలాంటిపనులు జరగవని జూన్ 27 వ తేదీన హామీ నిచ్చాడు. కాని బ్రిటన్ "ప్రాచ్య ప్రదేశాలలో 'క్రొత్త విధానాన్ని' అమలుబెట్ట దలచుకొన్న జపానుకు సహాయం చేయనంతవరకు తన (బ్రిటన్) అభిప్రాయం మార్చుకోనంతవరకూ, మామూలు నిర్బంధాలుతప్పవు" అని అన్నాడు.

మరుసటి దినం కామన్సుసభలో ఛాంబర్లేను ఒక ప్రకటన గావించాడు. టోకియో (జపాను ప్రధానపట్టణం)లో టీన్ట్సిన్‌కు సంబంధించిన వివిధసమస్యలను చర్చించడానికి, జపాను, బ్రిటిషు అధికారులు కలసి చర్చించుతారట.

అదే సభలో ఇంతవరకు గుడ్డ లూడదీసి సోదాచేయబడిన బ్రిటిషువారి సంఖ్య 15-అందులో ఒక్క స్త్రీ-అని బ్రిటిషు ప్రధాని చెప్పాడు.

ఇపుడు టోకియో సంభాషణల ఫలితం ఏమిటి? జపాను, చైనాకు సహాయంచేయకుండా బ్రిటన్ ఉండాలని, జపాను కరెన్సీ (నాణాలు) ఉపయోగించి చైనాను ఆర్థికంగా దెబ్బగొట్టమని కోరుతున్నది. ఇందుకు ఉత్తర చైనాలో జపాను కీలుబొమ్మ ప్రభుత్వమూ, జపాను సైన్యమూ గావించిన ప్రకటనలే నిదర్శనం. ఇంతేగాక, కన్సెషన్సు ప్రదేశాలలోని బ్యాంకులను, వర్తక భవనాలను పరిశోధించే హక్కు ఇవ్వాలట. జపాను వ్యతిరేక ప్రచారాన్ని అరిగట్టాలట. బ్రిటిషు, ఫ్రెంచి, జపాను తాత్కాలిక ప్రభుత్వాల సంయుక్త యాజమాన్యాన కన్సెషన్ ప్రదేశాలు ఉండాలట.

ఒక ప్రక్క టోకియోలో సంభాషణల జరడానికి నిశ్చయించుతూనే, మరొక ప్రక్క జపాను-చైనా రేవు (ట్రీటీ-పోర్టు)ల పై దాడి సాగించింది. ఫూచౌ, వెంచౌ లకు సైన్యాలను పంపింది. యుద్ధ నౌకల్ని పంపింది.

జపాను కోర్కెలు తీర్చడానికి బ్రిటన్ కుత్రలు పన్నుతోంది. ఇదివరకు యాంగెట్సీ నదిపై వర్తకం లేకుండా జపాను తన్నివేసింది. ఇదికాస్తా రాబట్టి, జపాను కోర్కెలను-అంటే చైనాకు ద్రోహం చేయడానికి-బ్రిటన్ సిద్ధంగా ఉన్నది. ఈ సంగతి గ్రహించే చైనా విదేశాంగ మంత్రి వాంగ్-చంగ్-హూయీ-విదేశ సామ్రాజ్యాలను, తమ హక్కుల భంగపరచే సంధిని జేసుకుంటే ఊరుకోమని హెచ్చరిక గావించాడు. "ఈనాడు బ్రిటన్, ఫ్రాంసు, అమెరికాలు తలచుకొంటే జపాను ఒక లెక్కలోనిది కాదు" కాని ఛాంబర్లేను 'అపీజ్‌మెంటు పాలసీ' (సంతృప్తి పరచే విధానం) ఒకటి, యూరప్‌లోని పరిస్థితులు రెండవదీ, జపానుపై చర్య దీనికొనకుండా ఛాంబర్లేను ప్రభుత్వాన్ని అపుతుంది. యూరపులోని పరిస్థితు లేమిటో విచారిద్దాం.

డాంజిగ్ కల్లోలం

"డాంజిగ్ మాకు కావాలి. మాకు రావాలి, అంటూ మొన్నటి దాకా గోబెల్సు (ప్రచారక మంత్రి) దాకా లూవాడు. జర్మన్ పత్రికలు ఒకటే దూషణ సాగించాయి బ్రిటన్, ఫ్రాంసులపైన. రేడియోలలో బ్రిటన్ వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు. విదేశాలనుండి వచ్చేవార్తలను అసత్యాలతో కప్పిపుచ్చి, బ్రిటన్, ఫ్రాంసులు జర్మనీ ఇటలీల ముట్టడించ ప్రయత్నించుతున్నాయని జర్మను ప్రజలను భయపెట్టాయి. ఇప్పుడు మళ్లా - మామూలుపద్ధతులు - సాగించింది జర్మనీ డాంజిగ్‌లో.

ఈస్ట్ ప్రష్యానుండి డాంజిగ్‌కు ఆయుధాలు మనుష్యులు చేరుతున్నారు. 'ఫ్రీకోర్' అనే పేరిట డాన్జిగ్ పట్టణంలో జర్మనీ యువకులను పోగుచేస్తున్నారు. ఈ సైన్యాలను నడపటానికి జర్మనీ నుండి మిలటరీ అధికారులు మారువేషాలతో వస్తున్నారు. జులై 20 వ తేదీన హిట్లర్ డాంజిగ్‌ను సందర్శించుతాడనీ, అనాటికి సుడెటన్ ప్రదేశంలో అమలుపరచిన ఎత్తులన్ని అవలంబిస్తారనీ తెలుస్తున్నది. సన్నాహాలన్నీ అయాక హిట్లర్ ఒక ఉపన్యాసం ఇస్తాడట, డాంజిగ్ పట్టణంలోని జర్మనులు తాము జర్మనీలో కలిసిపోయామని ప్రకటించుతారట. ఒక పక్క ఈ వార్తలన్నీ అబద్ధమంటూనే జర్మనీ పత్రికలు డాంజిగ్ తమకు లభిస్తుందని వ్రాస్తున్నాయి. "హఠాత్తుగా తిరుగుబాటవసరం లేదు. తలవని తలంపుగా, అపాయమేమీ లేకుండా డాంజిగ్ రీష్ (జర్మనీ)లో కలుస్తుంది" "వార్‌పోస్టెన్" అనే జర్మన్ పత్రిక "డాంజిగ్ రీష్‌లో తప్పక చేరాలి. ఈసంగతి సమయం వచ్చినపుడు, హిట్లరే స్వయంగా చెబుతాడు." అని వ్రాసింది.

బ్రిటన్, ఫ్రాంసు, పోలండ్‌ల ధోరణి

డాంజిగ్ జర్మనీలో చేరడం అంటే అర్థం ఏమిటి? పోలండుకు ఇదివరకున్న సముద్రంలోని ప్రవేశం అడ్డగించబడుతుంది. గ్డయినియా అనే మరో రేవును పోలండ్ సృష్టించుకున్నది. కాని దానికికూడా డాంజిగ్ ద్వారానే రహదారులున్నాయి. డాంజిగ్ పోయిందంటే. పోలిష్ కారిడర్ పోతుంది. అంటే పూర్తిగా పోలండు జర్మనీకి లోబడటం అన్నమాట. పోలండు పోయాక రుమేనియా నిలవడం వట్టిది. పోలండ్, రుమేనియాలు జర్మనీ అధికారం క్రిందకువస్తే, ఇపుడు బ్రిటన్‌పై చేయి క్రిందకు వస్తుంది. కాబట్టి నేటి డాంజిగ్‌సమస్య బ్రిటిష్ సామ్రాజ్యం, జర్మనీ సామ్రాజ్యం— ఈ రెండింటిలో ఏది పెత్తనం వహించాలి అనే సమస్య అన్నమాట. నేడు బ్రిటన్‌దే పైచేయి. ప్రపంచం మీద పెత్తనం వహించుచున్నది. బ్రిటన్‌కుతోడు ఫ్రాంసు, అమెరికాలున్నాయి. కాబట్టి, బ్రిటన్ పెత్తనం పడగొట్టి, తానే పెత్తనం వహించాలని జర్మనీ అంటున్నది. బ్రిటన్‌కు జర్మనీ లొంగి ఉండటమా, లేక జర్మనీకి బ్రిటన్ లొంగి ఉండటమా అన్నదే నేటి సమస్య. ఈ సమస్య ఎలా పరిష్కరింపబడుతుందో చూద్దాం.

నేటి పరిస్థితులు చాలా విషమించి యున్నాయని, దౌర్జన్యాన్ని ఎదుర్కొంటామని బ్రిటన్ ఏకాభిప్రాయాన్ని సూచిస్తున్నది. చర్చిల్ ఒక చోట ఉపన్యసిస్తూ "గత సంవత్సరంవలె మరొక క్లిష్టదశ 3 నెలలో రాక తప్పదు. అయితే దానికీ దీనికి భేదం ఉంది. ఈసారి వెనుకడుగులేదు. బ్రిటిష్ సామ్రాజ్యం ఓర్మికి హద్దు దాటిపోయింది. అందుకనే జర్మనీ ఒక్కక్షణం ఆగి - ఆలోచించుకొని మరీ దూకమనండి." ఈడెన్ ఇలా అన్నాడు "కఠినంగా ఉండడమే కాదు. కఠినంగా చూడాలి; కఠినంగా మాట్లాడాలి. కఠినచర్య తీసుకోవాలి. ఇదే శాంతికి దారి."

దలదీర్ (ఫ్రెంచి ప్రధాని) ఇలా అన్నాడు. "20 ఏండ్ల ఈ మధ్య ఇలాంటి విషమ పరిస్థితులు ఏర్పడలేదు. మన సరిహద్దులలో 30 లక్షలమంది గుమిగూడారు."

పోలండ్ ప్రెసిడెంటు బ్రాడ్‌కాస్టుద్వారా తాము పోలండ్‌ను రక్షించుకొనడానికి సిద్ధంగా ఉన్నామని తెలియ జేశాడు. అన్నిటికన్నా ముఖ్యమైనది హాలిఫాక్సు ఉపన్యాసం.

హాలిఫాక్సు హెచ్చరిక

ఛాతాం భవనం వద్ద మాటాడుతూ జూన్ 29 వ తేదీన జర్మనీకి హెచ్చరిక గావించాడు హాలిఫాక్సు.

"ఇంకా దురాక్రమణ సాగించితే, మా బలమంతా వినియోగించి, మా వాగ్దానాల్ని నిల్పడానికై దురాక్రమణను నిరోధిస్తాం....

"స్నేహంగా ఉన్న దేశాన్ని దొంగలనీ, బందిపోట్లనీ, ప్రపంచమందంతటా బ్రిటిషువారవలంబించుతున్న విధానాన్ని దూషించుతూఉన్న బాధ్యతగల రాజకీయవేత్తలు గల దేశాలతో సంప్రదింపులకు రావడం అసాధ్యం" ఇలాంటి హెచ్చరిక 1914—39 మధ్య ఎపుడూ ఇవ్వలేదని పత్రికలంటున్నాయి. ఇలాంటి హెచ్చరికనే ఛాంబర్లేను రాజుగారి సందేశంతో పాటు గావించాడు.

ఒకప్పుడు "డాంజిగ్‌కోసం యుద్ధం చేయడం అనవసరం" అన్న టైమ్సు పత్రిక "ఒక్క డాంజిగ్ స్వాతంత్ర్య ప్రశ్నగాదు ఇది. పోలండ్ స్వాతంత్ర్యము, స్వేచ్ఛలయొక్క సమస్యఇది. మధ్య తూర్పు యూరప్‌లలోని చిన్న దేశాల సమస్య ఇది. యూరప్‌లో మిలిటరీ పెత్తనాన్ని వహించదలచిన దేశాన్ని బ్రిటన్ ఒక్కపై ఐక్యంగా ఎదిరించి ఓడిస్తుంది." అని అన్నది.

ఎలాంటి యుద్ధం వస్తుంది?

ఈ హెచ్చరికలన్నీ ఏమి తెలియజేస్తాయి. యుద్ధం తప్పదేమోనని. కాని ఆ యుద్ధము ఎలాంటిది? ఇదివరదాకా ఫేసిస్టుదేశాలకు వ్యతిరేకంగా, బ్రిటన్, ఫ్రాంసు రష్యాలు కలిసి ఎదిరించాలని సంధి సంప్రదింపులు జరుగుతున్నాయి. నిజముగా బ్రిటన్ ఫేసిజంతో పోరాడదలచుకుంటే సోవియటు యూనియన్‌తో

నేటి ప్రపంచం

సంధిరానిదే అసాధ్యం. కాని సోవియటుతో సంప్రదింపులకు అంతులేదు. పైగా బ్రిటన్ నిజంగా సోవియటు సంధిని వాంఛించడంలేదని "ప్రవద" పత్రికలోని షాదనావ్ వ్యాసం తెలియజేస్తుంది

షాదనావ్, సోవియట్ పాలిట్‌బ్యూరో సభ్యుడు. విదేశ వ్యవహార సంఘానికి అధ్యక్షుడు. కాబట్టి ఇతని అభిప్రాయాలే ప్రభుత్వాభిప్రాయాలని వేరే చెప్పనవసరం లేదు.

బాల్టిక్ దేశాలు సంరక్షణ అడగందే ఎలా ఇవ్వడం అని మాటిమాటికి బ్రిటన్ ఫ్రాంసులంటున్నాయి. ఈప్రశ్న నాక్షేపిస్తూ అతడిలా వ్రాశాడు.

"ఏదైనా దేశానికి హామీ ఈయదలచుకుంటే బ్రిటన్ ఫ్రాంసులు ఆదేశాలడగకముందే హామీ ఇవ్వడానికి త్రోవ వెదుకు. కాని "హాలండ్‌పై దాడి జరగడంవలన యుద్ధంవస్తే పోలండ్ బ్రిటన్‌కు సాయంచేస్తానన్నది. డాంజిగ్ కాని, లిథూనియాగాని దురాక్రమణకు గురియైనప్పుడు, పోలండు యుద్ధంలో చిక్కుంటే, బ్రిటన్ సాయంచేయాలి" అని టైమ్సు పత్రికలో జూన్ 4 వ తేదీన వ్రాసింది. అయితే హాలండ్, లిథూనియాలకు రక్షణ ఈయమని ఆ దేశాలడిగాయా పోలండ్‌కు? లేదే? ఎందుకిప్పించింది బ్రిటన్? అలాగే ఇపుడు బాల్టిక్ దేశాలకు రక్షణ ఎందుకీయరాదు...?

ఇంతకూ సోవియట్ కోరేసంధి బ్రిటన్ ఫ్రాంసుల కిష్టంలేదు. ఇలా రోజులు గడిపితే వాళ్ళ దేశాలలో సోవియట్ అసహాకారంవల్ల ఇలా జరుగుతున్నదని ప్రచారం చేయవచ్చు. వాళ్ళపని సులభం అవుతుంది. ఇంతేగాక దురాక్రమణకు సిద్ధమైన వారతో బేరాలు సాగించుకోవచ్చు. కొద్ది రోజుల్లోనే ఈ విషయం తెలియగలదు."

ఛాంబర్లేను ప్రభుత్వం పోనిదే సోవియటుతో సంధి కుదరని అనేకసార్లు చెప్పాం. ఈ ప్రకటనకూడా అదే తెలియ జేసాయి. జర్మనీతో యుద్ధం తప్పనపుడు, ప్రజాభిప్రాయానికి లొంగి, ఛాంబర్లేను ప్రభుత్వం ఒకవేళ-ఎంతో కష్టంమీద- సోవియట్‌తో కలిసినా కలవవచ్చు. కాని నూటికి 90 పాళ్ళు జరుగదనే మానమ్మకం. సోవియట్‌తో కలవనపుడు ఆంగ్లో - జర్మన్ ఘర్షణ, మరో సామ్రాజ్య యుద్ధమే అవుతుంది కాని శాంతి శక్తులకూ, ఫేసిస్టు శక్తులకూ మధ్య జరిగే యుద్ధంకాదు.

బ్రిటన్‌కు ఇప్పుడున్న మార్గాలివి.

1. సోవియట్‌తో కలిసి, ఫేసిజాన్ని అరికట్టడం — ఇది దాదాపు ఫేసిస్టు ప్రభుత్వమైన ఛాంబర్లేను ప్రభుత్వం అంగీకరించడం లేదు.

2. జర్మనీతో సామ్రాజ్యయుద్ధం. సామ్రాజ్యయుద్ధం అంటే ఏయే శక్తులు ఎటు మొగ్గుతాయో చూడాలి. ఇటలీ, జర్మనీ, స్పెయిన్‌లు ఒక ప్రక్క ఉంటాయి. బ్రిటిష్, ఫ్రాంసులు; వారు చెప్పినట్లు నడుచుకొనే—హామీ నిచ్చిన— రుమేనియా, పోలండ్, గ్రీస్‌లు; తదితర బ్రిటిష్ బానిసదేశ ప్రభుత్వాలూ; ఒక ప్రక్క ఉంటాయి. కొమింటరన్‌కు వ్యతిరేకంగా సంధి చేసికొన్న జపాను, సోవియటు బ్రిటనుతో కలవనిదే జర్మనీతో కలసి బ్రిటనుపై యుద్ధం చేయదు. అయితే యుద్ధం ప్రకటించకుండానే, ప్రాచ్యదేశాలలో ఇప్పటిలాగానే ఒత్తిడిచేస్తుంది, సోవియట్‌ను కవ్విస్తుంది. అప్పుడు బ్రిటను ఏమిచేస్తుంది? అమెరికా ఏం చేస్తుంది. అని ప్రశ్న. బ్రిటను, జర్మనీ—ఇటలీలతో మధ్యధరా సముద్రంలో యుద్ధం చేయదలచుకొన్నపుడు, తన శక్తినంతా అక్కడే కేంద్రీకృతం చేయాలని చూస్తుంది. ఒకవేళ అమెరికా సహాయం ఉన్నాకూడా మధ్యధరా సముద్రంలో కేంద్రీకృతం చేయడానికి చూస్తుంది. ఇటు జపానుకు తాత్కాలికంగా లోబడుతూ, జపానుపై దాడి (అఫెన్సివ్) తీసుకోకుండా, ఆత్మరక్షణ (డిఫెన్సు) అంటూ కొద్దిగా లొంగుతూంది. ఎందువల్లంటే జపానుతో కూడా కలుగజేసికోడం మహాయుద్ధం అవుతుంది. ఎక్కడికక్కడ యుద్ధాన్ని లోకలైజ్ (స్థానికంగా మార్చడం) చేయడానికి ప్రయత్నిస్తుంది. అదీగాక బ్రిటన్ అమెరికాలు, జపాను ఎదిరించకపోయినా, వెంటనే చైనాను జయించ లేరు. ఇది బ్రిటనుకు గట్టిగా తెలుసు. చైనా నిరోధించుతూ ఉంటుంది. సోవియట్ తీవ్రంగా చైనాకు సహాయం చేయ నిశ్చయించుకొంది. కాబట్టి, చైనా సోవియటులు జపానుతో పోరాడుతున్నంతవరకూ జయించలేదు. జపాను జయించాలంటే బ్రిటను ద్రోహంచేసి జపానుతో కలవాలి. అంతవరకు అది సాధ్యంకాదు. అందువల్ల తాత్కాలికంగా కొద్ది నష్టాన్నైనాభరించి, ఈ సామ్రాజ్యవాద యుద్ధంలో జర్మనీ-ఇటలీలతో జపానును కలవకుండా ఉంచటానికి ప్రయత్నిస్తుంది.

ఇక అమెరికా. అమెరికాకూడ వెంటనే కలుగజేసికోదు. ఎప్పుడైనా కలుగజేసికొంటే, బ్రిటన్ సలహా ప్రకారం మొదట మధ్యధరా సముద్రంలోనూ, తర్వాత ప్రాచ్యదేశాలలోనూ కలుగజేసికోవచ్చు. బ్రిటన్ ఓడిపోతుందీ అనే భయం కలిగేవరకు — అంటే కొంతకాలము యుద్ధం జరిగేవరకు—అమెరికా కలుగజేసికోపోవచ్చు.

అమెరికాకు బ్రిటన్ ఓడిపోవడం ఎందుకు ఇష్టంలేదు? అనవచ్చు. ప్రాచ్యదేశాలలో, తమ హక్కులకు బ్రిటను సహాయం కావలసి ఉండటమేగాదు. బ్రిటను పైచేయి (సుప్రెమిసీ) గనుక పోతే అమెరికాకు నష్టం. ఒకవేళ జర్మను సుప్రెమిసీ (పైచేయి)కి బ్రిటను లొంగుతుందనుకోండి! అపుడు జర్మను ఫేసిజానికి అమెరికా బలికావలసి వస్తుంది. అందుకనే మాటిమాటికీ, ఛాంబర్లేను సంతృప్తి విధానాన్ని (అపీజ్‌మెంటు పాలసీని) బయటపెడుతూ వచ్చింది అమెరికా.

సామ్రాజ్యవాద యుద్ధమే (బ్రిటను-జర్మనీలమధ్య) వస్తే, సోవియటుతో సంధి కుదరకపోయినా—సోవియటు ఏమి చేస్తుంది. ఈ సామ్రాజ్య యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనకపోయినా జపాను తనను కవ్విస్తున్నప్పుడు ఏమిచేస్తుంది? సోవియటు రాజనీతి ఇది,

జపానుదాడిని ఎదుర్కొంటుంది చైనాకు కావలసిన సహాయం చేస్తుంది. యుద్ధంలో తగుల్కొన్న ప్రతి దేశంలోని పీడిత ప్రజలను విప్లవానికి ప్రబోధించుతుంది.

ఇక ఈ యుద్ధంవస్తే ఫలితాలు చూద్దాం. మొట్టమొదట బ్రిటను, ఫ్రాంసులు నేటి సాధారణ పౌరస్వత్వ హక్కులు లాగివేసి, మరొక రూపమైన ఫేసిస్టు రూపము దాల్చుతాయి. అపుడు జర్మను ఫేసిజానికి : బ్రిటను ఫ్రాంసుల ఫాసిజానికి మధ్య సంఘర్షణ అన్నమాట. ఫాసిజం అంటే సామ్రాజ్యవాదం యొక్క ఉచ్చదశే. సామ్రాజ్యవాదం అంటే వర్తకానికి దోపిడికి మార్కెట్లకోసం, ఇతర దేశాలను జయించటం. కాబట్టి, పీడిత ప్రజలంతా కలసి, ప్రపంచమందంతా ఒకే ఐక్యతతో ఉండే కమ్యూనిజంలాగ, ఫేసిజం ఉండజాలదు. సామ్రాజ్యాల మధ్యఉండే స్పర్థలే మరోదశలో ఫేసిజాల మధ్య ఉంటాయి.

కాబట్టి, హక్కులన్నీ నశించి, జీతాలుతగ్గి, నిర్బంధ సేవ ఎక్కువైనపుడు, సామాన్యంగా యుద్ధంలో కార్మిక కర్షకులు తిరగబడతారు. బ్రిటన్‌కంటె ముఖ్యంగా ఫ్రాంసులో ముందు తిరుగబడవచ్చు. ఫ్రాంసుకంటె కూడ ముఖ్యంగా జర్మనీలో ముందు తిరగబడవచ్చు. ఇపుడు జర్మనీకి వ్యతిరేకంగా ఎంతో ద్వేషభావాన్ని ప్రచారం చేయడంవల్ల వెంటనే ఫ్రాంసులో తిరుగుబాటు కార్మికులలో రావడం కష్టమే కాని జర్మనీలో అసంతృప్తి హెచ్చుగాఉంది. ఆర్థిక స్థితి దుర్భరంగాఉంది. ఒక్కొక దేశం జయించిన కొలదీ 'మైనారటీల' సమస్య, జాతిద్వేషం హెచ్చవుతూఉంది. కాబట్టి అక్కడముందు విప్లవం రావచ్చు. ఇలా ఫ్రాంసులోగాని, జర్మనీలోగాని విప్లవం వచ్చినపుడు దానినణచడానికి పూనుకొంటాయి ఆయా దేశప్రభుత్వాలు. అపుడు సోవియటు తప్పక తగుగ జేసికొంటుంది. వాళ్ల విప్లవం శిధిలంగాకుండా చూస్తుంది.

అందుకనే - ఈ విప్లవాల భయంవల్లనే, ఛాంబర్లేను ప్రభుత్వం స్పెయిన్‌లో ద్రోహం చేసింది. చైనా జయించకుండా నిరోధిస్తున్నది. సామ్రాజ్య యుద్ధంఅంటే విప్లవం అనే భయం వల్లనే, 'శాంతి - అహింస'సూత్రాలను బ్రిటిషు ప్రభుత్వం వల్లెవేస్తుంది. అందువలన బ్రిటను మరొక మూడవ మార్గం అవలంబించవచ్చు.

3. జర్మనీతో రాజీపడి, డాంజిగ్‌ను అప్పచెప్పడం.

ఇన్ని ఉపన్యాసాలు - ఇంత ఘాటుగా దంచిన బ్రిటను రాజీకి వస్తుందా? రాజీకివస్తే, జర్మనీ సుప్రిమిసీ (పై చేయి)కి బ్రిటను లొంగడం అవుతుంది కదా? ఎలా ఒప్పుకొంటుంది. ఇది సాధ్యమా? అన్నప్రశ్నలు వస్తాయి. పైన సామ్రాజ్యవాద యుద్ధఫలితాలు ఏమిటో చెప్పాం. అపీజ్‌మెంటు పాలసీ (సంతృప్తిపరచే విధానం) చావలేదని, ఈమధ్య ఆంగ్లో - జర్మను నౌకాసంధి విషయమై బ్రిటను ఇచ్చిన మెమరాండం ఒకటి నిదర్శనం ఈ మెమరాండంపై వ్యాఖ్యచేస్తూ, ఒక ఫ్రెంచి పత్రిక "దలదీర్ ఆ యాశలు వదలుకొన్నాడు. కాని ఇంకా ఛాంబర్లేనే పట్టుక వ్రేలాడు తున్నాడు." అని అంది. ఇంతేగాక హాలిఫాక్సు ప్రభువు హెచ్చరికలో బెదిరింపులతోపాటు, దువ్వటం కూడా చూశాం. అతడిలా అన్నాడు.

"ఈనాడు యూరోపియను దేశాలు, తమ నాగరికత అంతా ధ్వంసమవుతాయని భయపడుతున్న ఈ సమయంలో మన యూరోపియను దేశస్థుల నాగరికత అంతా (అంటే కేపిటలిస్టు ప్రభుత్వాలు)కలిసి ఉండాలి యూరప్‌లో చీలికలు కల్గడం దానికే సర్వనాశనం" (అంటే విప్లవం వస్తుందని.) అందుకోసం, ఆర్థిక విషయాలలోను, ఇతర విషయాలలోను సౌకర్యాలు జర్మనీకి చేస్తామని హాలిఫాక్సు అన్నాడు.

మరొక మ్యూనిక్?

ఈ విప్లవ భయమే బ్రిటనును మరొక ద్రోహానికి లాగుతుంది. డాంజిగ్‌ను జర్మనీకి అప్పజెప్పుతుంది. కాని ఏషరతుమీద? ఈక్రింది విషయాలు ముఖ్యంగా గమనిస్తే ఇంకా తేటతెల్లమవుతుంది.

1. ఇపుడు బ్రిటన్‌ది పైచేయి. 2. ఇపుడు జర్మనీది క్రిందిచేయి. 3. డాంజిగ్, పోలిష్ కారిడర్, పోలండ్, రుమేనియా, ఇవన్నీ జర్మనీకి అప్పగించితే జర్మనీది పైచేయి. 4. ఇవన్ని ఇచ్చినా సంతృప్తిపడక జర్మనీ కాలనీలను కూడ లాగితే బ్రిటను సర్వనాశనం.

బ్రిటనుది పైచేయిగా ఉండటం జర్మనీ ఇష్టపడదు. జర్మనీది పైచేయిగా ఉండటం బ్రిటనుకు ఇష్టంలేదు. ఇష్టంలేకపోవడం అంటే యుద్ధం. యుద్ధంవస్తే విప్లవము రావచ్చు. కాబట్టి మరొకమార్గం చూడాలి. అది ఇద్దరూ సమానస్థాయిలో ఉండటం. అది ఎలా సాధ్యమౌతుంది. అంటే డాంజిగ్‌ను మాత్రమిచ్చి, కాలనీలను ఇవ్వకుండా ఉంచటం. ఇది నామమాత్రానికి సమానమేగాని, బ్రిటనుదే క్రిందచేయి అవుతుంది అయినాకూడా కాలనీలను ముట్టకుండాఉంటే, జర్మనీ సోవియట్‌మీద పడటానికి అంగీకరిస్తే, అందుకు బ్రిటను అంగీకరిస్తుంది. ఈనాడు డాంజిగ్‌ను జర్మనీకివ్వడం అంటే ఒకషరతుమీద ఇస్తుంది. ఇదివరకు మ్యూనిక్‌లోవలె, జర్మనీ అస్పష్టమైన సంధిగాకుండా బ్రిటన్‌తో స్పష్టమైన సంధిచేసికోవాలి. జర్మనీ తమతోకలిసి సోవియటు యూనియనుపైబడాలి. ఈ షరతును అంగీకరిస్తేనే, తమతో సమానస్థాయిని, (కొంతవరకు తాము లోబడటమే) బ్రిటన్ ఇస్తుంది.

ఇది సాధ్యమా? ప్రజాద్వేషం హెచ్చదా? అనవచ్చు. ఒకవేళ ప్రజాభిప్రాయం తీవ్రంగా వ్యతిరేకమై, ఛాంబర్లేను ప్రభుత్వాన్ని పడగొట్టవచ్చు. అదివేరే సంగతి. ఛాంబర్లేను ప్రభుత్వం ఆలోచనలో ఇదిఒకటి అని చెప్పడానికే ఇది చెప్పాం. ఇక చూస్తూ, చూస్తూ, ఒక్కసారి పల్టీగొట్టడం ఎలాగు అంటారా? రాజకీయాలలో అదేం లెఖ్ఖ.

బ్రిటను, ముందు పెద్ద హడావిడి చేస్తుంది. యుద్ధం వద్దు బాబో! అని ప్రజలంతా భయపడేటట్టు చేస్తుంది. ప్రతిచోటా, విమానాలు, యుద్ధనౌకలు, గ్యాస్ మాస్కులు అన్నీ తయారవుతాయి. మరికొన్ని పౌరస్వత్వ హక్కులు యుద్ధంకోసం బలి అయిపోతాయి. ఓ! మన దేశంనుండి, ఇతరవలస దేశాలనుండి "మేం బ్రిటన్ను రక్షించడానికి సిద్ధంగా వున్నాం" అంటూ రాజభక్తి ప్రమాణాలు హెచ్చవుతాయి. యుద్ధం నెత్తిమీద పడ్డట్టే వుంటుంది. చివరికి "పోలండు పోరాడటానికి సిద్ధంగా లేదు, మమ్మేం చేయమంటారు. ప్రపంచమంతా సర్వనాశనం చేయమంటారా? శాంతియుతంగా సమాధానపడితే, మన మెప్పుడు కాదన్నాం" అని అంటారు. లోకం తెల్లబోతుంది. అపోజిషన్ పార్టీలు ఒక అసమ్మతి తీర్మానం - గంభీరోపన్యాసాలు - ఇంతే!

ఇది మూడవ మార్గం. బ్రిటన్‌ది ఏపంథా?

14—7—38 ఉదయం తిరుపతిలో చిత్తూరుజిల్లా సోషలిస్టుపార్టీ సభ్యుల సమావేశం.

పార్టీసభ్యులందరూ 11 వ తేదీ రాత్రికే తిరుపతి చేరవలయును.

13—7—39 మొదలు 16—7—39 వరకు చిత్తూరుజిల్లాలో కామ్రేడ్ సుందరయ్యగారి పర్యటనం.

కామ్రేడ్ సుందరయ్య 11 వ తేదీ రాత్రి 1 గంట బండిలో తిరుపతికి చేరును.

పార్టీ సభ్యులు గమనించాలి.

	చేర్పించాలసిన కోటా.			చేర్పించినది.						బాకీ		
	సం॥	½సం॥	రూ॥	సం॥	½సం॥	విరాళాలు (రూ)	మొత్తం (రూ)					
విశాఖ.	4	8	12	3	1	—	10	8	0	1	8	0
తూ॥ గో॥	15	30	45	2	1	—	7	8	0	37	8	0
ప॥ గో॥	20	40	60	6	2	51	72	0	0	(+12	0	0)
కృష్ణా	37	74	111	11	9	30	76	8	0	34	8	0
గుంటూరు	25	50	75	6	20	12	60	0	0	15	0	0
నెల్లూరు	25	50	75	11	0	20	53	0	0	22	0	0
ఇ॥ స్థ॥	8	16	24	5	2	—	18	0	0	6	0	0
	134	268	402	44	35	113	297	8	0	118	8	0

సోషలిజానికి కొత్త భాష్యమా?

సోషలిజంలో గాంధిజం కొస్త కల్పవచ్చునంటాడు పట్వర్ధన్

కామ్రేడ్ గంగాధర అధికారి

కొంతకాలము క్రిందట కామ్రేడ్ అచ్యుతపట్వర్ధను "సోషలిజానికి మార్గం" (on the Road of Socialism) అనే వ్యాసం కాంగ్రెసు సోషలిస్టు పత్రికలో వ్రాశాడు. దాన్లో వారు సోషలిస్టు పార్టీ పాలసీని పునరాలోచించవలసిన అవశ్యకతను గురించి చెప్పారు. అందుకై వారు సూచించిన ముఖ్య సూత్రాలివి :—

(1) సమాజ ఆదర్శాలను చేరడానికి ఆచరణాత్మకమైన—మానవత్వముతో కూడిన—మార్గాలను గాంధీజీ కనుగొన్నాడని మనము తప్పక అంగీకరించాలి

(2) గాంధీజీ తన విధానాన్ని యింకా విశాల మొనర్చుతూ ఉన్నాడు.

(3) భారతదేశములో గాంధీజము, సోషలిజాలను ఐక్యపరచి ఒక నూతనసిద్ధాంత విధానమునను బయలుదేరదీయుట సాధ్యపడుతుంది.

కామ్రేడ్ జయప్రకాశ నారాయణ వ్రాసిన "సోషలిజము ఎందుకు?" అనే గ్రంథము చదివి సోషలిస్టు సిద్ధాంతాలను అవగాహన చేసికొన్న సామాన్యసోషలిస్టు పార్టీ సభ్యుడు కూడ పైసంగతులు చూస్తే ఆశ్చర్యపోతాడు. అట్టి వ్యాసము సోషలిస్టు పార్టీ పత్రికలో ప్రకటించబడుట చూచి అతడు విస్తుపోతాడు. సామాన్య పరిస్థితుల్లో యివి ఒక వ్యక్తి యొక్క చిత్తచాంచల్యము అని నిర్లక్ష్యముచేసి వుండేవాళ్ళమే. కాని ఇది ఒక వ్యక్తి అభిప్రాయము కాదు. ఏమంటే కామ్రేడ్ పట్వర్ధన్, "పార్టీని స్థాపించుటలోనూ అభివృద్ధిచేయుటలోనూ పాల్గొన్న కొందరు యితరులు కూడా" ఇలాగే అంటున్నారని కూడా వ్రాసాడు.

ఇది క్రొత్త మార్గం కాదు

కొందరి కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకుల సంభాషణలలోను, కాంగ్రెసు సోషలిస్టు పత్రిక వ్యాసాల్లోను అస్పష్టముగా కాన్పించే భావాలనే కామ్రేడ్ పట్వర్ధన్ తన వ్యాసములో మొదటిసారి స్పష్టపరచాడు. కొంతకాలము క్రిందట కామ్రేడ్ మసానీ ట్రాట్స్కీ కుట్రదారులను శిక్షించుటను ఆక్షేపించుతూ వ్యాసము వ్రాసాడు. దాన్లో సోవియటు యూనియన్‌లో సైతము జరుగుచున్న 'హింస'ను కాంగ్రెసు సోషలిస్టులు నిరసించటాన్ని గాంధీజీ గమనించాలని కోరాడు—కామ్రేడ్ మసానీ కార్మిక వర్గ పరిపాలనకు, సోషలిజానికి విరోధులని రుజువు చేయబడినవారికిని శిక్షించుట కూడ దౌర్జన్యముగానే యెంచాడు. రామదుర్గలో ప్రజల తిరుగుబాటును గురించి కూడ కాంగ్రెసు సోషలిస్టు పత్రిక ఇట్టి విచిత్ర దృక్పథాన్నే అవలంబించింది. అంటే యీ పత్రికా సంపాదకులు తరతరాలనుండి అమానుష నిరంకుశత్వాన్ని అనుభవించుతున్న పీడిత ప్రజలు తమ సంకెళ్ళను త్రెంచుకోడానికి చేసే ప్రయత్నాలలో జరిగే దౌర్జన్యాన్ని, పీడించేవాళ్ళు చేసే దౌర్జన్యాన్ని ఒకే దృష్టితో జూస్తున్నారా? అనే ప్రశ్న వస్తుంది. వారు మార్క్సుశాస్త్రీయ సిద్ధాంతాలను వదలివేసి అగమ్యగోచరమైన నీతి సూత్రాలవైపు మ్రొగ్గుతున్నారా? అనిపిస్తుంది.

కామ్రేడ్ పట్వర్ధన్‌గారి వాదనలు నైతిక సూత్రాలను చర్చించు వేదాంత చర్చలవలెనే కాన్పించుతున్నాయి. వారు తమ వాదనలను సమర్థించుకోడానికి మార్క్సిజాన్ని వినియోగించుకునే ప్రయత్నముకూడా చేయలేక పోయారు. వారు సమాజ విధానము మార్పు చేయడములో శాంతియుత పద్ధతుల గొప్పతనాన్ని గురించి బోధిస్తున్నారు. "శాంతియుత పద్ధతులు" వినియోగించుట ద్వారా పీడించేవారిని యితరులనుండి వేరుపరచి ఒంటరిగా చేయవచ్చును. గాన సోషలిజము గాంధీజం మిశ్రమమైన నూతన విధానము (New Syntheses) కావాలంటున్నాడు.

పట్వర్ధన్—జయప్రకాశ్

పట్వర్ధన్‌గారు చెప్పే, "సమాజిక మార్పులను చేయడానికి గాంధిగారు కనిపెట్టిన మానవత్వముతో కూడిన నవ్యమార్గాన్ని" గురించి కామ్రేడ్ జయప్రకాశ్ వ్రాసిన "సోషలిజము ఎందుకు?" అనే గ్రంథములో ఏమి వ్రాయబడిందో చూదాం: పట్వర్ధన్‌గారి ఉపయోగార్థము యిచట దాన్ని ఉదహరించుతున్నాను.

"గాంధిగారి అభిప్రాయాలు ప్రధానంగా సోషలిస్టుల పరిభాషలో సంస్కరణ తత్వానికి చెందినవి. వాని భాష మాత్రమే భారతీయులదిగాని సారాంశం అంతర్జాతీయమైనదే. సంస్కరణవాదుల ప్రధానోద్దేశ్యము ప్రస్తుత సమాజిక విధానము నిలబెట్టుటే—సంస్కరణ వాదము సామాజిక న్యాయం కలుగజేయడానికి గాక సమాజంలోవున్న అసహ్యకరమైన లోట్లను కప్పిపుచ్చడానికే ప్రయత్నించుతుంది."

గాంధి తత్వము సంస్కరణ వాదమని తానూ అంగీకరించానని పట్వర్ధను వాదించవచ్చు. ఏమంటే, గాంధీజీ స్వంత ఆస్థిని రద్దుచేయడానికి ఒప్పుకోడని అతడే చెప్పాడు. గాంధీయులు, "వర్గ కలహము వుందని అంగీకరించర"ని, పీడించేవారికి వ్యతిరేకంగా పీడితులవైపు స్థిరంగా నిలచి పోరాడరనికూడ అతడు అంగీకరించాడు. "వర్గ పోరాటంలో తాటస్థ్యం వహించుట ద్వారా గాంధీయులు తరచుగా పీడించేవారికే సహాయ పడతారు" అని కూడా చెప్పాడు. అంతే పట్వర్ధన్ వాదన యిలా వుంటుంది, 'మనము గాంధీ తత్వంలోని సంస్కరణ వాదాన్ని, కార్మిక వర్గ వ్యతిరేక భావాన్ని త్రోసివేద్దాము. కాని గాంధీజీ నైతికంగా గొప్పదైన శాంతియుత ప్రజా పోరాటమనే నూతన విధానాన్ని కనిపెట్టాడు. ఈ నూతన విధానం అభివృద్ధి చేసి వర్గ పోరాటములో వినియోగించవచ్చును. ఈ శాంతియుత విధానము ద్వారానే సోషలిజం స్థాపించడము సాధ్యమే."

సంస్కరణ తత్వం

ఈ వాదనకూ సంస్కరణ తత్వానికీ ఏమీ భేదము లేదు. రిఫార్మిస్టులు (సంస్కరణ వాదులు) మార్క్సు సిద్ధాంతాలకు మాటల్లో అంగీకారం తెలుపుతూనే శాంతియుత పరిణామం ద్వారా సోషలిజం వస్తుందని చెబుతారు. బెరన్‌స్టీన్, కెరన్‌స్కీ వగైరా రివిజనిస్టులు కూడ 'వర్గకలహాన్ని' అంగీకరించేవారే. కాని అవసరం, సమయం వచ్చినప్పుడు పీడిత వర్గాలు పీడించేవారిని విప్లవము ద్వారా ఎదిరించుటనే అంగీకరించేవారుకారు. కేపిటలిజమునుండి సోషలిజంలోనికి సమాజము మారే ముందు హింసాయుత విప్లవము అవసరమని అంగీకరించేవారుకారు. కాని మార్క్సు కమ్యూనిస్టు ప్రణాళికలో కార్మిక వర్గము విప్లవపోరాటము ద్వారా అధికారాన్ని స్వాధీనము చేసికొంటుందని స్పష్టముగా చెప్పాడు. అంటే బూర్జువా ప్రభుత్వాన్ని హింసాయుత పోరాటము ద్వారా పడద్రోయాలి. నూతన రాజ్యాంగ యంత్రమైన కార్మిక వర్గ నియంతృత్వాన్ని స్థాపించి ఓడిపోయిన కాపిటలిస్టు వర్గ చిహ్నాలను అణచివేయాలి. అపుడే సోషలిస్టు సమాజ నిర్మాణానికి అవకాశ మేర్పడుతుంది. ఇదే మార్క్సిజము.

'హింస' పనికిరాదనే వాదన నూతనమైనది కాదు. 19 వ శతాబ్దములోనే డాక్టరు డూహ్రింగ్ హింస వుపయోగించే వానిని నైతికముగా పతనము చేస్తుందని చెప్పాడు. దానికి జవాబు ఎంజెల్సు యిలా చెప్పాడు, "గర్భవతియైన ప్రాత సమాజమనే స్త్రీకి హింసాయుత విప్లవము మంత్రసాని వంటిది. విప్లవము సమాజాభివృద్ధికి అడ్డుపడే ఆటంకాలను తొలగించి, అణచివేసి, నూతన సమాజ నిర్మాణానికి దారి చేస్తుంది." "శాంతియుతముగా సోషలిజము స్థాపించవచ్చు ననుట వట్టి భ్రమ. ప్రభుత్వ యంత్రము యొక్క దౌర్జన్య స్వభావాన్ని, వర్గస్వభావాన్ని గ్రహించకపోవుటే ఈభ్రమకు కారణము. వర్గ పోరాట సిద్ధాంతాన్ని అంగీకరిస్తూనే ప్రభుత్వ యంత్ర దౌర్జన్య స్వభావాన్ని గుర్తించకపోవుట, దానిని బలవంతముగా పడదోయవలసి వస్తుందనే సంగతి తెలసికోకపోవుట మార్క్సిజాన్ని అంగీకరించకపోవుటే అవుతుంది." వర్గపోరాట సిద్ధాంతాన్ని బోధించుటతోనే మార్క్సిజం పూర్తి అయిందని బోధించుట మార్క్సిజంకాదు: అపార్థాలు కన్పించుట అవుతుంది. వర్గ పోరాటాన్ని అంగీకరించుటతోపాటు శ్రామిక వర్గ నియంతత్వాన్ని అంగీకరించితేనే మార్క్సిష్టు అవుతాడు" అన్నాడు లెనిన్—శాంతియుత ప్రజానీకయే సోషలిజాన్ని స్థాపింప గలుగుతుంది అనడం, మార్క్సు, లెనిన్ సిద్ధాంతాలను త్రోసిపుచ్చుటయే.

నైతిక వాదం

మనము ఉపయోగించే సాధనాలు మంచివి ఎన్నుకోవాలి అనే వాదన విచారించుదాము. మంచివి, చెడ్డవి అని ఏ కొలతతో నిర్ణయించాలి? వాస్తవిక స్థితిగతులతో సంబంధములేని అగమ్యగోచరమైన నైతిక సిద్ధాంతాల ననుసరించియా లేక మార్క్సిష్టు సూత్రాల ననుసరించా నిర్ణయించాలిసింది? పట్వర్ధన్ నైతిక సిద్ధాంతాల ననుసరించి మంచిచెడ్డల నిర్ణయించాలంటున్నాడు. మార్క్సుసు సూత్రాల ననుసరించి ఐతే మన మాలోచించాలిసింది ఫలానా సాధనాలు వినియోగించుటవల్ల దోచుకోబడుతున్న వర్గానికి ఎంత ఉపయోగ పడుతుంది, దోచుకొనే వర్గంయొక్క అధికారాన్ని ఎంతవరకు తగ్గించ గల్గుతుంది అని. అంతేగాని నైతిక సూత్రాలకు విరుద్ధమా? కాదా? అని కాదు నిర్ణయించాలిసింది. శాంతియుత పోరాటం పూర్తిగా నిరుపయోగమని త్రోసివేయుటకాదు యిచట సమస్య. పోరాట గమనంలో ఒక దశ వచ్చు (Certain Stage) వరకు శాంతియుత పద్ధతులు దోచుకోబడే వర్గము బలము, శక్తి సంపాదించడానికి వినియోగ పడతాయి: దోచుకునే వర్గం వెనక్కి తగ్గడానికి ఉపయోగ పడతాయి. అంతవరకు శాంతియుత పద్ధతులు "మంచి సాధనాలు"గానే యెంచబడతాయి. కాని హింసను, దౌర్జన్యాన్ని ఎన్నడూ వినియోగించరాదనే నైతిక వాదాన్ని పట్టుకు వ్రేలాడటం సోషలిజాన్నే వదలివేయడం అవుతుంది.

'హింస'ను గురించి లెనిన్

ప్రధాన సూత్రాలను గురించి స్పష్టముగా తెలసికొందాము. పెట్టుబడిదారీ సమాజము యొక్క నిర్మాణము భగ్నము గావించనిదే సోషలిజము స్థాపించబడదు అంటే హింసా దౌర్జన్యాలపై ఆధారపడిన బూర్జువా ప్రభుత్వానితో పోరాడనిదే ఇది సాధ్యపడదు. ఆప్రభుత్వము పీడితుల ప్రతి పోరాటాన్ని దౌర్జన్యంతో అణచివేయ పూనుకొంటుంది. అందుచే పీడితులు విజయం పొందడానికి హింసాయుత విప్లవము తప్పనిసరి అవుతుంది అనియే మార్క్సు, ఎంజెల్సు వ్రాతలు చెబుతున్నాయి. స్టేట్ అండ్ రివల్యూషన్ (ప్రభుత్వము—విప్లవము) అనే పుస్తకంలో లెనిన్ యిలా అన్నాడు. "హింసాయుత విప్లవము తప్పనిసరి అని ప్రజాసామాన్యానికి బోధించుట ఎల్లప్పుడు అవసరమనియే మార్క్సు ఎంజెల్సు చెబుతున్నారు. అట్టి ప్రచారము, ఆందోళన మానివేయడము మార్క్సిజాన్ని వదలివేయడమే."

పైగ్రంథాలనుంచి ఉల్లేఖించుటలో నా ఉద్దేశ్యము హింస, దౌర్జన్యాలకు సోషలిజము స్థాపనకు వున్న సంబంధము తెలియజేయుటకే. సోషలిజం కోసము పోరాడాలంటే దోచుకునే వర్గము తన అధికారాన్ని నిలబెట్టుకోడానికి వినియోగించే దౌర్జన్యాన్ని ఎదిరించడానికి సిద్ధపడాలి. ఈ పోరాటాన్ని జయప్రదముగా సాగించాలంటే మన ప్రత్యర్థులు చేయు హింసా దౌర్జన్యాలను ఎదిరించాలి. వారి పశుబలాన్ని ఎదిరించడానికి దౌర్జన్యాన్ని, హింసను ఉపయోగించడానికి జంకడమంటే సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించే దోపిడిగాండ్రకు లొంగి ప్రస్తుతమున్న దోపిడి విధానానికి దీవనలు యిచ్చుటవంటిదే. దోచుకొనబడే వర్గమైన కష్టజీవుల అన్యాయాన్ని తొలగించడానికి చేసే విప్లవదౌర్జన్యములో ఒక ఉన్నతమైన ఆశయముంది. అది వినియోగించుట నిజముగా నైతిక పతనము కాదు. నీతిశాస్త్రము ననుసరించి ఆలోచించి డూహ్రింగ్‌వలే బలప్రయోగమే అవినీతిగా ఎంచడం ముట్టరాని పాపంగా చూడటం, వేదాంతము కావచ్చు గాని మార్క్సిజము మాత్రం కాదు.

శాంతియుత పోరాటం—ఎపుడు అభివృద్ధికరమైనది?

కామ్రేడ్ పట్వర్ధన్ కనిపెట్టిన "శాంతియుత మార్గాల ద్వారా సోషలిజం స్థాపించడం" అనే సిద్ధాంతాన్ని మార్క్సిష్టు సూత్రాల ననుసరించి పరీక్షించాము. ఇదేమీ నూతన సిద్ధాంతము కాదనీ, వెనుక సంస్కరణవాదుల వాదనలే క్రొత్త మాటల్లోకి మార్చబడినాయనీ తేటతెల్లమయింది. అయితే మనప్రస్తుత ప్రజాపోరాటాన్ని ముందుకు తీసికొనిపోడానికి శాంతియుత మార్గాలు వినియోగపడవా? అనే ప్రశ్న రావచ్చును. గాంధీజీ ప్రారంభించిన శాంతియుత పోరాటము చాలా అభివృద్ధికరమైన పాత్రను వహించినదనే (ఉపయోగించిందనే) సంగతిని ఎవరూ కాదనరు. అది భారతీయులందరిని, బ్రిటీషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా ఐక్య పరచింది. హింసా దౌర్జన్యాలకు దూరముగా వుండుటవల్ల గాక విదేశ ప్రభుత్వానికి లొంగిపోయిన ప్రజాసామాన్యాన్ని, శాంతియుతముగానైనా సరే ఎదిరించుటను నేర్పింది. శాంతియుత ప్రజా పోరాటము శత్రువుయొక్క నిర్బంధచర్యలను ఎదిరించినంతవరకు అభివృద్ధికరమైనదే. గత శాసనోల్లంఘన ఉద్యమాలను పరిశీలించిన అవి శత్రువుపై ఒకవిధమైన ఒత్తిడి, బలప్రయోగము కావించాయనే స్పష్టపడుతుంది. ప్రజాసామాన్యమంతా ఐక్యముగా పోరాడవలసిన ఆవశ్యకతను గుర్తించనపుడు, పోరాటములో తగిన త్యాగము చేయగలిగిన చైతన్యము రానపుడు, శాంతియుత పోరాటము అట్టి చైతన్యాన్ని గలిగించడానికి సరియైన విధానమే.

సామ్రాజ్యవాదులు గాంధీజీ బోధించిన శాంతియుత ప్రజా పోరాటాన్ని ఎల్లపుడూ ఎదిరించారు. వారి వాదన ఏమంటే శాసనోల్లంఘన ఉద్యమం—నడిపే నాయకులు నీతి సూత్రాలు ఎన్ని బోధించినా—అరాజకానికి దారి తీస్తుందని. అంటే శాంతియుత సత్యాగ్రహం ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని కలిగించి సామ్రాజ్య వాదాన్ని నిర్భయంగా ఎదిరించే శక్తి నిస్తుంది. ఒక దశకువచ్చిన తరువాత ప్రజా శక్తులను కట్టుబాటొనర్చి పీడించేవారికి ఎదురునా నదుపుటకు తగిన తరిఫీను నిస్తుంది.

గాంధీజీ: శాంతియుత పోరాటం

కాని గాంధీజీ శాంతియుత పోరాట సాధనాన్ని పై దృష్టిలో చూస్తున్నాడా? లేదు. శాసనోల్లంఘనోద్యమ చరిత్రను గమనించిన గాంధీజీ ఎల్లపుడూ ప్రజలలో చైతన్యం వృద్ధిపొంది పోరాట శక్తి విజృంభించిన కొలదీ ఉద్యమాన్ని సంకుచిత పరచాడు. క్రమంగా సమిష్టి శాసనోల్లంఘనోద్యమంలో ప్రజాసామాన్య మంతను పాల్గొనునట్లు చేయుటకు బదులు, వ్యక్తి శాసనోల్లంఘనము వైపు మ్రొగ్గుతున్నాడు: సమిష్టి సత్యాగ్రహానికి రహస్యం పనికిరాదనీ, జైళ్లు నింపుటే ప్రధానంగా చేసే అనేక హద్దులు—పోరాటాన్ని వృద్ధిచేయడానికి గాక సంకుచిత పరచడానికి—ఏర్పరచాడు. తన ప్రత్యేక విధానం ద్వారా తాను విప్లవానికి సామ్రాజ్యవాదానికి మధ్య నిలుచున్నానని ఆయన చెప్పుకొంటాడు. రాజకీయ చైతన్యం వృద్ధిపొంది ప్రజా సామాన్యం ముందంజ వేస్తున్న యీ సమయంలో బానిస రాజ్యాంగ విధానానికి వ్యతిరేకంగా సమిష్టి సత్యాగ్రహంకూడ సాగించడానికి యిష్టపడుట లేదు. బ్రిటీషు ఇండియాలో మంత్రిపదవీ స్వీకరణ జరిగింది కాబట్టి ప్రజా పోరాటం పనికిరాదంటాడు. సంస్థానాలలో సైతం తరతరాలనుండి అనుభవించుతున్న నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగే సత్యాగ్రహాన్ని ఆపుచేయించాడు. రామదుర్గపై వ్యాసంలో గాంధీజీ యిలా అన్నాడు:—

"ఈ విషయమై పనిచేయుచున్న ప్రజా సేవకులందరికి యిది స్పష్టమైన హెచ్చరిక. ప్రజలందరు దౌర్జన్య రాహిత్యంలో తరిఫీదు పొందాలనే గట్టి నమ్మకం లేనిదే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించకూడదని ప్రతివారూ తెలసికోవాలి."

పోరాటాన్ని సంకుచితపరచే విధానం

ప్రస్తుతం గాంధీజీ చెప్పేదేమంటే, "మనోవాక్కాయకర్మల హింసను కాంగ్రెసువారు లందరు త్యజించనిదే ప్రజా ఉద్యమం పనికిరాదని." అందుచే గాంధీజీ యీ విధానాన్ని యింకా విశాల మొనర్చుతాడని తలంచుట కంటే భ్రమపుండబోదు. ప్రథమ దశల్లోకూడ శాంతియుత పోరాటము ప్రజా ఉద్యమాన్ని సంకుచిత పరుస్తుంది ఈ శాంతి సిద్ధాంతాలకు అంకురాలు భారతదేశపు మతాలనుండి వేదాంత సూత్రాలనుండి వచ్చాయి. కాని విరివిగా ప్రచారమవడానికి రెండు కారణాలు ఉన్నాయి: జాతీయ ఉద్యమానికి నాయకత్వం వహించిన బూర్జువా వర్గ అవసరాలకు యీ సిద్ధాంతము బాగా పనికివస్తుంది: వెనుకబడిన ప్రజా సామాన్యాన్ని సమీకరించుటకు ప్రథమ దశలలో వినియోగపడుతుంది. నేడు రాజకీయ చైతన్యము వృద్ధిపొంది ప్రజాఉద్యమం ఒక దశకు వచ్చింది: అందుచే 'అహింసా' సిద్ధాంతం నేడు ఉద్యమానికి సంకెళ్లుగా తయారయింది. ఒకపుడు శాంతియుత సత్యాగ్రహం ప్రజా ఉద్యమాన్ని సురక్షిత మార్గాల అభివృద్ధి చేయడానికి సాధనము (సహాయ నిరాకరణోద్యమంలో), తరువాత అది ప్రజా ఉద్యమాన్ని సంకుచిత పరచడానికి వినియోగించింది. (1930-32 శాసనోల్లంఘ నోద్యమం, ఈ మధ్య జరిగిన సంస్థాన ప్రజా పోరాటాలు).

నేడు "మనో,వాక్కాయకర్మల అహింసను పాలించాలనే" నినాదం అసలు పోరాటాన్నే రాకుండా చేయటానికి, కాంగ్రెసును పోరాటము సాగించే సంస్థ గాకుండా చేయటానికి వినియోగించబడుతూంది.

అహింస—జాతీయ ఐక్యత

అయితే జాతీయ కాంగ్రెసు దౌర్జన్య రాహిత్యము ద్వారానే స్వాతంత్ర్యము సంపాదించడానికి తీర్మానించింది కాన యీ సిద్ధాంతాన్ని ఆక్షేపించి, త్రోసివేయుట వలన ఎక్కువమంది కాంగ్రెసు సభ్యులకు దూరమౌతామని వాదించవచ్చు. ఒక సోషలిస్టు, జాతీయ ఐక్యతను కాపాడటానికి మనం 'అహింస'ను ప్రచారము చేయాలని వాదించాడు. మొట్టమొదట కాంగ్రెసు స్వాతంత్ర్యాన్ని శాంతియుత సక్రమ మార్గాల ద్వారా సంపాదించాలని తీర్మానించిందనే సంగతి మరచిపోరాదు. భారతదేశ పరిస్థితుల ననుసరించి ఇది తప్పనిసరి. కాని జాతీయమహాసభను ఐక్యపరచింది సంపూర్ణ స్వాతంత్ర్యనినాదమనే సంగతి మరువరాదు. పైగా కాంగ్రెసు మహాసభ యింకా గాంధీజీ చెప్పే 'మనోవాక్కాయకర్మల అహింసను' పాలించాలనే నియమాన్ని అంగీకరించలేదు. తీవ్రవాదుల అందరి కర్తవ్యము కాంగ్రెసు రాజకీయ ఆదర్శాని, కార్యక్రమాలకు హెచ్చుప్రాధాన్యత యిచ్చి ప్రచారము గావించుట. అటుల గాక పట్వర్ధన్‌గారివలె 'అహింసా' సూత్రాన్ని ప్రచారము చేయటూనదము, కాంగ్రెసు పునాదినే సంకుచితపరచ కోరుచున్నవారిని—పోరాటమేవలదనువారి చేతులను—బలపరచుట అవుతుంది. అహింస యొక్క నైతిక ఔన్నత్యాన్ని పొగడుట కాంగ్రెసులో చీలికలు కల్గించడమే అవుతుంది. కాంగ్రెసువాదులలో ఎక్కువమంది 'అహింసను' గాంధీగారు చెప్పే అర్థాన్ని అంగీకరించరనే విషయం అందరూ ఎరిగినదే. వారు యీ సిద్ధాంతానికి స్వాతంత్ర్యపోరాటానికి వినియోగపడునంత వరకే విలువ యిస్తున్నారు. అహింసా సిద్ధాంతాన్ని కాంగ్రెసు పటం

ధనలనుండి తొలగించనిదే కాంగ్రెసు కార్యక్రమమైన స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించలేమని (రాయివలే) చెప్పుట తప్పే: అయితే కాంగ్రెసు ఐక్యత కోసము అహింసను ప్రచారము గావించాలని చెప్పుటా (పట్వా ర్ధనువలె) తప్పే. ఈ రెండు మార్గాలూ కాంగ్రెసులో చీలికలు కల్గిస్తాయి. జాతీయఐక్యతను భగ్నపరుస్తాయి.

అహింస—సోషలిష్టుల ఐక్యత

పట్వార్ధనుగారి వాదం అన్నిటికంటే సోషలిస్టు ఐక్యతకు ఎక్కువ నష్టము కలిగిస్తుంది. అతని ఉద్దే శముకూడ అదిగానే కాన్పిస్తూంది. "మనము సోషల్ డిమాక్రేటుల పార్లమెంటరీ విధానమో లేక కమ్యూ నిస్టుల తిరుగుబాటుతత్వం, అవకాశవాదం, (ఆపర్చ్యూ నిజం) అధికారవాదమో (అథారిటేరియా నిజం)వీనిలో ఏదో ఒకమార్గమవలంబించాలి". అని కామ్రేడ్ పట్వర్ధన్ కొంత సోషలిస్టు పరిజ్ఞానం కల్గినవాడవడంచేత ఆ మాటల అర్థము ఎరిగియుండే విన్యోయోగించాడను కొంటాను. కమ్యూనిస్టుల పాలసీ తిరుగుబాటుతత్వం. అవకాశవాదము, అధికార తత్వము కాదని ఎరిగి వుండాలి. కాని ఆ మాటలు ప్రయోగించడంలో విశేష ముంది. కమ్యూనిస్టుల పాలసీన ఇన్సరిక్షనిస్టులని (చీటికీ మాటికీ తిరుగబడేవారని) తోసివేసాడంటే మార్క్సు-లెనిన్‌లు చెప్పిన హింసా యుత విప్లవాన్ని అంగీకరించుట లేదన్నమాట. అవకాశవాదులని (ఆపర్చ్యూనిస్టులని) పిలచుటలో సంయుక్త ప్రజా సంఘటన కార్యక్రమాన్ని నిరాక రించుతున్నాడని తెలియజేస్తూంది. అధికార తత్వమని (అథారిటేరియన్) నిరసించుటలో కార్మికవర్గ నియం తృత్వాన్ని. డిమాక్రెటిక్ సెంట్రలిజాన్ని అంగీకరించుట లేదన్నమాట. అంతే మార్క్సిజాన్ని లెనినిజాన్ని త్రోసివేసి సోషల్ డిమాక్రేటుల సంస్కరణ తత్వాన్ని అవలంబించు తున్నాడన్నమాట. పట్వర్ధన్ యిలా ముగించాడు:—"మాపార్టీ యితర సోషలిస్టు కమ్యూ నిస్టు ముఠాలవలే సోషలిస్టు ఆదర్శాన్ని నమ్ముతుంది. మరి గాంధీయులవలె శాంతియుత పద్ధతులను నమ్ము తుంది." అందుచే తన పార్టీ "శాంతియుత మార్గాల ద్వారా సోషలిజాన్ని స్థాపించ బూనుకొంది గాన పై గ్రూపులలో దేనితోను ఐక్యమొందజాలదు" అని అన్నాడు.

కామ్రేడ్ పట్వర్ధన్ తన వాదాన్ని పార్టీ ఒప్పుకొం టుందని ఆశించుతున్నటుల కాన్పించుతూంది కాని నే నెరిగినంతవరకు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ శాంతియుత మార్గాల ద్వారా సోషలిజాన్ని వరించలేదు. ఎలాగైతే నేమి పట్వర్ధన్ యీ మార్గము కోరుకొన్నాడు. అంటే మార్క్సిజాన్ని వదలి సోషల్ డిమాక్రేటులు, లేబర్ పార్టీల సంస్కరణవాదాన్ని స్వీకరించాడు. కమ్యూనిస్టు లతో ఐక్యతను త్రోసివేస్తూ ఈ పంథా కోరుకున్నాడు. కాని అతడు, అతనివలే ఆలోచించువారు, పార్టీ తమ సిద్ధాంతాన్ని అంగీకరించుతుందనుకోడము వట్టి భ్రమ. ఏమంటే కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో అత్యధికసంఖ్యా కులు సంస్కరణ వాదాన్ని అంగీకరించరు. సోషలిస్టు లలో చీలికలు కలిగించడానికి యిష్టపడరు.

—న్యూ ఏజ్.

లేఖలు

ఎయిడెడ్ ఉపాధ్యాయుల కడగండ్లు

విద్యాశాఖలో గవర్నమెంటువారి సహాయమును పొందుచు అన్నివిషయములందును గవర్నమెంటువారి మీదనే ఆధారపడుచు కేవలము నామమాత్రము మేనేజి మెంటు చేయు ప్రాథమిక పాఠశాలలున్నవను విషయ మంతా ఎరిగినదే. అంతియే గాక గవర్నమెంటువారు ప్రత్యేకము ఉపాధ్యాయులకని యిచ్చు స్వల్పవేతనము లలోనే (13 రూ) మేనేజరు అక్రమముగా కొంత మినహాయించుకొనుచున్నారనువిషయమంతా ఎరిగినదే.

గవర్నమెంటువారు యిట్టి అక్రమము జరుగ కుండుటకై 1—7—39 నుండి సర్వీసు రిజిష్టర్లను ఉపాధ్యాయుల కొసంగి, ఎంత జీతము పుచ్చుకొనని అంతే సంతకము చేయునట్లు కట్టుబాటు చేసియున్నారు అయినను మేనేజర్లు ఆ రిజిష్టర్లనుగూడా నామ మాత్ర ముగా చేసి యెప్పటి మాదిరిగా తమ తప్పుడు పద్ధతు లను కొనసాగించుటకు ప్రయత్నములు సలుపుచున్నారు. రిజిష్టర్లు ప్రారంభము చేయకముందే పాత పద్ధతుల ప్రకారం అనుసరింపని వారిని తీసివేసి క్రొత్తవారిని జేర్చుకొనుటకు యత్నించుచున్నారు. తక్కువ జీతముల కంగీకరించి యెక్కువ మొత్తములకు సంతకములు చేయ నిష్టపడనిచో ఉద్యోగము దక్కదని బెదరించు చున్నారు, తప్పుడు పత్రముల వ్రాసియిమ్మని బలవం తము చేయుచున్నారు. ప్రాక్టికలు కాని ఉపాధ్యాయు లను మరింత ఒత్తిడి చేయుచున్నారు. ఏ యుద్యోగము నకు కొఱగాక కేవలము యీ వుద్యోగమునే నమ్ము కొని యీ స్వల్ప జీతమునకే తృప్తిపడి దరిగానక యీ జీవిత సాగరమున దిక్కులేక కొట్లాడుచున్న యీవుపాధ్యాయుల విషయమున ప్రభుత్వమువారు ఇట్టి సమయములో పూనుకొని యిట్టి అక్రమములు జరుగ కుండా చేయగోరుచున్నాను.

అట్లు,
ఉపాధ్యాయుడు,
ఎ. వి. సుబ్బారావు.

* * *

దుగ్గిరాల ఓవరుసీరుగారి లంచగొండితనం.

పంటకాలవలకు నీళ్లువచ్చుట కిప్పటికే చాలా ఆలస్యమయింది. కృష్ణలో చాల నీరుండుటచే పెద్ద పెద్ద కాలువలకు నీరు వచ్చింది. కాని పంటకాలువలకు మాత్రం యిప్పుడింకా రయితులకు కావలసినంత నీరును సప్లయిచేయుటలేదు. యేలనన ఓవరుసీర్లకు లంచములు తీసుకొనే మామూలున్నది యీ విషయ ములో మా ఓవరుసీరుగారు యే మాత్రం వెనుదీయరు. తెనాలి తాలూకా చిలువూరు గ్రామానికి పాత తూము క్రింద (1వ నంబరు తూము) 180 యకరముల పొలము సాగవుతుంది. కాలువవచ్చి చాల దినము లయినప్పటికి పొలము సాగగుటలేదు. యెందువల్ల ననగా మాగ్రామ రైతులు యిప్పటివరకు లంచములివ్వ లేదు. వారి సాలుకి 30-0-0 రూపాయలు మామూలట, చాలా రోజులనుంచీ ఓవరుసీరుగారి ప్యూను మా గ్రామ పెత్తనదారుగారివద్దకు తిరుగుచున్నాడు. యివ్వాళ అనగా 1—7—39 వ తారీఖున మా గ్రామములోని రైతులు కొందరు 30-0-0 రూపాయలు ఓవరుసీరు గారికి తప్పనిసరిగా చెల్లించారు. కావున యీవిషయం లోకంకణం కట్టుకున్న కాంగ్రెసు మంత్రులు ఓవరు సీరు గార్లపై చర్య తీసుకొని తిరిగి వారికిచ్చిన 30-0-0 రూపాయలు యిప్పించిన యెడల బాగుండును. అటుల చేసిన యెడల యకరమునకు 0-2-9 ఖర్చు తగ్గించి నట్లగును. యీ విషయంలో పై అధికారులు తగిన చర్య గైకొని రైతులను యీ లంచములనే పిశాచ బాధను తొలగించెదరని నమ్ముచున్నాను.

ఇట్లు,
నూ॥ వెం॥ రంగారావు
చిలువూరు,
తుమ్మపూడి పోసు, గుంటూరు జిల్లా.

* * *

వుయ్యూరు డిమాన్స్ట్రేటరు గారి చర్యలు

చెరుకు పండించు రైతులకు సలహాలు చెప్పుటకు గాను శ్రీ జి. యల్. నరసింహారావుగార్ని డిమాన్స్ట్రే టరుగా సుమారు సంవత్సరము క్రిందట నియమించిరి. వారు మాకు సలహాలు చెప్పుట గాని, మా పొలములు చూచుటగాని యెన్నడు కని విని యెఱుగము. మేము ఆయన యింటికి వెళ్ళినప్పటికిని ఇంటివద్ద ఎప్పుడును కన్పించనందువల్ల నిరాశచెంది తిరిగి వచ్చుట తటస్థిం చుచున్నది.

చెరుకు ఫ్యాక్టరీకివచ్చు సీజనులో మా బీద రైతుల వద్దనుండి లంచములు తీసుకొని చెరుకు నరుకుటకు గాను పర్మిట్లు యిచ్చుచున్నారు. లంచము యివ్వని వారికి పర్మిట్లు త్వరగా యివ్వకపోవటమును, అకారణ ముగా చెరుకునకు ధర తగ్గించుచున్నాడు. రైతులకు సహాయము చేయుటకుగాను నియమింపబడిన వారే యిట్లు చేయుట చాలా అన్యాయముగా నున్నది.

ఈ విషయాలను పై అధికారులకు తెలియపరచి నాము. కాని యిప్పటివరకును తగు చర్య తీసుకో బడలేదు. డిమాన్స్ట్రేటరును తొలగించాలని రైతులు కోరుతున్నారు.

సురజాడ. } 18—6—39 } యన్. వి. కృష్ణయ్య

* * *

ప్యాసింజర్ల గోడు.

పూర్వమునుంచి శ్రీకాకుళము రేవులో పడవ దాటి నందుకు ప్రతి ప్యాసింజెరు అర్ధణా మాత్రమే యిచ్చు కుంటూ వుండేవారు. పూర్వమునుంచే కాదు. రివర్ రూల్సుకూడా అంతే. ఆ రివాజు పోగొట్టి ప్రస్తుతము ప్రతి ప్యాసింజెరువద్ద 2 అణాలు వసూలు చేస్తూ యున్నారు. పాపము! చాలమంది బీదలు యీ సిస్తు చెల్లించుకోలేక నానా బాధలు పడుతున్నారు. పూట కూటికిలేని యీ రోజులలో అర్ధణాకు నాలుగు రెట్లు వసూలు చేయడము చాల అన్యాయము. అట్టి యిబ్బం దులు కలుగకుండా శ్రీ గుంటూరు జిల్లా కలెక్టరుగార్ని దాని రూల్సు అమలు జరిపించవలెనని ప్రార్థిస్తూ, దానికి సంబంధించిన రహదారి ప్రజలను బీదల విషయమయి తగిన శ్రద్ధ తీసుకొని తొందరలో బీదలను పై కష్టము లకు లోనుగాకుండా చేయవలెనని కోరుచున్నాను.

ఇట్లు,
ఒక ప్యాసింజరు.

కథాంజలి

(వార్షిక సంచిక)

కథాంజలి వార్షిక సంచిక చక్కని కథలతో నిండి వుంది. కథలే గాక, రూపవాణి, అల్ఫే నియారాజు జీవితము కూడా ఈయబడినాయి. తెలుగు కథలతోబాటు దేశభక్తి (చైనాకథ) కుర్రవాడు (గోర్కీ— రష్యా కథ) అనేవికూడా ఈ సంచికకు పుష్టినిచ్చాయి. ఆణాకు కథల మాసపత్రికను సంవత్సరంనుండి అందజేయు చున్న కథాంజలి నిర్వాహకులకు తగిన ప్రోత్సా హం ఈయాలని కోరుతున్నాం.

అడ్రెస్ :— 32 క్రిష్ణప్పనాయక్ టాంక్ స్ట్రీటు, జి. టి. మద్రాసు.

★

తెలుగు తల్లి

(జాతీయ హాస్యరస పక్షపత్రిక)

యస్. ఆర్. శర్మగారి సంపాదకత్వాన వెలువడ్డ తెలుగు తల్లి రెండవసంచిక మాకం దినది. సంపాదకీయంలో కాంగ్రెసు సంఘాలకు మంత్రివర్గాలు లోబడి ఉండాలనే భావనను బల పఱచారు. సంపాదకీయంలో మరో శీర్షిక "అర వల ఆశయము". శీర్షికకు తగినట్లుగానే "అరవ బ్రదర్సు" మీద కొంచెం ఘాటుగా, జాతిద్వే షాన్ని కక్కుతూ వ్రాశారు. ఇంకా పద్యాలు కథలు, ఆనంద అణువులు, సినిమా కబుర్లు, సినిమా బొమ్మలూ ఉన్నాయి. మల్లాది అవ ధానిగారు సంస్కరించిన "క"గారి డైరీ మిగతా భాగం చదవాలని కుతూహలం కలుగచేస్తుంది. ప్రారంభదశలో ఉంది గనుక ఇంకా కొంత అభివృద్ధిచేయాలి.

వెల అర్థణా; సం॥ చందా రు. 1-4-0.

తెలుగు తల్లి, విజయనగరం.

★

తెలుగు టాకీ

సంపాదకులు : వమిడిపాటి శ్రీనివాసరావుగారు

52 పుటలు : అణా

ముఖపత్రంలో మరాటీ తార (ఇపుడు తెల్గు తారే) పద్మావతీ సాలిగ్రాం చిత్రం వున్నది. లోపల అనేక సినిమా తారల, తెలుగు డైరె క్టర్ల, ఫొటోలున్నాయి. పత్రికా, పత్రికలోని విషయాలూ, ఆకర్షవంతంగా ఉన్నాయి.

బొంబాయి మోషన్ పిక్చర్స్ కాంగ్రెస్‌కు సుభాసు పంపిన సందేశమూ, సత్యమూర్తిగారి ఉపన్యాసమూ, చందూలాల్ షా గారి ఆహ్వాన సంఘాధ్యక్ష ఉపన్యాసమూ, దుర్గాబాయి ఖోటే 'స్టూడియోలలో అవినీతి వర్తన' బాబురావు పటేల్‌గారి "ఫిలింకు కథేప్రాణం" అను వ్యాసాలు ఇవ్వడం ప్రశంసింపదగినది. వెంకట ప్పగారి 'టాకీ తారలు' మనే సినిమా తారలకు చక్కని హెచ్చరిక. ఇవిగాక ఫిలిం పరిశ్రమకు సంబంధించిన వార్తలు, విశేషాలు తెలుసుకో దగినవి ఎన్నో ఉన్నాయి.

కాని సూర్య భగవానులుగారి జపాను కథ ఈ 'ఫీల్డు'లో అవసరం లేదేమో? ఫిలింరివ్యూ లలో ఇంకా కొంచెం ధైర్యంగా, నిర్మొగమా టంతో, విమర్శించాలి. (అయితే, కళకు తోడ్పు డడానికే. సరోధానికి గాదు.)

ఫిలిం ఛేంబర్ ఆఫ్ కామర్సుమీద 'భరద్వా జుడు' లేవనెత్తిన విషయాలు సినిమాకళా పురో భివృద్ధికి ఎంతవరకు తోడ్పడతాయి? అని మా అనుమానం.

గ్రంథావలోకనం

ఇంతవరకు తెలుగులో సినిమా పత్రిక లేని కొఱతను దీర్చి "ప్రస్తుతం మాసపత్రికగావున్న యీ 'తెలుగు టాకీ'కి త్వరలో అభివృద్ధిని ఆనిస్తూ, పక్షపత్రికగాను, ఆ తర్వాత వార పత్రిక గా చేయాలని" సంకల్పించుకొన్న సంపాదకు లకు అందరూ సాయపడ గోరుచున్నాం.

—టి. వి. ఆర్.

★

ఆకలి మంటలు

రచయిత : కామ్రేడ్ శెట్టిపల్లి. 46 పేజీలు వెల 3 అణాలు. పుస్తకాలకు రైతాంగ గ్రంధ మాల, గుడివాడ అని వ్రాయాలి.

ఈ చిన్నిపొత్తం అండమాను దీవులలో బ్రిటిషు సామ్రాజ్యవాద అమానుష జైలు పరి పాలనకు బలియైన మహావీరసింగ్‌కు కుసు మాంజలిగా సమర్పింపబడింది. ఆచార్య రంగా గారి పీఠిక వుంది.

★

రచయిత తనకు నిత్యజీవితంలో వేరు వేరు సమయాల్లో కాన్పించిన హృదయ విదారక ఘటనలు రేకెత్తించిన వూహలనే, పుస్తకంగా ప్రకటించాడు. అదృశ్యాలు కల్గించిన ఆలోచ నలు వివరించుతూ, అట్టివానినే ప్రస్ఫుటితంగా ప్రకటించు వివిధకవులు రచించిన కార్మిక కర్షక గేయాలలోని భాగాలుగూడ జేర్చాడు. పుస్తకంలో ఒకే అభిప్రాయాన్ని సూచించు ఒకేరకపు ఘటనలు "ఎంగిలి విస్తళ్ళకొరకు పెనుగులాడు బిచ్చగాండ్ర" వంటివి పరిపరి ఉల్లేఖింపబడుటచే పునరుక్తి హెచ్చుగా గాన్పించుతూంది. గ్రంధకర్త తన లేఖినికివున్న చొరవతోపాటు, గాంభీర్యతను అలవాటు చేసి కోడానికి ప్రయత్నించాలి.

— మ. చం.

★

కమ్యూనిస్టులు — కాంగ్రెసు

అనువాదకర్త : "తాంతియా"

ప్రచురణ : ఆదర్శ గ్రంథమండలి, ఎల మర్రు, కృష్ణా. 32 పుటలు : వెల 1 అణా.

కమ్యూనిస్టులు జాతీయ ప్రతికూలురనీ. హింసావాదులనీ. కొందరిచే దుష్ప్రచారము చేయబడే యీరోజుల్లో ఈచిన్న కరపత్రం పాఠకులకు యదార్థస్థితిని తెలియజేస్తుంది. గత సంవత్సరం భారత కమ్యూనిస్టులచే ప్రకటించ బడిన ప్రణాళికకు, 13-2-39 వ తేదీని వెలు వడిన "నేషనల్ ఫ్రంట్" పత్రిక (మొదటి సంచిక)లో ప్రకటించబడిన సంపాదకీయ వ్యాసానికి, యిది అనువాదం. నేటి మన జాతీయ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర యెట్టిదో వివరిస్తూ, యీక్రింది విధంగా చెప్ప బడి యుంది: "భారతదేశంలో కార్మిక కర్షక సోవియటుల రాజ్యమును స్థాపించి మనం సామ్యవాదాన్ని సాధింపజూస్తున్నాము; కాని మనం వెంటనే చేయాల్సిన పని, భారతదేశపు ప్రజలకు బంధవిముక్తి చెయ్యడము, ప్రజా స్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడము.... భారత జాతీయ కాంగ్రెసు ఆధ్వర్యమున యిదివరకే సాధింపబడిన ఐక్యతను విస్తృతపరచి, దానిని స్వాతంత్ర్యం కొరకు, ప్రజాస్వామికముకొరకు పోరాడు భారత జాతీయైక్య సంస్థ (United National Front) గా మార్చాలి.... జాతీయ వ్యతిరేక ప్రయోజనపరుల విజృంభణము, దాడి. అధికమైనకొద్దీ జాతీయ సంఘటనయొక్క నాయకత్వములో సంస్కరణ మార్గమునూ, రాజీ ధోరణినీ, అవలంబించే భాగము తీవ్రవాద శక్తులపైని దాడి అధికపరుస్తోంది.... సోష లిస్టులు కమ్యూనిస్టులు — అతివాదులందరూ యేకమై ఇట్టి మహోత్పాతము జరుగకుండా చెయ్యాలి. సమ్మిళిత సంఘటనలోఉన్న విభేద వైఖరులను నిర్మూలించాలి. సమ్మిళిత సంఘ టనమునకు హృదయపూర్వకమైన మేటి నిర్మా తలు కావాలి."

తర్జుమా సులభంగాను, సరళంగాను, ఒక్క భావంకూడా చెదిరిపోకుండా ఉంది. 'గెటప్' కూడా ఆకర్షణీయంగా ఉంది.

★

హిందూ దేశము: రాజకీయాలు.

గ్రంథకర్త : కామ్రేడ్ కామేశ్వరశాస్త్రి

పబ్లిషర్సు : న్యూ పొలిటికల్ పబ్లిషింగ్ హౌస్, రాజమండ్రి.

78 పుటలు వెల : 4 అణాలు.

గ్రంథకర్త యీచిన్నపుస్తకంలో భారతీయ పెట్టుబడిదారీ వర్గానికీ, బ్రిటిష్ ప్రభుత్వానికీ, మధ్యగల స్పర్ధను సులభమైన తెలుగు భాషలో, ప్రజాసామాన్యానికి తెలిసేలాగు, స్పష్టీకరిం చారు. సామ్యవాదమే కార్మికవర్గానికి మోక్ష సాధనం అని నిరూపించారు.

అయితే నేటి మన సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలో కాంగ్రెస్‌యొక్క, ప్రజా సామాన్యంయొక్క, ప్రాముఖ్యతను గ్రంథకర్త గ్రహించినట్లు తోచదు. కాంగ్రెస్ నాయకత్వం పెట్టుబడిదారీ వర్గపు ఆశయాలనే కలిగియున్నప్పటికీ కాంగ్రెసు మాత్రం బ్రహ్మాం డమై ప్రజా సంస్థ అనీ, ప్రజా బాహుళ్యం యొక్క కోర్కెలు కాంగ్రెసు తీర్మానాలలో ప్రతిబింబింపబడుతున్నాయనీ, శాస్త్రిగారు మర చిపోయారు. "ఈ కష్టజీవులు తమ ప్రాణము లను యిచ్చి దేశానికి స్వాతంత్ర్యం కూరిస్తే, తమ కేమి లాభంవస్తుంది? స్వాతంత్ర్యం ఎవరి కొఱకు? స్వాతంత్ర్యం వస్తే దేశం ఎలా వుం టుంది?" అని సందేహం వెలిబుచ్చారు. కరాచీ కాంగ్రెసులో ప్యాసైన ప్రాథమిక హక్కుల తీర్మానం, ఎసంబ్లీ ఎన్నికలప్రణాళిక, ఫెయిజ్ పూర్ రైతాంగపు కోర్కెల ప్రణాళిక, చూస్తే కాంగ్రెసు ఎట్టి సమాజ నిర్మాణం కావాలంటు న్నదో, భారతీయుల నేటి అధమాధమ స్థితి కంటె అది ఏ విధంగా వేయిరెట్లు మెరుగో, తెలుసుకోవచ్చు. ఈ ప్రణాళికలను కాంగ్రెసు నాయకత్వం చాల విషయాలలో ఆచరణలో పెట్టడం లేదనే మాట నిజం. కాని, వాటిని ఆచరణలో పెట్టేటట్లు ప్రజా ఉద్యమాలను లేవ దీయడం నేడు సోషలిస్టుల ప్రధాన కర్తవ్యం. ఎందువల్లనంటే, కాంగ్రెసు బ్రిటిష్‌ప్రభుత్వంతో పోరాడే ప్రజాసంస్థ, స్వరాజ్యం లేనిదే సోషలి జం కలలోనివార్త. "ముందు స్వతంత్రం, తరువాత సోషలిజం అనేమాట లేనేలేదు, ప్రజల్ని మోసం చెయ్యడానికే యిలా చెప్తు చున్నారు. సోషలిజమే మనకు నిజమైన స్వాతంత్ర్యం" అని 65 వ పుటలో వ్రాశారు. ఈ అభిప్రాయాన్ని ప్రచారంచేసే కమ్యూని స్టులు 1935 కి పూర్వం పొరబాటు చేశారు. ఇప్పుడ పొరపాటును సవరించుకొని, జాతీయైక్య సంఘటన కార్యక్రమాన్ని కాంగ్రెసుచే ఆచర ణలో పెట్టించ డానికి పూనుకున్నారు (దత్తు బ్రాడ్లీ థీసిస్; భారత కమ్యూనిస్టుల ప్రణాళిక; ఫెయిజ్‌పూర్ థీసిస్).

మరొకచోట

"గాంధీగారికి ప్రజలయెడల గౌరవ విశ్వాస ములు లేకపోయినను, ప్రభుత్వము యెడల మాత్రం పూర్తిఅయిన గౌరవ విశ్వాసము లున్న"వనడం సత్యదూరం. సెక్టేరియనిజం అనిపించుకొంటుంది.

కాంగ్రెసు మంత్రివర్గాల విషయంలోకూడా గ్రంథకర్తచేసిన విమర్శన సెక్టేరియన్ పోక డలతో కూడియుంది. "రయితులకు, కూలీలకు వీరు (కాంగ్రెసు నాయకులు) పదవులలోకి రాకుండా ఉన్నప్పుడు వుండే కొంచెం స్వాతం త్ర్యం కూడా లేకుండాపోతోంది. కష్టజీవులమీద కాల్పులు మాత్రం అదనపు విలువ కనిపిస్తోంది. రైతులకు జమీందార్లనుండి కష్టాలు యెక్కు వయాయి" అని 31 వ పుటలో వ్రాయబడి ఉంది. ప్రజల పౌరసత్వపు హక్కుల విషయ ములో నేడు కాంగ్రెసు మంత్రులు ప్రజా ప్రతి కూల వైఖరిని ప్రదర్శిస్తున్నప్పటికీ, ప్రజోప యోగ కార్యాలు కొన్ని చేయకపోలేదు. వాటిని గురించి యెత్తకపోవడం దురదృష్టం. జస్టిస్ మంత్రివర్గం కంటె కాంగ్రెస్ మంత్రివర్గంలోనే రైతుల, కూలీల, కష్టాలు ఎక్కువయినాయని అర్థం వచ్చేభాష వ్రాయడం బాధ్యతా రాహి త్యాన్ని తెలియజేస్తోంది.

మొత్తంమీద పుస్తకం ప్రతికూల విమర్శ లతో నిండియుంది. కాంగ్రెసు జాతీయైక్య సంఘటనా కార్యక్రమాన్ని అమలు పరిచేటట్లు చేయడానికి ప్రజా సామాన్యము, కాంగ్రెసు వాదులూ, సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఏమి చేయాలో సూచించబడలేదు.

— కం. స.

దిగంబర విగ్రహాలు

(6 వ పేజీ తరువాయి) జనం ఈ విగ్రహాల్ని, చైనాపాత్రని లోపలికితీసుకెళ్లారు. ఇప్పుడు దౌనా ఏమీ అభ్యంతరం చెప్పలేదు. రోషంతో ఏమి చెయ్యాలో ఆమెకు తోచలేదు. మాట్లాడకుండా ఇంటిలోకిపోయి కూర్చుంది. చైనా పాత్రని ఇంటిలో పెడదామని ప్రయత్నించారు. కాని గుమ్మం పట్టలేదు. అరుగుమీదే ఒక మూలగా పెట్టారు. విగ్రహాల్ని చూడడానికి వచ్చిన జనంతో ప్రాంగణమంతా కిటకిటలాడిపోయింది. విగ్రహాల్ని చూచివాళ్లు చేసే గోలతో ఆకాశమంతా నిండిపోయింది.

ఈ జనం త్వరగా వదలి పోయేలాగలేరు. అప్పుడు స్టీఫెన్ ఇంత గడ్డితెచ్చి ఆ విగ్రహాలకి చుట్టబెట్టాడు. జనం చల్లచల్లగా వెళ్లిపోయింది.

★

మూడునెలలు గడచిపోయాయి. ప్రజలెప్పుడూ ఒక్క విషయాన్నే జ్ఞాపకం పెట్టుకోరు. క్రమక్రమంగా ఈభవనం, పంచుకున్న వస్తుసామాగ్రి, విగ్రహాలు ఇవన్నీ వారి మనోదృశ్యాలనుండి తొలగిపోయాయి. ఇప్పుడు వారి నందరిని కలవరపరిచేది ఒకే ఒకసమస్య. వ్యవసాయపు రోజులు వస్తున్నాయి, ఈజమిందారీ భూమినంతనీ ఎల్లా పంచుకోవడం? అని. ఒక్క పంటతో గ్రామాలన్నీ బంగారంతో తులతూగవచ్చు!

ప్రతిరోజూ సాయంకాలం గ్రామంలోని పెద్దలంతా ఒకచోటజేరి ఈవిషయమే చర్చించేవారు. మన స్టీఫెన్ అచర్చలలో తీవ్రంగా పాల్గొంటూ వుండేవాడు. ఒక్కొక్క రోజు ఈచర్చలు రాత్రి చాలా పొద్దుపోయేవరకు కూడా సాగుతూవుండేవి. చర్చముగిసి స్టీఫెన్ ఇంటికిరాగానే, చీకటిలో నిలబడివున్న ఆతెల్లటి శిలావిగ్రహాలు అతని దృష్టిని ఆకర్షించేవి. కొంచం దూరంగానే నిలబడి వాటికేసి చూస్తూ వుండేవాడు. అక్కడే కాసేపు అటు ఇటు పచార్లుచేసేవాడు. పెద్దమనుష్యులని పిలవబడే వాళ్లు ఇంత అసహ్యకరమైన వాటిని పెట్టుకుని ఎల్లా ఆనందించేవారా? అని తలపోసేవాడు. ఈవిగ్రహాలు తెచ్చిన కొత్తరోజుల్లో దౌనా చేసిన గందరగోళమంతా అతనికి జ్ఞప్తికివచ్చేది. ఏరోజు కారోజు వాటిని బద్దలుకొట్టేస్తానంటూ వుండేది. తను వారిస్తూవుండేవాడు. అందరిలాగే తానుకూడా వాటిని గురించి మరచిపోయేటందుకు ప్రయత్నించేవాడు. కాని ఎప్పుడూ కంటికి కనబడే వస్తువుల్ని గురించి, అందులోనూ ఇల్లాంటి వింతవస్తువుల్ని గురించి ఎల్లా మరచిపోవడం? అవిగ్రహాలు ఎప్పుడూ అతని మనస్సులో మెదులుతూనే వుండేవి. చివరికి ఒకరోజున తండ్రివద్దకువెళ్లి అడిగాడు. "దాదా! ఇంతరోత కలిగించే విగ్రహాల్ని చూచి గొప్పవాళ్లనుకునేవాళ్లు ఎల్లా ఆనందించేవారు?"

దాదా బోసినోరు చప్పరించి సమాధానం చెప్పాడు. "నాయనా! గొప్పవాళ్లనుకునేవాళ్ల సంగతి ఎవరికి తెలియను? వాళ్లకి సిగ్గుబిడియాలుండవు!....నేను ఎరుగున్న జమీందారొకడుండేవాడు. ఆయన కప్పల్ని తినేవాడు.... ఇప్పుడు మన జమీందారిణిని చూడు. ఆమె ఇప్పుడు విరాగి; భక్తురాలు; పెద్ద "చర్చి" కట్టించింది. ఆమె ఇంట్లోకూడ ఇల్లాంటి విగ్రహమే ఒకటి పెట్టుకుందిట."

"అయితే, దాదా అనలిటువంటి బొమ్మల్ని ఎందుకు పెట్టుకుంటారు వాళ్లు?"

"ఆ! అదో రోగం" అన్నాడు తాత. కాని స్టీఫెన్ సందేహం మాత్రం తీరలేదు.

★ ★ ★

ఒకనాడు ఉదయాన్నే మంచు బాగా కురుస్తోంది. స్టీఫెన్ తన గుర్రంమీద జమీందారు భవనంకేసి షికారు బయలుదేరాడు. పాడుపడిన ఆ భవనంలో ఎవరో వున్నట్లు తోచింది. గేటువద్ద గుర్రాన్ని దిగిలోపలికి పోయాడు. ఇదివరకు ఆ విగ్రహాలున్న గదిలో రంపపుకోత వినబడింది దగ్గరకు వెళ్లాడు. గొర్రెబొచ్చు కోటు తొడుక్కొని, మెత్తనిబొచ్చు టోపీ పెట్టుకుని ఒక అతను చిన్నచేరంపంతో పటాల 'ఫ్రేము' ముక్కల్ని కోస్తున్నాడు. "ఎవరు నువ్వు" అంటూ మనిషి దగ్గరగా వెళ్లాడు. అతడు ఉలికిపడి స్టీఫెన్‌కేసి చూశాడు. స్టీఫెన్ అతన్ని గుర్తుపట్టాడు "ఓ! ఐవాన్ ద్రూకిన్ నువ్వా ఏమిచేస్తున్నావు?" అన్నాడు. ఐవాన్ అవూళ్లో వండ్రవనిరేవని చేస్తుంటాడు. "ఈ ఫ్రేముని కోస్తున్నాను" అని స్టీఫెన్‌ను ఆహ్వానించాడు.

"ఇక్కడి కాన్వాసు బొమ్మలన్నీ ఏమయాయి" అని అడిగాడు స్టీఫెన్.

"ఆడవాళ్లు తలొకముక్క చింపుకుపోయారు. చొక్కాలు, షరాయిలు కుట్టుకున్నారు."

స్టీఫెన్‌కు ఆశ్చర్యం వేసింది. "వీళ్లదుంపతెగ! రంగులతో 'పెయింటు' చేసిన కాన్వాసు గుడ్డని చొక్కాలెల్లా కుట్టించుకున్నారు?"

ఐవాన్ ఆకథ నంతని స్టీఫెన్‌కు విడమర్చి చెప్పాడు. ఒకరోజున అయిదారుగురు ఆడవాళ్లీ గదిని చూడ్డానికి వచ్చారు. అందులో ఒకావిడ ఈ కాన్వాసుగుడ్డని చూచి, అబ్బ! ఎంత బాగుంద్రా ఈగుడ్డ, షరాయిలు కుట్టించుకోడానికి! అంది. కూడావచ్చినవాళ్లు ఔనంటే ఔనన్నారు. ఫ్రేములలోంచి దానిని వీకి ఎవరికి కావలసిన ముక్కలు క్రింద వాళ్లు కత్తిరించుకుపోయారు. పెయింటుచేసిన రంగు పోవడానికి ఉడకబెట్టారు. ఆడవాళ్ళొక విచిత్రమైన జాతి.

"సరేగాని, ఈ 'ఫ్రేము' ముక్కలతో నీ వేమి చేస్తావ"ని స్టీఫెన్ ప్రశ్నించాడు. ఐవాన్ తాను చేయబోయేపనిని విశదపర్చాడు. అతని ఆలోచనకి స్టీఫెన్‌కు సంతోషం కలిగింది "నిజమే! తెలివిగలవాళ్లు ప్రతివస్తువుకి ఏదో ఉపయోగం కనిపెడుతూనే వుంటారు. కాని, నా సంగతిచూడు. ఆ చైనాపాత్ర, శిలావిగ్రహాలు తీసుకెళ్లానన్నమాటేగాని వాటిని ఎల్లా వుపయోగించాలో తోచడంలేదు." అని నిట్టూర్పు విడిచాడు.

ఐవాన్ అతని, సమాధానపరిచాడు. "ఏవస్తువునైనా ఒక్కసారిగా ఉపయోగించుకోలేం. సమయం వచ్చినప్పుడే అవి ఉపయోగపడతాయి. ఎందుకు, రేపు పంట రోజుల వచ్చాయంటే. ఆ రెండు విగ్రహాల్ని, పంటచేలో దిష్టిబొమ్మలులాగ ఉపయోగించవచ్చు. చైనా పాత్రలో దోసకాయ వూరగాయ పెట్టుకోవచ్చు." ఈ సలహా స్టీఫెన్‌కు ఎంతో నచ్చింది. ఒక్కడికి ఏమీ తోచనప్పుడు నలుగురితో సంప్రదించాలి. సమిష్టి సమాలోచన ఎంతమంచిది! అనుకున్నాడు.

ఐవాన్ చెప్పిన సలహా వూరికే పోలేదు. వూరగాయరోజులు వచ్చాయి. చైనాపాత్రలో దోసకాయ వూరగాయ పెట్టడానికి నిర్ణయించబడింది. దౌనా మెల్లిగా తాతదగ్గరికి వెళ్లి అడిగింది. "చైనాపాత్రలో దోసకాయ వూరగాయ పెట్టాలనుకుంటున్నాము"ని. తాతకి సరిగ్గా వినబడలేదు. విసుగుతో తల నటునిటువూపాడు. "అబ్బ! నేనిప్పుడెక్కడికి వెళ్లలేను. నా నడుం లాగుతోంది."

"అబ్బే! నే నిప్పుడెక్కడికి వెళ్లమనడంలేదు మీ చైనాపాత్రలో వూరగాయ పెడదామనుకుంటున్నాము" అంది దౌనా.

తాత ఏమీ చెప్పలేకపోయాడు. అరుగుమీద ఆ పాత్రను, అందులోపడవేసిన చీపురుకట్టలు, బ్రష్‌లు, చెప్పుల జోళ్లు తీసి, శుభ్రంచేసి అందులో దోసకాయ వూరగాయ పెట్టారు. తాతమాత్రం, అరుగు మీద నడుకున్నప్పుడల్లా దీర్ఘాలోచనాపూరిత నేత్రాలతో కాళీగావున్న ఆ మూలకేసి చూస్తూ వుండేవాడు.

★

రోజులు మామూలుగానే గడచి పోతున్నాయి. ఒకరోజున ఇద్దరు, మిలిటరీటోపీలు పెట్టుకుని, రివాల్వర్లు చేత్తోపట్టుకుని ఆ గ్రామానికి వచ్చారు. తిన్నగా గ్రామపెద్ద యింటికి వెళ్లి కొన్ని ప్రశ్నలు వేశారు. అందులో మొదటిది. "జమీందారు భవనంలోనుంచి తెచ్చిన చైనాపాత్ర, విగ్రహాలు ఎక్కడ వున్నాయి?" ఆ గ్రామ పెద్ద ఏవో నాలుగు దొంగ కబుర్లు చెప్పి వాళ్లకంటిలో దుమ్ము కొట్టడానికి ప్రయత్నించాడు. కాని లాభం లేకపోయింది. ఆ వచ్చినవాళ్లు, జమీందారు భవనంలో నుంచి తీసుకుపోయిన, వస్తువులన్నీ తీసుకురావడానికి తమకు 'ఆర్డర్లు' వున్నాయని, కప్పిపుచ్చడానికి ప్రయత్నిస్తే లాభం లేదని ఖచ్చితంగా చెప్పివేశారు.

వాళ్లంతా కలసి స్టీఫెన్ ఇంటికివచ్చారు. చైనాపాత్రని, విగ్రహాల్ని అప్పజెప్పమన్నారు. పాత్రలో దోసకాయ వూరగాయ పెట్టుకున్నారన్న సంగతివిని ఆ ఆఫీసర్లు కడుపుబ్బేలాగ నవ్వారు. అందులోఒకడు "చారిత్రిక వస్తువుల్ని ఇల్లాగేనా గౌరవించడం" అన్నాడు. వెంటనే కాళీచేసి ఇమ్మన్నారు. స్టీఫెన్ ముందుకువచ్చి "కామ్రేడ్స్! మీరు పట్టణవాసులం కదా అని పల్లెటూరి రైతులమైన మమ్మల్ని దబాయించుతున్నారు, మీకోవిషయం చెప్పదలచుకున్నాను, ఆరోజులు పోయాయి. వూరగాయ అంతా అయిపోయేవరకు ఆపాత్ర ఇవ్వడం అసంభవము" అన్నాడు కోపంతో.

ఆ మిలిటరీవాళ్లు వూరుకోలేదు. ఒకచేత్తో ఆర్డరు, రెండోచేత్తో రివాల్వరు చూపెట్టారు. వెంటనే ఇచ్చితీరాలన్నారు. దౌనావచ్చి మంచి మాటలతో వాళ్లని ఒప్పించడానికి ప్రయత్నించింది. విగ్రహాలు రెండూ తీసుకుపోయి పాత్రను మాత్రం వదలిపెట్టమని బ్రతిమాలింది. వాళ్లు అన్నీ తీసుకువెళ్లడానికే వచ్చారుగాని కొన్నిమాత్రమే తీసుకుపోడానికి రాలేదు. దౌనా మంచిమాటలేమీ పనిచేయలేదు. విగ్రహాలు, చైనాపాత్ర, వాటితోపాటు ఇతరఇళ్లల్లో వుండే కుర్చీలు, బల్లలు, గడియారాలు ప్లేట్లు మొదలైనవన్నీకూడా పోగుచేసి తీసుకుపోయారు. ఇది జరిగిన మూడురోజుల వరకు స్టీఫెన్‌కు మనస్సు మనస్సులోలేదు. చాలా కోపంగా వున్నాడు. ఇదివరకున్న 'పెద్దమనుష్యుల'కు బదులు ఈరకరం 'పెద్దమనుష్యులు' వచ్చి దిగంబర విగ్రహాల్ని తీసుకుపోతున్నారనుకున్నాడు.

★ ★ ★

కాలచక్రం మామూలుగానే తిరిగిపోయింది. ఆరుసంవత్సరాలు గడిచాయి. తాత చనిపోయాడు. స్టీఫెన్‌కొడుకు మైకోల్కా, ఎలిమెంటరీ స్కూలు చదువు పూర్తి అవుతోంది. స్కూలుకు సెలవులిచ్చేముందు వాళ్ళమేష్టారు, మరికొందరు విద్యార్థులతో, మైకోల్కా పట్టణం చూడడానికి పోయాడు. పట్టణంనుంచి తిరిగి రాగానే పెద్ద ఆతురతతో తండ్రిదగ్గరకి పరుగెత్తి "నాన్నా! నాన్నా! మన చైనాపాత్ర, విగ్రహాలు, మ్యూజియంలో వున్నాయి నాన్నా!" అన్నాడు.

స్టీఫెన్‌కి ఎంతో ఆశ్చర్యము కలిగింది, 'వాటిమీద ఏమైనా గుడ్డకప్పారా, లేక అల్లాగే వుంచేశారా?' అని ప్రశ్నించాడు. దిగంబరంగానే వున్నాయని కుర్రాడు జవాబుచెప్పాడు. భార్యాభర్త లిద్దరూ ఒకరి మొగంకేసి ఇంకొరు చూసుకున్నారు. వారికింకా దీన్నిగురించి తెలుసుకోవాలని కుతూహలం కలిగింది. కుర్రవాడ్ని అనేక ప్రశ్నలు గుచ్చిగుచ్చి అడిగారు వాడు అవిగ్రహాలు పూర్తిగా దిగంబరంగానే వున్నాయని చెప్పాడు.

మైకోల్కా తాను పట్టణంలో చూచిన విశేషాలన్నీ మిత్రులకు చెప్పడానికి వీధిలోకి పరుగెత్తాడు. వాడు వెళ్లిపోయిన తరువాతకూడ భార్యాభర్త లిద్దరికి కొంచెంసేపు ఈ విగ్రహాలను గురించే సంభాషణ జరిగింది. సంభాషణలో స్టీఫెన్ అన్నాడు: "దౌనా, మనం అవిగ్రహాల్ని ఇంటో పెట్టుకోడానికే సిగ్గుపడ్డాంకదా! ఇప్పుడు వాళ్ళు మ్యూజియంలోనే పెట్టేశారు! కారణం ఏమైవుంటుంది?" అని.

"ఆ! ఏముంది, ప్రజలకు మతిపోయింది. వాళ్లంతా చెడిపోయారు." అంది దౌనా.

"అబ్బే! అది కాదు. ఇంకా ఏదో విశేషం వుండివుంటుంది." అన్నాడు స్టీఫెన్.

తరువాత, ఒక ఆదివారంనాడు, పాలు, వెన్న, కోడిగ్రుడ్లు పుచ్చుకుని, స్టీఫెన్, దౌనాలు బండి కట్టుకుని పట్టణానికి వెళ్లారు. పాలు వెన్న అమ్మే మార్కెట్టుపద్దనే టౌన్ హాల్‌వుంది. అక్కడే "టౌన్ మ్యూజియం" అనే బోర్డు కూడా కట్టబడివుంది. స్టీఫెన్ బండిలోనుంచే తొంగి చూచాడు. మ్యూజియంలోకి ఎవరెవరు వెడుతున్నారో తెలుసుకోడానికి. ఒక బడిపిల్లల జట్టు లోపలికి వెళ్లింది. వారితో ఒక కళ్లజోడు పెట్టుకున్న స్త్రీ, నెరిసిపోయిన గడ్డంగల ఒక పురుషుడూ కూడా వెళ్లారు. వాళ్ల తరువాత ఫ్యాక్టరీ కూలీలు ఇంకొకజట్టు వెళ్లారు. ఇల్లాగే రకరరకాల వాళ్లంతా లోపలికి వెళ్లారు.

స్టీఫెన్ మెల్లిగా బండి దిగాడు. బట్టల్ని అంటుకున్న గడ్డిపరకల్ని దులుపుకుని చొక్కా సరిచేసుని భార్యతో "దౌనా! ఈ వస్తువులు జాగ్రత్తగా చూస్తూ వుండు" అన్నాడు.

"ఎక్కడికి వెళుతున్నారు" అంది దౌనా.

"ఇక్కడికే, మ్యూజియంలోకి వెళ్లివస్తాను." అని చెప్పి లోపలికి పోయాడు. అడుగడుక్కి వెనుకనుంచి ఎవరో పిలిచి, అదేంవని అని అడుగుతున్నట్లుగా అనుమానంతో నడుస్తూ వెళ్లాడు. గేటుదగ్గర కళ్లజోడు పెట్టుకున్న ఒక అందమైన అమ్మాయి టిక్కెట్లు అమ్ముతోంది. స్టీఫెన్ వెళ్లగానే ఎంతో మర్యాదతో ఆహ్వానించి లోపలికి మార్గం చూపింది.

స్టీఫెన్ మెల్లగా లోపలికి వెళ్లాడు, అవన్నీ చూస్తోంటే అతనికి ఎక్కడో వున్నట్లుగా వుంది. గుమ్మానికి ఎదురుగా ఎర్రని స్టాండ్ మీద ఆ స్త్రీ విగ్రహం పెట్టబడి వుంది. బడిపిల్లల్ని వెంటబెట్టుకు వచ్చిన గడ్డపుమనిషి, కళ్ళజోడు పెట్టుకున్న అవిడ, ఆ విగ్రహం చుట్టూ తిరుగుతూ అన్ని వైపులనుంచీ దాని

(మిగతా ప్రక్క పేజీలో)

ఆంధ్రప్రభలో సమ్మె

జమీన్‌రైతు సంపాదకుని చర్యను ఖండించుట

నెల్లూరు ప్రెస్ కార్మికుల తీర్మానములు

పై యూనియన్ అవసర సమావేశము అ. కేశవులుగారి (యూనియన్ అధ్యక్షుడు) అధ్యక్షతను సమావేశమై గావించిన తీర్మానములు.

1. ఆంధ్రప్రభలో సమ్మె చేయుచున్నపుడు ఆసమ్మెను భగ్నము చేయుటకు నెల్లూరు వెంకట రామానాయుడు(జమీన్ రైతు సంపాదకులు)గారు తన ప్రెస్‌లో పని చేయుచున్న ముగ్గురి పనివాండ్లను పంపుట మహాద్రోహమని యీ సభవారు వారి చర్యను ఖండించు చున్నారు.

2. ఎంత వద్దని వాదించినను, యూనియన్ తంతి చూపించినను, సమ్మె భగ్నము చేయుటకు పని చేయబోయిన ఆర్. రామలింగు, అ. రాఘవయ్య, అ. వీరరాఘవయ్య గార్లను యూనియన్‌నుండి తొలగించడమైనది. తగిన సంజాయిషి, అపరాధము ఇవ్వనంత వరకు తిరిగి యూనియన్‌లో చేర్చుకోబడరు.

3. ప్రతివర్కరూ, మద్రాసుకు ఎవ్వరిని పోనివ్వకుండా జాగ్రత్తగా కనిపెట్టి పనిజేస్తూ ఉండాలి.

4. జమీన్‌రైతు ప్రొప్రయిటరు, సమ్మె భగ్నము చేయుటకు తోడ్పడుచూ తన ప్రెస్‌లోనివారినే పంపించుటచే వారి ప్రెస్‌లోని ఇతర వర్కర్లెవరూ, ఎక్స్‌ట్రావర్కు చేయకుండ వలసినదిగా యీసంఘము హెచ్చరించు చున్నది. ఆంధ్రప్రభ సమ్మె ముగియునంత వరకు మరితర ప్రెస్ వర్కర్లెవరు జమీన్ రైతు ప్రెస్‌కు పనికిగాని, ఎక్స్‌ట్రాపనికిగాని పోకుండవలసినదిగా ఈ సంఘము హెచ్చరించుచున్నది.

ఇట్లు
రావి ఆదిశేషయ్య, ప్రధాన కార్యదర్శి.

★

బెజవాడ, కాకినాడలలో ప్రెస్ వర్కర్ల యాజమాన్యమున జరిగిన బహిరంగ సభలలో ఆంధ్రప్రభ యజమానుల చర్యను నిరసించుచూ మద్రాసు కార్మికులకు సానుభూతి చూపుచూ తీర్మానించబడెను.

★

బి. శ్రీనివాసరావుగారి అరెస్టు

కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శియగు బి. శ్రీనివాసరావుగారిని, గోవిందనాయకర్, ఆర్ సారంగపాణి నాయుడు అనువారలను 75 సెక్షన్ (సి పి. ఎ) ఇం.పీ. కో. 341 సెక్షన్ క్రిందను యస్. బాలుస్వామినాయుడును 75 సెక్షన్ సి. పి. ఎ క్రిందను నిన్నసాయంత్రము అరెస్టుచేసి నేడు సెకండు ఛీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు ఎల్. ఆర్. వెంకట్రామయ్యరు ఎదుట విచారణకు పెట్టిరి.

శ్రీనివాసరావుగారు తమపై మోపబడిన నేరమేమియో చార్జి షీటులో ఏమియున్నదో తామింకనూ చూడలేదనియూ, తమ తరపున వకీలును పెట్టుకొనుటకు 10 రోజులైన అధమం గడువు అవసరమనిరి.

మేజస్ట్రేటు అంతకాల మివ్వలేమని 5 తేదీకి కేసులను వాయిదావేసిరి.

దిగంబర విగ్రహాలు

(16 వ పేజీ తరువాయి)

అందాన్ని, పనివాడితనాన్ని చూచి ఆనందిస్తున్నారు. స్టీఫెన్‌కు కళ్లు తిరిగిపోయినట్లయింది.

హాలులో మధ్యగా ఇంకో స్టాండుమీద చైనాపాత్ర అమర్చబడి వుంది మీద వ్రేలు వేయడానికే భయం కలిగించేటంత చక్కగా మెరుగు పెట్టబడివుంది ఆ పాత్ర, దానికి ఒక తెల్లని కార్డుముక్క ఒకటి వ్రేలాడగట్టబడి వుంది, దానిమీద, తాత ఆ పాత్రనుగురించి ఏ కథ అయితే చెప్పినాడో అదే వ్రాయబడి వుంది.

అక్కడే ఇంకొకచోట పురుష విగ్రహంకూడా వుంది దానిమీద ఎక్కడా ఇంత గుడ్డముక్కకూడా కప్పబడి వుండలేదు.

కార్మికులు, తీరని కాయకష్టంచే మోటువారిన హస్తాలతో వచ్చి, ఉదయంనుంచి సాయంకాలంవరకు పడిన శ్రమనంతని మరపించడానికే ఏర్పడిందా అన్నట్లు మ్యూజియంలో చిత్రమైన వస్తువులనన్నింటిని ఆనంద పరవశత్వంతో చూస్తున్నారు. ఈ విగ్రహాల ప్రక్కనించే నడిచిపోతున్నారు, ఇతర స్త్రీ పురుషులు, బడిపిల్లలు అంతా అంతే వీటిని చూడడానికి వారెవరూ సిగ్గుపడడంలేదు. అసహ్యించుని దూరంగా పోవడమూ లేదు.

స్టీఫెన్ మిగతా ప్రదర్శనశాల నంతని వీక్షించి మొదటి గదిలోకి వచ్చాడు. చైనాపాత్ర అతని దృష్టిని మళ్లీ ఆకర్షించింది. తెల్లటి అదిగంబర విగ్రహాలలోనుంచి వేయి ఎలెక్ట్రిక్ బల్బులకాంతి అతని ముఖంమీదికి ప్రసరించి గిలిగింతలు పెట్టినట్లయింది. అతనిలో ఏదో చెప్పలేని ఆనంద తొణికింది. అతని ముఖంమీద చిరునవ్వు చిందులాడింది. కళకళలాడే పంటచేనును సందర్శించినప్పుడు ఉప్పొంగి పోయినట్లుప్పొంగి పోయాడు. కారణం ఏమై యుంటుంది?

కాకినాడ

అచ్చుపనివారల జనరలు సమ్మె

కాకినాడ రంగా అండు కో ప్రెస్ పనివారి సమ్మె యింకనూ శాంతముగనే జరుగుచున్నది, వీరికి సానుభూతిగా కాకినాడ అచ్చుపనివారందరూ సమ్మె చేయ నిశ్చయించుకున్నారు, జనరలు సమ్మె తీర్మానాలు ప్రెస్ యజమానుల కందరికీ పంపించబడ్డాయి. పట్టణమునందలి కార్మికులందరూ సానుభూతి చూపించుచున్నారు. కాకినాడ అచ్చుపనివారి సంఘ యాజమాన్యమున నొక ఊరేగింపు జరిగింది.

పీచు కార్మికుల సమ్మె

5 గురు పనులనుండి తొలగించబడిరి.

జూన్ 28 వ తేదీని ఇద్దరువర్కర్లను, పనినుండి తొలగించిరని సీమ ఫ్యాక్టరీలో నూర్గురు వర్కర్లు సమ్మెకట్టిరి. మరి ముగ్గురు పనినుండి తొలగించబడిరి.

సమ్మె శాంతముగ సాగుచున్నది. ఫ్యాక్టరీ పని ఆపివేసినట్లు తెలియుచున్నది.

మధుర

నిట్టింగు ఫ్యాక్టరీలో సమ్మె

ఇక్కడ సుమారు 500 మంది పనిచేయుచున్నారు. ఈ కార్మిక సంఘానికి ముత్తు రామలింగతేవర్ ఎం.ఎల్.ఏ. (కాంగ్రెసు) అధ్యక్షులు, పనివారల కష్టాలు యజమానులకు ప్రభుత్వానికి కూడ తెలియజేసిరి. కాని వారు యెట్టి జోక్యము కల్గించుకొనకుండుటచేత జూన్ 29 వ తేదీనుంచి సమ్మె ప్రారంభించిరి. ఉదయము 5 గంటలనుంచి స్త్రీపురుష కార్మికులు తీవ్రముగా పికెటింగు ప్రారంభించిరి. కాని ఉదయం 10—15 గంటలప్పటికే 72 మందిని అరెస్టు చేసిరి. వాతావరణము శాంతియుతముగ నున్ననూ సభలు, ఊరేగింపులు నిషేధించుచూ, ఆ కార్మిక సంఘ అధ్యక్ష కార్యదర్శులకు కోశాధికారికి 144 సెక్షను జారీ చేయబడినది. అంతేగాక చుట్టుప్రక్కలనున్న పల్లెలలో కూడ సభలు జరుపకుండునట్లు వుత్తరవు చేయబడినది. కంపెనీ ఆవరణలోనికి పోవు వ్యక్తులను కాని, బండ్లను కాని యెవ్వరు ఆటంకపరచకూడదని తెలియజేయబడినది. ఈ నిర్బంధవిధానముతో తృప్తిచెందక ఆ జిల్లా మేజస్ట్రేటు పికెటింగు చేయుటకు కూడ కొన్ని నియమములను యేర్పరచాడు. అవి: 1. కంపెనీకి వచ్చు గొందులలోను, కంపెనీకి ఒక ఫర్లాంగు దూరములోను పికెటింగు చేయరాదు, 2. పికెటింగు చేయువారు బజారులలో నిలబడకూడదు. రోడ్డుమార్జినులలోనుండి పికెట్ చేయాలి, 3. పికెటింగు చేయువారిమధ్య 15 గజాలుండవలెను, 4. పికెటింగు చేయునపుడు ఇతరుల మనస్సును నొప్పించకూడదు.

ప్రభుత్వం ఈ కార్మికులపట్ల అవలంబించిన విధానమువల్ల పికెటింగు నిరుపయోగమై, సమ్మెనిరర్థకమై కార్మికులను కాలు చేతులు కట్టి యజమానులకు ఒప్పచెప్పటమే. మన ప్రభుత్వము పికెటింగుకు నిర్బంధములు కల్గించటము యిది రెండవసారి.

అంతేగాక, కార్మిక సంఘాధ్యక్షునిమీద సి ఆర్. పి. సి క్రింద సెక్యూరిటీ కేసుకూడ బనాయించబడినది. క్రైమ్సు బ్రాంచివారు యీ కాంగ్రెస్ యం. యల్. ఎ. గారిమీద శాంతిభద్రతలకు భంగము వాటిల్లునట్లు ప్రవర్తించుచున్నారనిచేసిన రిపోర్టును ఆధారంగా తీసుకొని 3 వేల రూపాయలు వ్యక్తిగతముగను, యిద్దరు ష్యూరిటీలు సంవత్సరమువరకును మంచినడతకు పూచికత్తు యివ్వాలని వుత్తరువు చేయబడినది. అంతేగాక హిందూ ముస్లిము పోరాటానికికూడ ప్రోత్సహించుచున్నాడని కేసు తేబడినది. క్రైమ్సు బ్రాంచి నాధారముగ చేసుకొని కాంగ్రెసు నాయకులమీదనే యీ కేసు బనాయించబడుచున్నది, దీనివల్ల నిట్టింగు కార్మికులకు వీరి సహకారము లేకుండునట్లు చేయుటయైనది. కార్మికులపై నిర్బంధ విధానము మితిమురుచున్నది. అరెస్టు చేయబడిన మర్నాడే, ముగ్గురికి 1 నెల విడిషైదు, 10 కి 6 నెలలు కఠిన శిక్ష విధించబడినది. అరెస్టు చేయబడిన వారిలో 28 మంది స్త్రీలుకూడ కలరు.

ఇదియేనా మద్రాసు ప్రభుత్వ కార్మిక విధానం!

★

ఆంధ్రరాష్ట్రీ విద్యార్థి ఫెడరేషన్

ఆం॥ రా॥ వి॥ ఫెడరేషన్ నూతన సభ్యత్వము విషయమై యీ దిగువ విషయములు ఆయా జిల్లా, స్థానిక కార్యదర్శులు గమనించ ప్రార్థితులు. "జులై 6 నుండి 14 తారీఖు వర్కుగల రోజులను సభ్యత్వవారముగా గ్రహించి, పాత సభ్యుల చందాలు యీ సంవత్సరపువి వసూలు చేయుటయు, నూతన సభ్యులను చేర్పించుటయూ, గాగల పనులను పూర్తి చేయ కోరుచున్నాను. సాంవత్సరిక సభ్యత్వ రుసుము 0-2-0. ఆంధ్రరాష్ట్రీ విద్యార్థి కాన్ఫరెన్సు ఆగస్టులో జరుగునుగాన త్వరపడవలెను. సభ్యత్వపు ఫారముయొక్క వివరము సర్క్యులర్ ద్వారా తెలుపబడును.

ప్రతివక్క విద్యార్థికూడా విద్యార్థిసంఘ సభ్యుడుగా నుండునట్లు జూడవలెను.

జి. రామకోటేశ్వరరావు,
కార్యదర్శి.

మద్రాసు పత్రికా కార్యాలయంలో సమ్మె

ఆంధ్రప్రభ-దినమణి-ఎక్స్‌ప్రెస్‌లలో సమ్మె

ప్రెస్ కార్మిక సంఘ కార్యదర్శి, సోషలిస్టు పార్టీ కార్యదర్శుల అరెస్టు.

"ఆంధ్రప్రభ, దినమణి, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికల ఆఫీసులో షుమారు 100 మంది పనిచేయుచున్నారు. ఇక్కడ జూన్ 27 వ తేదీ వుదయం 7 గం॥ నుంచి సమ్మె జరుగుచున్నది. పికెటింగు వూరేగింపు తీవ్రముగ సాగుచున్నది మధ్యాహ్న సమయమునకే పికెటింగు చేయుచున్నవారిని 39 మందిని పోలీసు అధికారులు అరెస్టుచేసిరి. ఆరోజు సాయంత్రమే మద్రాస్ ప్రెస్ లేబరు యూనియన్ కార్యదర్శియగు కామ్రేడ్ ఎ. యస్. కె. అయ్యంగారు అరెస్టు చేయబడిరి కామ్రేడు అయ్యంగారిపై, సమ్మెను నడుపుచున్నాడని. పికెటింగు జరిపించుచున్నాడనియు. పనివారలను లోనికి పోనివ్వకుండా నిరోధించుటకు ప్రోత్సహించుచున్నాడనియు ఆదిగాగల నేరము లారోపించి కేసు బనాయించిరి. ఇతర కార్మికులపై పనిలోకి వెళ్ళదలచిన వారిని అడ్డగించుచున్నారని వీధులలో అడ్డముగా పండుకొనుచున్నారనియు అశాస్త్రీయముగా సమావేశమగుచున్నారని మొదలగు నేరములు ఆరోపింపబడినవి. మొత్తం 42 కార్మికులు శిక్షింపబడిరి. ఈకార్మికులను యికముందు పికెటింగు చేయమని పూచీకత్తు యిచ్చినయెడల వదలెదమని తెలియచేయబడిననూ, కార్మికులు యీ హేయమగు షర్తును అంగీకరించక పికెటింగు చేయుటకు తమకు హక్కుగలదని వాదించి శిక్షలను స్వీకరించిరి. వీరిలో కొన్ని సెక్షనుల క్రింద 5 రూ. జుల్మానా లేక ఒకవారం దినాలు ఖైదు; కొంతమందికి కోర్టు లేచువరకు ఖైదు ఆటుపిమ్మట 6 నెలలవరకు 200 రు. సత్ప్రవర్తనకు పూచికత్తు యివ్వవలెనని తీర్పు యిచ్చిరి. కామ్రేడు అయ్యంగారిపై కేసు 3 వ తేది సోమవారంవరకు వాయిదా వేయబడింది. మరల 10 వ తేదీకి వాయిదా వేయబడింది.

27 వ తేదిన అరెస్టు చేయబడిన వారికి తిండి పెట్టలేదని 28 తేది వుదయం తిన వీలు కాని గంజిమాత్రం యిచ్చారని వారు మేజస్ట్రేటు యెదుట చెప్పుకొనిరి.

"ఆంధ్ర ప్రభ" ఆంధ్రమహాజనులకు విజ్ఞప్తిలో అకారణ సమ్మె యని, ఆంధ్రప్రభ వంటి ప్రజాపత్రికపై కార్మిక మహాస్త్రమును సంధించి చంపచూడటము ఆంధ్రుల దౌర్భాగ్యమని, వ్రాయుచూ సమ్మె విచ్ఛిన్నము చేయుటకు ఆంధ్రదేశమునుంచి కార్మికులను గొంపోవుటకు ఆంధ్రత్వమును రగులుకొల్పుచున్నది. కార్మిక నాయకులు రాజీకి అంగీకరించుటలేదని యజమానులు ప్రకటించిరి.

యజమానుల ప్రకటనకు కార్మికనాయకుని ప్రత్యుత్తరము.

మద్రాస్ ప్రెస్ కార్మికసంఘ కార్యదర్శి కామ్రేడ్ ఎ. యస్. కే. అయ్యంగారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు :-

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పరిపాలకులు అనేక అసత్యములతో కూడిన ప్రకటనను గావించిరి. వారి ప్రకటన ప్రజలకు దురభిప్రాయములు కలుగజేయగలదు. కనుక సమ్మెకు కారణములు, సమ్మెను ఆపుటకు చేయబడిన విఫల ప్రయత్నములు తెలుపుచు మేమీ ప్రకటనను గావించుచున్నాము.

20 రోజులలో మూడుడిస్మిసులు.

మే 24 తారీఖును, జూన్ 13 తారీఖును మధ్య తాము ముగ్గురిని డిస్మిసు చేసినట్లు పత్రికాధిపతులు తమ ప్రకటనలో నంగీకరించుచునే యున్నారు. కాని ఈడిస్మిసులకు సంబంధించిన విషయము లీ దిగువ నొసంగబడుచున్నవి.

మొదట డిస్మిసు చేయబడినవాడు ఏసుమణి అను నతను సరిగా పనికి రానందుకు డిస్మిసు చేయబడెను. ఇంసువిషయమై ఏ. ఎస్. కే. అయ్యంగారు మేనేజరును కలుసుకొని మాటలాడగా ఏసుమణిను మరల పనిలో చేర్చుకొనుట తనకు యిష్టమేయైనను తానట్లు చేయుటవలన యూనియను ప్రతిష్ట హెచ్చునని ఆయన చెప్పెను. సరిగా రానివారిని వెనుక వేసుకొని తాను వచ్చుటలేదనియు, ఏసుమణికై 2 వారములు సస్పెండు చేయబడుట ఆ శిక్ష అతనికి చాలునని తలపవలెననియు అయ్యంగారు చెప్పెను.

తరువాత వెంట వెంట యిద్దరు డిస్మిసు చేయబడిరి. పెరుమాళ అనునతడు వివాహమునకై ఒక రోజు సెలవుపెట్టి పెళ్లి ఆరోజు గాక మరి రెండు రోజులు పనికి రాలేదు సైకిల్ ప్యూను నంబియా పది నిమిషములు ఆలస్యముగా వచ్చెను.

ఈ వ్యవహారమును అనుకూలముగా పరిష్కరించుకొనవలెనని యూనియనువారు తలచిరి ఈ ఉద్దేశముతో అయ్యంగారు గోయింకాగారితో గోయింకాగారి గృహమున, మద్రాసు ప్రావిన్షియల్ ట్రేడ్ యూనియను కాంగ్రెసు కార్యదర్శి వి. రామమూర్తిగారి యెదుట మాట్లాడెను. పై యిరువురుపనివారు తమపనికి సంతాపము చెలుపుచో తాను వారిని పనిలో చేర్చుకొందునని గోయింకాగారు చెప్పిరి. మేనేజరు తన్ను కొట్టెనని నంబియాగారు కంప్లెయింటు చేసెను. గనుక అతని క్షమాపణ లేకుండ చేర్చుకొనుటకుగూడ గోయింకాగారు అంగీకరించిరి. ఈ ఒడంబడిక ననుసరించి పై ముగ్గురును మరునాడు ఆఫీసుకు పంపబడిరి. ఇద్దరు క్షమాపణ పత్రములతో వెళ్ళిరి. కాని వారిని ఆఫీసుకు రానివ్వలేదు.

రానివ్వనందుకు కారణములు.

ఏసుమణి డిస్మిసు చేయబడగానే ఫోర్మెను, లీనో అపరేటరు, మరియొకరు కలసి ఒక నోటీసు జారీచేసిరి. ప్రత్యేక యూనియను నేర్పరుచుటకు పనివారు ఆఫీసులో సమావేశము కావలెనని ఆ నోటీసులో నుండెను. దీనికి పనివారు అంగీకరింపకపోవుటచేత పాలక వర్గము వారు కోపపూరితులై పైన ఉదహరించిన యిరువురిని వెడలగొట్టిరి. ముద్రణాలయమునందలి పనివారికి ప్రత్యేక యూనియను యేర్పరుచు నుద్దేశ్యముతో గోయింకాగారి సంతకముతో 21 తారీఖు ఒక నోటీసు, 25 తారీఖున మరియొక నోటీసు వెలువడెను. ఈ విషయముల వలన తేలునదేమనగా పనివారిని వారి ట్రేడ్ యూనియను వ్యవహారములకు శిక్షించి, వారి యూనియనును భగ్నముచేయుట పాలకవర్గము వారి సంకల్పమని.

రాజీ ప్రయత్నములు భగ్నమగుట.

రాజీప్రయత్నములు భగ్నమగుటచే 19 వ తారీకున యూనియనువారు సమ్మెచేయుటకు 24 గంటల నోటీసిచ్చిరి. కాని నోటీసుకాలము ముగియకపూర్వమే గోయింకాగారు అయ్యంగారికొక లేఖ వ్రాసిరి వివాదములోనున్న స్వవిషయములోనున్న విషయములను గొ॥ గిరిగారి మధ్యవర్తిత్వమునకుగాని, లేబరు కమిషనరు మధ్యవర్తిత్వమునకు గాని తాను వంపుటకు సిద్ధముగా నుండెనని గోయింకాగారి లేఖలో నుండెను. సమ్మె లేకుండ చేయవలెనని యూనియనువారు కోరిరి. కావున మధ్యవర్తి పరిష్కారమునకు తాము అనుకూలముగా నుండిరనియు, కార్మిక శాఖా మంత్రికి యిరు పార్టీలవారును కలసి దరఖాస్తు పంపవలెనేమో తెలుపవలసినదనియు యూనియన్‌వారు కోరిరి దీనికి గోయింకాగారి వద్దనుండి ప్రత్యుత్తరమివ్వటికిని రాలేదు.

క్రొత్తవారిని డిస్మిసు చేయుట.

పరిపాలకవర్గమువారు క్రొత్తవారిని 7 రిని చేర్చుకొని ప్రతేక యూనియను యేర్పాటుచేయ ప్రయత్నించిరి. ఇంతియగాదు, మధ్యవర్తి పరిష్కార సూచన యింకను విచారణయందుండగానే పాలకవర్గమువారు జూన్ 24 తారీఖున మరి ముగ్గురు సైకిల్ ప్యూనులను పంపివేసిరి. యూనియనువారు జారీచేసిన కరపత్రములను ఈ సైకిల్ ప్యూనులు పంచిపెట్టిరను కారణమున ఈ ముప్పురును పంపివేయబడిరి, నోటీసు లేకుండ వారు పంపివేయబడిరి. ఈ సంగతి తెలిసిన వెంటనే అయ్యంగారు గొ॥ గిరిగారివద్దకు వెళ్ళి 24, 25, 26 జూన్ తారీఖులలో ఆయనకు స్థితిగతుల నన్నిటిని నివేదించెను. వీలైనచో సమ్మెలేకుండ చేయవలెనను ఉద్దేశ్యముతో ఆయన యిట్లు చేసెను. అందు విషయమై తాను గోయింకాగారితో యిదివరకే మాట్లాడియుండెననియు గిరిగారు చెప్పిరి. వ్రాతపూర్వకమగు క్షమాపణతో ఈ ముప్పురు కార్యాలయమునకు పంపబడిరి, కాని వారు చేర్చుకొనబడలేదు.

రాజీ ప్రయత్నము.

యూనియను ప్రతినిధులు కార్మిక శాఖా మంత్రి యింటిలో మంత్రిని కలసికొనిరి. ఆ సభకు ఎక్స్‌ప్రెస్ పాలకవర్గపక్షమున గోయింకాగారును, సుబ్బారావుగారును వచ్చిరి. పంపివేయబడిన 6 గురి విషయము సంతృప్తికరముగా పరిష్కారము జరుగుచో సమ్మెను మానివేయుటకు వారు సిద్ధముగా నుండిరని యూనియను ప్రతినిధులు స్పష్టముగా చెప్పిరి. మద్రాస్ ప్రెస్ లేబర్‌యూనియనును వారు అంగీకరింపవలెననియు, సమ్మెలో పాల్గొనినందుకు పనివారిని శిక్షింపకుండుట ట్రేడ్‌యూనియను ఉద్యమములో ప్రధానాంశమనియు, సంతృప్తికరమగు పరిష్కారము జరగవలసినచో దాని నంగీకరింపవలననియు యూనియనువారు చెప్పిరి.

28 మంది క్రొత్తవారిని తాను చేర్చుకొననియు, ఈ 28 మందిని తాను పంపజాలననియు కనుక సమ్మెలో పాల్గొనినవారిని శిక్షింపకుండుటకు తాను అంగీకరింపజాలననియు గోయింకాగారు చెప్పిరి. కనుక తగాదాలో ప్రధాన విషయము వెనుకబడిపోయెను.

అప్పుడు స్థితిగతు లెట్లుండెననగా. ఈ 6 మంది డిస్మిసువిషయమును, క్రొత్తగా చేర్చుకొన్న 28 మందిని కార్యాలయములో నుంచుకొను నిమిత్తము 28 మందిని డిస్మిసు చేయగూడదాయను విషయమును మధ్యవర్తి పరిష్కారమునకు పంపుటకు పాలకవర్గమువారు సంకల్పించి యుండిరి. 28 మందిని సమ్మెలో చేరినందుకు ఈవిధముగా శిక్షించు విషయమును మధ్యవర్తి పరిష్కారమునకు పంపుటకు యూనియనువారు నిరాకరించిరి. ఈవిషయమునంతటిని మధ్యవర్తి పరిష్కారమునకు పంపు మనుటలో పాలకవర్గమువారి ఉద్దేశ్యమేమి॥ ఈ 28 మందిని పంపివేయుటకు తమకు హక్కుగలదని మధ్యవర్తులు నిర్ణయింపవలెనని వారు కోరుచున్నారు. ఈ సమ్మెలో ముఖ్యవిషయమగు ఆర్గురి డిస్మిసు విషయమై మధ్యవర్తి నిర్ణయమును వారు కోరుట వారి సంకల్పము కాదు. వారొక క్రొత్తసమస్య ఉత్పన్నము చేసిరి, క్రొత్తగా 22 మందిని బర్తరఫు చేయు సూత్రమునకు యూనియను అంగీకరింపవలెనని కోరబడెను. దేశములో ట్రేడ్ యూనియను ఉద్యమమునకు భంగము కలిగించు ఈ సూచనకు యూనియనువారు అంగీకరింపజాలక పోయిరి.

సమ్మెలో ముఖ్యవిషయమగు 6 గురి డిస్మిసుచేయుట న్యాయమా అన్యాయమా యను విషయమును మధ్యవర్తి పరిష్కారమునకు పంప యూనియనువారు సిద్ధముగానున్నారు. కాని, సమ్మెచేసినవారిని డిస్మిసుచేసి వారి స్థానే క్రొత్తగా కొందరిని చేర్చుకొను హక్కుకలదను విషయమును మధ్యవర్తి పరిష్కారమునకు పంపుటకు యూనియనువారు యిష్టపడరని యిందుమూలకముగా స్పష్టము చేయుచున్నాం. సమ్మెచేసిన వారిని శిక్షింపకుండుట ట్రేడ్ యూనియను ఉద్యమములో ప్రధాన విషయము సమ్మెచేసిన వారి పక్షమున క్రొత్తవారు వచ్చి చేరుట ట్రేడ్ యూనియను ఉద్యమమునకు వ్యతిరేకం. సమ్మె చేసినవారి స్థానము నాక్రమించుటకు క్రొత్తగా నియోగింపబడినవారి కెంతమాత్రము నధికార ముండదు.

కాల్వబుగ్గ ఆర్థిక-రాజకీయ పాఠశాల

ప్రిన్సిపాల్ శ్రీ గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారి నివేదిక

కర్నూల్ జిల్లా కాంగ్రెసు సంఘమువారు తీర్మానించిన ప్రకారం వారి యాజమాన్యము క్రింద కాల్వబుగ్గ వేసంగి రాజకీయ పాఠశాల 1939 సం॥మే 20 వ తేదినుండి జూన్ నెల 20 వ తేదివరకు మాసముదినములు జరిగినది.

మేనెల 20 వ తేదీన మద్రాసు ప్రచురణ శాఖ పార్లమెంటరీ కార్యదర్శిగారగు శ్రీ మాగంటి బాపినీడుగారు ప్రారంభోత్సవము గావించిరి.

ఈ విద్యాలయమున చేరుటకుగాను దరఖాస్తులు పంపినవారి సంఖ్య 90. యిందునో అసలు రానివారు 20. దినము, రెండుదినము లుండిపోయిన వారు 6. విద్యార్థులుగ పరిగణింపబడినవారు 64. ఇందులో కారణాంతరముల చేత మూడింట రెండు వంతులు పూర్తిగా హాజరుగానివారి సంఖ్య 12.

హాజరైనవారికి యీవిద్యాలయములో శిక్షణ పొందినట్లు సర్టిఫికెట్లు యిచ్చుటకు నిర్ణయించి సిద్ధపరచి యుంచినాము. శ్రీ మంత్రి గోపాలరెడ్డిగారు వాటిని 21-6-39 న పంచిపెట్టిరి.

యీ క్రిందివారు పాఠములు చెప్పుటయందు పాల్గొనిరి. వారిపేర్లును, వారుచెప్పిన పాఠములను యీక్రింద వివరించితిని.

ఉపన్యాసకులు—అంశములు

శ్రీ పుండరీకాక్షుడుగారు
- వ్యక్తి—ఆరోగ్యము

శ్రీ పెళ్ళూరి వెంకటప్పయ్యగారు
- చేతిపనులు - నూలు - అల్లకము ఇనుపబద్దీల పని మున్నగునవి.

శ్రీ డి. కె. నాగరాజరావుగారు
- నేరములు-ఆర్థిక ఆధారము-రాష్ట్రం వ్యక్తి-రాజకీయ నీతి-ఫ్రెంచి విప్లవ చరిత్ర.

శ్రీ దేశపాండ్య సుబ్బారావు పంతులుగారు
- నేటి యూరోపు స్వరూపము—ఇండియాలో సామ్రాజ్య యుగము.

శ్రీ పి. వి. హనుమంతరావుగారు
- ఫలవృక్షముల పెంపకము—పండ్ల తోటలు.

శ్రీ ఏ లక్ష్మీనరసింహం పంతులుగారు
- బోధన తత్వము

శ్రీ ఎ. బి. ఖర్దికరుగారు
- శాస్త్రీయ సామ్యవాదము—చారిత్రక భౌతికశాస్త్రము

శ్రీ జి. కె. గిరిరావుగారు
- పంచాయతులు

శ్రీ సూరంపూడి శ్రీహరిరావుగారు
- జమీందారీలు-సంస్థానాలు

శ్రీ జి. వెంకటరెడ్డి ఎం. ఎల్. ఏ. గారు
- రైతుల ఋణాలు నివారణ-కార్యాలు కాంగ్రెసు మంత్రులు తీర్చిన కార్యక్రమము

శ్రీ ఎక్కల రామయ్యగారు
- గాంధీ తత్వము

శ్రీ వెన్నెలగంటి రాఘవయ్యగారు
- వ్యవసాయ కూలీలు-ప్రస్తుత రాజకీయ పార్టీలు

శ్రీ జలాలుద్దీన్ బుఖారిగారు
- భారత రైతుఉద్యమం-భారతకార్మిక ఉద్యమము-కాంగ్రెసు-ముస్లిములు

శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యగారు
- భారత యువజనోద్యమము, విద్యార్థి ఉద్యమము-సంస్థాన ప్రజా ఉద్యమము-చైనా విప్లవ చరిత్ర,

శ్రీ ఎ. బి. నర్సిరెడ్డిగారు
- నానాజాతి సమితి

శ్రీ డాక్టర్ హెచ్. జి. నాయక్‌గారు
- పల్లెల పరిశుభ్రత — సాంక్రామిక వ్యాధులు

శ్రీ దేశాయి నారాయణరావుగారు
- వ్యవసాయ శాస్త్రము

శ్రీ విద్వాన్ విశ్వంగారు
- రష్యావిప్లవ చరిత్ర-సోవియటు రష్యా రాజ్యాంగము—అభివృద్ధి — యితర సంగతులు

శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు
- జాతీయ మహాసభ చరిత్ర-వివిధదేశ రాజ్యాంగములు - కాంగ్రెసు సోషలిస్టుపార్టీ చరిత్ర-రష్యా సంస్థలు.

శ్రీ నాయకంటి శంకరరెడ్డి ఎం. ఎల్. ఎ గారు
- భారతదేశ పరిశ్రమల చరిత్ర

శ్రీ పి. లక్ష్మిరెడ్డిగారు
- మహాత్మ గాంధి తత్వము

శ్రీ ఎలుకూరు యెల్లయ్యశ్రేష్టిగారు
- గ్రామోద్ధారణ సంఘము

శ్రీ కోడి నరశింహముగారు
- సబ్బు పరిశ్రమ

శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారు(ప్రిన్సిపాల్)

పాఠశాల శిక్షణ, రాజకీయ యంత్రాలు, వయోజనవిద్య, వార్ధా విద్యావిధానము, నూతన రాజ్యాంగ సంస్కరణలు, ఫెడరేషన్ సహకారోద్యమము, జాతీయోద్యమము, అంకెల ప్రయోజనము, హైందవ రాజ్యాంగ విధానము, రాయలసీమ చరిత్ర, పరిశ్రమలు, యిరిగేషన్, క్షామములు, తుంగభద్ర ప్రాజెక్టు, స్వయం నిర్ణయసూత్రము, కాన్‌స్టిట్యూయెంట్ ఎసెంబ్లీ, పంచాయతీ పరిపాలన, గాంధీతత్వము, సంఘము-వ్యక్తి, సత్యాగ్రహ పద్ధతులు - సమాధాన పద్ధతి పర్మనెంటు సెటిల్‌మెంటు, రైతువారీ సెటిల్‌మెంటు, లీ సెటిల్‌మెంటు, భారతదేశ పరిశ్రమలు, గాంధీతత్వము సత్యము, భారత రాజ్యాంగచరిత్ర, జమీందారి రిపోర్టు, బిల్లు, అడవులు, హరిజనసమస్య, బ్యాంకులు, ప్లానింగు, స్థానిక స్వపరిపాలన, వార్తాపత్రికలు, గ్రామాలలో విద్యార్థులు చేయవలసిన కార్య వివరణ, కాంగ్రెసు కార్యక్రమము, గ్రామములలో నిర్వహించ వలసిన పద్ధతులు.

మరి మా విద్యాలయమున అప్పు డప్పుడు చర్చలు జరిపి, విద్యార్థుల వాక్పటిమను అభివృద్ధిచేయ ప్రయత్నించితిమి. శ్రీ రఘురామగుప్తగారు ప్రత్యేక విజ్ఞాపన మీద యిచ్చటికి దయచేసి, విద్యార్థులకు డ్రిల్లు నేర్పుటయే గాక, బాహుబల ప్రదర్శనమునకు ఉపయుక్తులైరి.

ఇన్ని కార్యములకును, ఇంతటి ప్రశంసకును, తావు కలుగజేసిన, కర్నూలు జిల్లా కాంగ్రెస్ సంఘమువారిని ఎంతయు కొనియాడవలసి యున్నది. ఎచ్చటను ఇప్పటివరకు జిల్లా కాంగ్రెసు కమిటీలు యిట్టి విద్యాలయములను నడపియుండలేదు. ఇట్టి ప్రయత్నములు విరివిగాచేసి. యీ జిల్లాలో విజ్ఞాన వ్యాప్తి కలుగుటకును, రాజకీయ కార్యోత్సాహము బడయుటకును, వీరింకను పరిశ్రమ చేయుదురు గాక యని కోరదగి యున్నది.

నెల్లూరు జిల్లా ప్రథమ రజక మహాసభ

పైమహాసభ వి. కే. రెడ్డిగారి అధ్యక్షత క్రింద నెల్లూరులో 14-6-39 వ తేదీని. 15-6-39 వ తేదీని జయప్రదంగా జరిగింది. వివిధ ప్రాంతాలనుండి 500 మందికి పైగా ప్రతినిధులు వచ్చారు. ఆహ్వాన సంఘాధ్యక్షులైన కె. వి. స్వామిగారు. సభాప్రారంభకులు బత్తిన పెరుమాళ్ళనాయుడుగారు. మహాసభాధ్యక్షులు వి. కె. రెడ్డిగారు. రజకులలో ఐకమత్యావసరమును గురించి విపులముగా ఉపన్యసించారు. వెన్నెలగంటి రాఘవయ్యగారు. పుచ్చలపల్లి సుందరయ్యగారు. కూడా ఉపన్యసించారు. 15 వ తేదీని యీక్రింది తీర్మానాలు మహాసభలో ఆమోదించబడ్డాయి:—

తీర్మానాలు

1. బట్టలుతుకువారలు వివిధ ప్రాంతాలలో వివిధనామములతో పిలువబడుచూ సంఘీభావము లేక కడుహీన స్థితియందున్నారు. గాన చాకలిపని చేయువారందరికి ఐకమత్యత చేకూరుటకుగాను పూర్వీకులచే వాడబడిన "రజక" యను సంస్కృత పదమును గవర్నమెంటు డిపార్టుమెంటు లన్నిటియందును నమోజు చేయించవలసినదిగా ప్రభుత్వంవారిని యీసభవారు ప్రార్థించు చున్నారు.

2. ఆంధ్రదేశమందలి రజకులు యావన్మంది అరవ దేశమందలి "పోతరాయ వన్నెనుల" వాలెనే. నిమ్నజాతులకు సైతము సేవ జేయుచూ, వారికన్నా సర్వవిధముల వెనుకబడి యున్నారు. గాన వెంటనే మమ్ముల నిమ్నజాతుల పట్టీలోచేర్చి, వారికిచ్చు ప్రోత్సాహ ప్రోద్బలములు మాకుగూడా నిప్పింపుడని యీ సభవారు శ్రీ ప్రభుత్వంవారిని ప్రార్థించుచున్నారు.

3. సరియైన చాకిరేవులు లేక రజకులు కడుయిబ్బంది నొందుచున్నారని ప్రభుత్వంవారు గ్రహించి నెం. 1009 రు జి. ఓను పంపియున్ననూ, స్థానిక సంస్థలవారు ఎట్టి సౌకర్యములను కల్గి వకుండుటకు విచారము దెల్పుచూ, వెంటనే సదరు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరిపి, మాయిక్కట్టులు నివారింపుడని స్థానిక సరస్థలవారిని ప్రార్థించు చున్నారు.

4. మున్సిపాలిటీలవారు మా వృత్తికై తగు వసతులు కల్పింపక పోవుటమేగాక, రజకులు వృత్తికై బరువులు మోసుకొనుటకుగాను వుపయోగించు కొనుచేబండ్లకు, గాడిదలకు పన్నులు వేయుట, లాండరీల పన్నులు విరనించుచూ, వెంటనే సదరు అక్రమ పన్నులు రద్దుగావించి. నిరుపేదలగు మమ్ము రక్షింపుడని ప్రభుత్వమును, మునిసిపాటీలవారిని ప్రార్థించు చున్నాము.

5. నౌఖరీయినాములున్నావను మిషతో ప్రభుత్వోద్యోగులు చేయించు వెట్టిచాకిరీలు భరింప రానిదిగాను, అమానుష్యంగాను వున్నవి గాన వెంటనే రజకులచే ఏ వుద్యోగికూడా ఎవ్విధమైన వుచితదాస్యం చేయించు కోవలదని ప్రత్యేక ఆర్డర్లు పంపించ ప్రభుత్వంవారికి ప్రార్థన:

6 సర్వజనులకు నిర్ణీత విశ్రాంతి దినములు గలవు గాని. రజక వృత్తివార్కి విరామమే లేనందున ఆంధ్రరాష్ట్ర రజక సంఘము వారిచే తీర్మానింపబడి కృష్ణా, గోదావరి, గుంటూరు మొదలగు జిల్లాలలో అమలు జరుపబడుచూ, పెక్కండ్రచే ఆమోదింప బడిన అమావాస్య విశ్రాంతిని యీ జిల్లాలో గూడా జరుపుటకు తీర్మానించుచూ, సదరు విషయమై ఎట్టి అభ్యంతరాలు కల్పింపవలదని ఆంధ్ర మహాశయుల నందరిని యీ సభవారు ప్రార్థించుచున్నారు.

7. కాంగ్రెసు ప్రభుత్వంవారు మద్యపాన నిషేధ చట్టంజేసి, బీదల నుద్ధరించు చున్నందులకు వారి నభినందించుచూ వెంటనే యీ జిల్లాలోగూడా ప్రవేశ పెట్టవలసినదిగా ప్రార్థన:

8. ప్రస్తుతం నెల్లూరు చాకలివీధి రజకుల చాకిరేవుల స్థలం విషయమై జరుగుచున్న తగాదాలు సివిల్ కోర్టులో దావాలున్నందున వాని విషయమై కడు శ్రద్ధగా న్యాయమగు విచారణ సలిపి, తరతరాలనుండి వృత్తిచేస్తున్న జాగాను కాపాడి వారి జీవనోపాదులు రక్షింప ప్రార్థన:

9. నివేశన స్థలాలు లేక కడుయిబ్బందులు పొందుచున్నందున స్థలాలు యిప్పించ వలసినదిగా సంఘాలద్వారా ప్రార్థింస్తూయుండే, గుంటూరుజిల్లా అమ్మనబ్రోలు గ్రామ రజకుల తాలూకు నివేశనస్థలమును గవర్నమెంటువారు అక్రమింప జూచుటను యీ సభవారు విరసించుచూ, గుంటూరుజిల్లా ఒంగోలు తాలూకా కాంగ్రెసు సంఘాలవారినీ, అవసరమైన రాష్ట్ర సంఘం వారిని, తగుచర్య జరిపి, చెట్టుకొకరు పుట్టకొకరు గానున్న అమ్మనబ్రోలు రజకుల నుద్ధరించ వలసనదిగా ప్రార్థిస్తూ, అట్లుకానిచో సదరు విషయమై సత్యాగ్రమునైనా చేయ సంసిద్ధులు కావలసినదిగా అమ్మనబ్రోలు రజకులను, ఆంధ్ర రజకుల నందరిని, ప్రోత్సహించు చున్నాము.

10. మునగాల జమీందారు, వుద్యోగులు, పోలీసులు, రజకులచే వుచితంగా వెట్టి చాకిరీలు చేయలేమన్నందుకువారి పొయ్యిలు ఊసివేసి, బానలు పగులగొట్టి, దౌర్జన్యాలు చేస్తున్నందున వారి చర్యను ఖండించుచూ, ఆంధ్ర దేశమంతటా రజకుల సంఘాలు నానుకూల తీర్మానాలుచేసి, ప్రోత్సహింప వలసినదిగా ప్రార్థించు చున్నాము.

నవశక్తి
మీ కోర్కెలు
మీ కష్టాలు
ప్రతిబింబింపజేసి
మీకోసం
పోరాడుతుంది

నవశక్తి

నవశక్తి
జాతీయ,
అంతర్జాతీయ సమస్యల్ని
విశదీకరించి
విశ్వశాంతిని
ప్రబోధించుతుంది

ముఖ్య గమనింపు

మా అనుభూత మందులను, యితరములను ఆయా జిల్లాలలో మా యేజంట్లకు సప్లయి చేయుటకును, క్రొత్త యేజంట్లను యేర్పాటు చేయుట, ప్రకటనాదులను సరిగ చేయుట మొదలగు వానికిని, సమర్థులగు వారు కావలని యున్నారు. అర్హతనుబట్టి జీతము వగయిరాలు యివ్వబడును. వారికి గల అనుభవముతో కూడ మాకు వెంటనే వ్రాసికొన వలయును.


ఇట్లు,

డాక్టర్. శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి,
బెజవాడ.

పాలస్టయిన్

రచయిత :—కామ్రేడ్ తుమ్మల వెంకట్రామయ్య
వెల పావలా — 5 అణాల బిళ్ళలు పంపండి.
నవశక్తి కార్యాలయము, గవర్నరుపేట—బెజవాడ.

1898 సం॥లో నుండి ప్రసిద్ధిలోనున్న
పండిత డి. గోపాలచార్యులవారి



జీవామృతము

ఆరోగ్య ప్రదాయిని

జీవామృతము వాడుటవలన

బలహీన దేహములకు బలమును, దుర్బల వీర్యులకు పటుత్వమును, నిద్రాహీనులకు సుఖనిద్రను, నరముల ప్రోగుకు కండపుష్టియు, మందకొడిగ నుండువారికి ఉల్లాసమును, జీర్ణశక్తిలేనివారికి జఠరదీప్తియు, రక్తహీనులకు క్రొత్త ఎర్రటిరక్తమును, జ్ఞాపకహీనులకు జ్ఞాపకశక్తియు, పాలిపోయినవారికి తేజస్సును, మొదలగు అసంఖ్యాకములైన సుగుణము లెన్నియో కలుగును. స్త్రీపురుషులెల్లరు వయోభేదములేక ఎల్లకాలములయందు సేవించదగిన దివ్యమైన టానిక్కు.

రెండుసైజులలో అన్నిచోట్ల దొరకును.

ఆయుర్వేదాశ్రమము, మదరాసు.

స్టాకిస్టులు :
బెజవాడ మెడికల్‌స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్‌స్టోర్సు, ఏలూరు.

వసంత కుసుమాకరం.

తు॥ 1కి రు 18-0-0

మధుమేహం - అతిమూత్రం - శుక్లనష్టం - జీర్ణించిన సుఖవ్యాధులు-నరముల బలహీనము-మేహకురుపులు మొ॥హరించి మిక్కిలి బలము చేయును.

కోరువారికి కేటలాగు ఉచితం.

శ్రీ సంజీవినీ ఆయుర్వేద ఫార్మసీ, చోడవరం.

వీరవాసరం పోస్టు ప॥ గోదావరి జిల్లా
బ్రాంచీలు:—1. పాలకొల్లు: 2. భీమవరం
3. బాపట్ల: 4. ఒంగోలు.

శ్రీలోకమునకు సంజీవి.

కాశిని టానిక్

బహిష్టు స్రావంపోయి, రంగుమారి దుర్వాసన, సహించరాని బుతుశూల తెల్ల కుసుమ, అధిక స్రావము రెగవలన పొత్తికడుపుశూల, మల మూత్ర బంధము, భగమందు మంటపోట్లు ప్రసవించిన స్త్రీలకు మైల వెడలకుండుట, హిష్టరియా, ఉన్న స్త్రీలు తక్షణం యిదే మందు వాడండి. పోస్టేజి ప్రత్యేకం.

సీసా 1కి రు॥ 1—4—0
వాసూస్ కాశిని డిపో
నిడదవోలు

గనోక్వెల్

అన్ని సెగలను తగ్గించును
అన్నిచోట్ల దొరకును. సీసా 2—0—0
ఈశ్వరం ఫార్మసీ. P. B. 127. మద్రాసు

NATIONAL FRONT,

It is the Marxist Weekly Edited by Famous Indian Communists.
62 E. Girgaon Road:
Bombay 4.
Annual Subscription Rs. 4

విద్యావనం

బాలబాలికలకు ఆదర్శ ప్రాయమైన
పాఠశాల

వివరాలకు:—
అన్నాప్రగడ సరళాదేవి,
మంతెనవారిపాలెం,
(via) పొన్నూరు. గుంటూరు జిల్లా.

నవశక్తి

మద్రాసు బ్రాంచి

మద్రాసులో మా బ్రాంచిని ఏర్పఱచాం. మద్రాసుకు సంబంధించిన అన్ని విషయాలు ఇక్కడ తెలిసికోవచ్చును.

అడ్రసు :—

21 ఎర్రబాలు చెట్టి స్ట్రీటు,
జి. టి. మద్రాసు.

అన్ని నొప్పులకు దివ్యామృతం

అమృతాంజనం

Published by M. Chandrasekhara Rao
Printed by Tummala Venkata Ramiah } at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE